




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 156 | వెల : 4 | బుధవారం 21 మే 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12




## సిఎం రేవంత్‌తో నష్యా కాన్సుల్ జనరల్ భేటీ

/హైదరాబాద్,మే20: జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని రష్యా కాన్సుల్ జనరల్ శ్రీ వాలెరీ ఖోడ్జాయేవ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తెలంగానలో చేపట్టిన అభివృద్ధి పనులను, పెట్టుబలుకు సంబంధించిన అంశాలను చర్చించారు. ఫ్యూచటర్ సిటీతో పాటు పలు అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.



# కాళేశ్వరం కమిషన్ దూకుడు

●విచారణలో మరింత వేగం ●కెసిఆర్ తదితరులకు నోటీసులు ●జూన్ 5న విచారణకు రావాలిన ఆదేశం ●6న హరీష్ రావు, 9న ఈటెల హాజరుకు నోటీస్లు

/హైదరాబాద్,మే20: కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలోభారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు– మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు– అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా–టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ–కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడి గించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే

వివరాలు 2లో

---

# రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

- హార్డ్ డిస్క్ చోరీలో శ్రీనివాస్ హస్తం
- మార్ఫింగ్ ఫోటోలు డిలీట్ చేసేందుకే శ్రీనివాస్ యత్నం
- ఎలాంటి ఫైళ్లు మాయం కాలేదని పోలసుల గుర్తింపు




/హైదరాబాద్,మే20: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రాజ్‌భవన్ చోరీ కేసులో మరో ట్విస్ట్ బయటపడింది. తోటి మహిళా ఉద్యోగిని ఫోటోలు మార్ఫింగ్ చేసి రాజభవన్ ఉద్యోగి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసు లు విచారణలో బయటపడింది. రాజ్‌భవన్‌లో చోరీ కేసులో నిందితుడిని పం జాగుట్ట పోలీసులు రెండుసార్లు అరెస్ట్ చేశారు. మార్ఫింగ్ ఫొటో విషయంలో మొదటి సారి అరెస్ట్ చేయగా.. రెండో సారి రాజభ వన్‌లోని హార్డ్ డిస్క్ చోరీ కేసులో నిందితుడిన పోలీ సులు అదుపులోకి తీసుకున్నారు. సస్పెండ్ అయినప్పటికీ సెక్యూరిటీ–ని మాయ చేసి నైట్ –టైంలో ఎంట్రీ– ఇచ్చినట్లు– పోలీసులు గుర్తించారు. అయితే ఆ ఉద్యోగి వారంలో రెండు సార్లు అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది.

వివరాలు 2లో



# 17 నెలలు..17 ప్రధాన పథకాలు

/హైదరాబాద్,మే20:ప్రజా ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు పూర్తైన సందర్భంగా 17 ప్రధాన పథకాలపై పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోస్టర్ విడుదల చేశారు. 17 నెలల పాలనలో అమల్లోకి తెచ్చిన 17 ప్రధాన సంక్షేమ పథకాల కరపత్రాలను గాంధీభవన్ లో ఆవిష్కరించారు. టిపిసిసి కార్యదర్శి బోడు రాకేష్ కుమార్ రూపొందించిన ఈ కరపత్రాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కోసం పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ పోస్టర్లను వినియోగిం చనున్నారు. 'తెలంగాణలో ప్రజా ప్రభుత్వం 17 నెలల పాలన లో సంక్షేమం' అనే పేరున ఈ పోస్టర్లను పిసిసి అధ్యక్షుడు విడుదల చేశారు. **17 ప్రధాన పథకాలు ఇలా...**

వివరాలు 2లో

# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

- జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే
- కొత్తగా 6 వేల మంది సర్వేయర్ల నియామకం
- భూభారతి చట్టంతో భూయజమానులకు హక్కు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



/పెద్దపల్లి,మే20:భూ సమస్యల శాశ్వత పరిష్కరారానికి కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభం అవుతాయని, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు. అందుకోసం 6 వేల మంది సర్వేయర్లను కొత్తగా నియమిస్తున్నట్లు– చెప్పారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రతి సర్వే నెంబర్ ను తెలిపేలా భూములకు భూదార్ కార్డులు ఇస్తామని ఈ సందర్భంగా చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో పేద వారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికా రులు పని చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేదకు

వివరాలు 2లో

---



## గల్జార్‌హౌజ్ అగ్ని ప్రమాదం

- ప్రమాదాలపై ఐదుగురు అధికారులతో కమిటీ
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

/హైదరాబాద్,మే20: హైదరాబాద్ చార్మినార్ పరిసర ప్రాంతాల్లో గుల్జార్ హౌజ్ వద్ద ఈ నెల 18న జరిగిన అగ్ని ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో పాటు–, ఆరుగురు ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ నిర్ణయం

వివరాలు 2లో

# మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి

- పెంచిన జీతాలు ఎలా తగ్గిస్తారో చెప్పాలి
- తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా..?
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ



/హైదరాబాద్,మే20: మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్ ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జీతాన్ని రూ.13,650 నుంచి తిరిగి రూ.7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను

వివరాలు 2లో

# చట్టం ముందు అందరూ సమానమే...

- కాళేశ్వరం విచారణకు కెసిఆర్ హాజరు కావాలి
- మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్య

/పెద్దపల్లి,మే20:కాళేశ్వరం ప్రాజెక్ట్ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరు కావాలని,వివరాలు వెల్లడించాలని తెలంగాణ ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నోటీసులు ఇప్పుడే కదా ఇచ్చింది.. ఆయన వెళ్తారనే తాను అనుకుంటున్నానన్నారు. అయితే చట్టం ముందు అందరూ సమానమేనని ఆయనని చెప్పారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో శ్రీధర్ బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పెద్దపల్లిలో మంత్రి



శ్రీధర్ బాబు విలేకర్లుతో మాట్లాడుతూ.. తప్పు చేయకపోతే భయం ఎందుకు అంటూ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. కాళేశ్వరంలో తనపై కేసీఆర్

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## 17 నెలలు..17 ప్రధాన పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ. 600లకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ, రాజీవ్ యువ వికాసం, మూసీ ప్రక్షాళన, 63,310 ప్రభుత్వ ఉద్యోగాలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్స్, వర్గీకరణ, ఫ్యూచర్ సిటీ వైపు అడుగులు, హెల్త్ యూనివర్సిటీలు తదితర వాటిని ఈ 17 నెలల కాలంలో ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది.

## గల్జార్‌హౌజ్ అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, ప్రభుత్వ చర్యలపై స్పష్టతనిచ్చారు. ఈ విచారణ కమిటీకి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, సీపీ సీవీ ఆనంద్, ఫైర్ డీజీ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ముషారఫ్ వంటి కీలక పదవులలో ఉన్న అధికారులను నియమించారు. ఈ కమిటీ బాధ్యత, గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాదం జరిగిన కారణాలు, ఘటన అనంతరం తీసుకున్న చర్యలు తదితర అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయడం. కేవలం కారణాలపై నివేదిక తయారు చేయడమే కాకుండా, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ప్రజలకు ఎలా అవగాహన కల్పించాలి, క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పులు చేయాలి వంటి విషయాలపై కమిటీ- స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించనుంది. ఘటనపై నివేదిక అందిన అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటారని మంత్రి పొన్నం వెల్లడించారు. ప్రజల ప్రాణాలు విలువైనవని, భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వదని ఆయన స్పష్టం చేశారు. ఇటు-వంటి ఘటనలపై సున్నితంగా స్పందించడమే కాకుండా, తక్షణమే పరిష్కార మార్గాలు అన్వేషించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ కమిటీ- ఏర్పాటు- ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.

## చట్టం ముందు అందరూ సమానమే...

(మొదటి పేజీ తరువాయి)

పెట్టిన కేసులు ఎదుర్కొన్నానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన తప్పేం లేదంటూ కేసును కోర్టు కొట్టేసిం దన్నారు. ఎనిమిదేళ్ల పాటు.. ఈ కేసులతో పోరాడానని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. మరోవైపు గత కేసీఆర్ ప్రభుత్వం లక్షల కోట్లాది రూపాయలు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మిం చింది. అయితే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ ప్రాజెక్ట్‌లోని కొన్ని పిల్లర్లు కుంగాయి. ఈ నేపథ్యంలో దీనిని నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రచారాస్త్రంగా మలుచుకొంది. తాము అధికారంలోకి వస్తే.. దీనిపై విచారణ జరిపిస్తామని ప్రకటించింది. ఇక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్య ంలో ప్రభుత్వం కొలువు తీరింది. జస్టిస్ పిసి ఘోష్ సారథ్యంలో కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు- చేసింది.

## హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం

/హైదరాబాద్,మే20: నగరంలో మరో అగ్నిప్రమాదం జరిగింది. నగరంలోని ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఓ భవనం రెండో అంతస్తులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగసిపడుతుండటంతో దట్టంగా పొగ కమ్ముకుంది. మంటలు చెలరేగడంతో భవనంలోని నివాసితులు వెంటనే కిందకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. కాగా, రెండు రోజుల క్రితం పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఒకే కుటు-ంబంలోని 17మంది ప్రాణాలు కోల్పోయారు.

## వికారాబాద్ ప్రమాదంపై సిఎం దిగ్భ్రాంతి

హైదరాబాద్,మే20: వికారాబాద్ జిల్లా రంగాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స, తక్షణ సహాయక చర్యను అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. మృతుల కుటు-ంబాలకు ఆయన సానుభూతి తెలియజేశారు. కాగా, వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం రంగాపూర్ సమీపంలో తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారిలో నలుగురు మృతి చెందగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.

## కాళేశ్వరం కమిషన్ దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూలై 31 వరకు పొడిగిచింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు- రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు- బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు- సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు- సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు- ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

## రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

(మొదటి పేజీ తరువాయి)

రాజ్ భవన్‌లో ఉద్యోగం చేస్తున్న శ్రీనివాస్ తన తోటి మహిళకు కొన్ని మార్ఫింగ్ ఫోటోలను చూపించాడు. ఎవరో తనకు ఈ ఫోటోలు పంపిస్తున్నాడు జాగ్రత్త అని చెప్పాడు. ఇంకా చాలా ఫోటోలను తన సిస్టంకు కూడా పంపించాడని భయపెట్టాడు. దీంతో కలవరానికి గురైన మహిళ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు..ఆ మార్ఫింగ్ ఫోటోలను శ్రీనివాస్ పంపించాడని తేల్చారు. దీంతో వెంటనే శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి వారం కింద రిమాండ్‌కు పంపారు. ఈ ఘటనతో రాజ్‌భవన్ అధికారులు శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. జైలుకు వెళ్లిన శ్రీనివాస్ రెండు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు.జైలు నుంచి వచ్చిన అతడు రాత్రి సమయంలో సెక్యూరిటీని మభ్యపెట్టి లోపలికి వెళ్ళాడు. తన కంప్యూటర్‌లో ఉన్న హార్డ్ డిస్క్‌ను చోరీ చేసుకుని వెళ్ళిపోయాడు. ఈ సంఘటనపై పోలీసులకు రాజభవన్ అధికారులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన అధికారులు సీసీ కెమెరాల ద్వారా శ్రీనివాస్ చోరీని గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసిన పోలీసులు హార్డ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ హార్డ్ డిస్క్‌లో మహిళకు సంబంధించిన ఫోటోలు ఉండడంతో ఆ సాక్ష్యాలను డిలీట్ చేసే ప్రయత్నంలో చోరీకి పాల్పడ్డాడని తెలిసింది. దీంతో శ్రీనివాస్‌ను పోలీసులు రెండో సారి జైలుకు పంపారు. తొలుత రాజ్‌భవన్‌లో జరిగిన చోరీ కీలక హార్డ్ డిస్క్‌లు, ఫైళ్లు మాయం అయినట్లు- ప్రచారం జరిగింది. అయితే ఫైళ్ల మాయంపై పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్ వివరణ ఇచ్చారు. రాజ్ భవన్‌లో పనిచేసే ఓ మహిళ.. తన ఫోటోలను ఐటీ- ఉద్యోగి శ్రీనివాస్ మార్ఫింగ్ చేసినట్లు- తెలిపారు. మహిళ ఫిర్యాదు మేరకు ఈనెల 12న శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని.. ఈ ఘటన తర్వాత శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారన్నారు. మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలు ఉన్న హార్డ్ డిస్క్‌ల కోసం శ్రీనివాస్ మళ్ళీ రాజ్ భవన్‌కు 14న వచ్చాడని.. హెల్మెట్ ధరించి హార్డ్ డిస్క్‌లను దొంగలించా డన్నారు. దీనిపై దర్యాప్తు చేసి శ్రీనివాస్‌పై మరో కేసు నమోదు చేశామని.. 15న అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. రాజ్ భవన్‌లో ఎలాంటి డాక్యుమెంట్లు-, ఫైల్స్ చోరీ అవ్వలేదని.. రాజ్ భవన్‌లో ఎలాంటి బయట వ్యక్తుల చోరీ జరగలేదని ఏసీపీ మోహన్ కుమార్ స్పష్టం చేశారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3 వేల 5 వందల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శమని ఐటీ- శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన.. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ బాగాలేకున్న సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపడం లేదన్నారు. పేదవారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల హామీలో భాగంగా ధరణి స్థానంలో భూభారతీ రెవిన్యూ చట్టం తీసుకొచ్చామని.. రాష్ట్రం నిధుల లేమితో సతమత మవుతున్న ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నామని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

## కుట్రపూరితంగా నోటీసులు

**● కెసిఆర్‌కు నోటీసులపై కవిత**

/హైదరాబాద్,మే20: తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నుంచి నోటీసులు జారీ అయిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీ-సులను ఖండిస్తూ ఆమె తన అధికారిక సోషల్ మీడియా ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె, ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ కి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు... కాంగ్రెస్ కమిషన్ అని మరోసారి తేటతెల్లమైందని అన్నారు. కాళేశ్వరం ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించిన బృహత్ ప్రాజెక్టు. తెలంగాణ ప్రజల తరతరాల దాహార్తిని తీర్చడానికి, తెలంగాణ పొలాల్లోకి గోదావరి నీళ్లను గళగళా తరలించడానికి కట్టిన ప్రాజెక్టు. తాను కలలు గన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ గారు కట్టిన ప్రాజెక్టే కాళేశ్వరం అంటూ తెలిపారు. ఇది రాజకీయ కక్షతో, కుట్రతో ఇచ్చిన ఈ నోటీ-సులు, వేసిన కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్ని గెలిపిస్తాయి. నిజాలన్నీ బయటకు వస్తాయని, రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నట్లు- ఆమె రాసుకొచ్చారు. చూడాలి మరి నేడు జారీ అయినా నోటీ-సులకు ఎలాంటి సమాధానాలు ఇవ్వబోతున్నారో నాయకులు. ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ గారికి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు- చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీ-సులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

## కాళేశ్వరం కమిషన్ నోటీసులు

**హుటాహుటిన కెసిఆర్‌ను కలిసిన హరీష్ రావు**

/గజ్వేల్,మే20: కాళేశ్వరం విచారణ కమిషన్ నోటీసులు జారీచేసిన నేపథ్యంలో హుటాహుటిన హరీష్ రావు ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్‌ను కలిసారు సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు కలిశారు. కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. జూన్ 5న విచారణకు రావాలని కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీ-సులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులిచ్చింది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేస్తోంది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారికి కమిషన్ నోటీ-సులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది.మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ

## మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి

(మొదటి పేజీ తరువాయి)

తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నింటా తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నారని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదని, వారికి నిజమైన గౌరవం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న మానసిక వేదన, వారి కుటుంబాలు ఎదుర్కొంటు-న్న ఇబ్బందుల గురించి మీ దృష్టికి తీసుకురాదలిచాను. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారు .వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసింది. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీతక్క.. మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేసిన సంగతి మీకు తెలిసే ఉంటుంది. 2023 డిసెంబర్ 15న ఇదే విషయంపై జీవో కూడా జారీ చేశారు. కానీ, అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో. దాన్నే తిరిగి కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు అంగన్వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మినీ అంగన్వాడీ జీతం రూ.7,800కి తగ్గించి, 2025 ఏప్రిల్ వరకు అదే జీతం చెల్లించింది. ఈ విధంగా, మూడు నెలలు అంగన్వాడీలుగా గుర్తించి, తిరిగి సంవత్సర కాలం మినీ అంగన్వాడీ జీతాలతో పనిచేయించడంతో వీరి కుటుంబాలకు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురిచేసింది. బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమో! అన్నిట్లో తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు తమ హక్కుల కోసం మంత్రిని, అధికారులను అనేకసార్లు కలిసినా, ప్రభుత్వం స్పందించలేదు. బీఆర్ఎస్ పార్టీ ఈ విషయంపై ప్రశ్నించిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో మళ్లీ పాత జీవోను తిరిగి విడుదల చేస్తూ, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తున్నామని ప్రచారం చేసుకున్నారు.ఒకే పనికి రెండు సార్లు జీవోలు జారీ చేసి, రాజకీయ ప్రచారం చేసుకోవడం తప్ప, మినీ అంగన్వాడీలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పి మరీ మహిళలను మోసం చేశారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేస్తామని మోసం, రాష్ట్రంలో ప్రతి మహిళకు 2,500 రూపాయలు ఇస్తామని మోసం, మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మారుస్తానని మోసం, లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామని మోసం, కల్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఇస్తామని మోసం, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీ-లు ఇస్తానని మోసం, అంగన్వాడీలకు 18,000 నెలసరి జీతం పెంచుతామని మోసం, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలను చేస్తామని మోసం. ఇలా కాంగ్రెస్ మహిళలకు చేసిన మోసాల లిస్ట్ రాస్తే చాంతాండంత అవుతుందన్నారు.

## పెంచిన మెట్రో ఛార్జీల్లో స్వల్పంగా తగ్గింపు

/హైదరాబాద్,మే20: నగర వాసులకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల మెట్రో చార్జీలను భారీగా పెంచిన యాజమాన్యం కాస్త దిగొచ్చింది. తాజాగా మెట్రో రైలు సంస్థ టికెట్ ధరలను సవరించింది. మంగళవారం మెట్రో చార్జీలను తగ్గిస్తున్నట్లు- ప్రకటించింది. పెంచిన ధరలపై 10 శాతం చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన టికెట్ ధరలను మే 24వ తేదీ నుండి అమలులోకి తీసుకురానున్నట్టు- వెల్లడించింది. కాగా, ఇటీ-వల కనిష్టంగా ఉన్న రూ.10 టికెట్ ధరను 12 రూపాయలకు పెంచింది. గరిష్టంగా ఉన్న 60 రూపాయల టికెట్ ధరను 75 రూపాయలకు పెంచిన సంగతి తెలిసిందే.



## ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరం: పవన్



**అమరావతి:** 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరమని పవన్ అన్నారు. అంతర్గత భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఎస్, డీజీపీలకు ఆయన లేఖ రాశారు. తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్ ఉనికిపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. దేశ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని లేఖలో ఆదేశించారు

## అల్లుడిని చంపిన కేసులో నిందితుల అరెస్ట్



**కేసముద్రం :** 1.బానోత్ వీరన్న మున్య (లేట్), 55 .రాలు, లంబాడ, వ్యవసాయం
2. లకవాత్ ఏ బానోత్ మౌనిక , బాల , 24 సం, గృహిని
3. బానోత్ కైల వీరన్న , 45 సం, కూలి మృతుడు:లకావత్ బాలా , తండ్రి రాములు , 30 సంవత్సరాలు , లంబాడ, డ్రైవర్ ,నివాసం: ప్రస్తుతం హైదరాబాద్ భల్లార్ష, మహారాష్ట్ర.
కేసముద్రం మండలం ధర్మారం తండాకు చెందిన బానోత్ వీరన్న తన కూతురు మౌనికకు గత తొమ్మిది సంవత్సరాల క్రితం బల్హార్ష ప్రాంతానికి చెందిన లకావత్ బాల అను వ్యక్తితో పెళ్లి చేసినాడు, వారికి ఇద్దరు కుమారులు. గత 5 సం,,ల నుండి భార్యాభర్తలు ఇద్దరు హైదరాబాదులో పని చేసుకుంటూ నివసిస్తూన్నారు. ఈ క్రమంలో మృతుని భార్య మరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందనే విషయంలో గొడవలు జరిగే క్రమంలో మృతుని భార్య మౌనిక ధర్మారం తండాలోని తన తల్లిదండ్రుల ఇంటికి రాగా, ఇట్టి విషయంలో తేదీ:17/5/2025 రోజున సాయంత్రం మృతుడు అగు లకావత్ బాల మరియు తన అన్న లకావత్ బావుసింగ్ లు ఇద్దరు ధర్మారం తండాకు వెళ్లి బాల తన భార్య అక్రమ సంబంధం విషయంలో గొడవ పడుచుండగా ఇంతలో తన భార్య మరియు అత్తమామలు అందరూ గొడవపడి మృతుడిని చంపాలనే ఉద్దేశంతో మృతుడి కళ్ళల్లో కారం చల్లి, చేతులతో కొట్టి, మామ బానోత్ వీరన్న కత్తితో మృతిని ఛాతి ఎడమవైపున పొడవగా రక్త గాయాలతో ఉన్న మృతుడిని అంబులెన్స్ లో మహబుబాబ్ గవర్నమెంట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ అదే రాత్రి 10 గంటల సమయంలో చనిపోయినాడు .ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసిన విషయంలో ప్రతిబ కనపరచిన మహబూబాబాద్ రూరల్ సర్కిల్ సర్వయ్య గారిని, కేసముద్రం మురళీధర్ , రవికిరణ్ మరియు సిబ్బంది ఐలయ్య, రాజు, వెంకన్న, రాజేందర్ లను శ్రీయుత గౌరవ , మహబూబాబాద్ గారు అభినందించారు.ద

## 9 ఏండ్ల క్రితం చనిపోయిన వ్యక్తిపై భూకబ్జా కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ సస్పెండ్



**వరంగల్ :** వరంగల్ పరిధిలోని ఏజే మిల్స్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జె. వెంకట రత్నంను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ
ఓ భూ వివాదం కేసులో బాధితులకు న్యాయం చేయకుండా.. తప్పుడు కేసును నమోదు చేయడమే కాకుండా ఈ కేసులో 9 ఏండ్ల క్రితం మరణించిన వ్యక్తి పేరును కూడా నమోదు చేసి నిందితులకు సహకరించిననందుకు.. అలాగే మరో కేసులో మహిళా నిందితురాలిని పోలీస్ స్టేషన్ ఆవరణలో లైంగిక వేధింపులకు గురి చేసిట్లుగా విచారణలో నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ...

## సామాజిక న్యాయానికి మైనారిటీలు దూరం: ప్రొ. ఎస్. సింహాద్రి



**హైదరాబాద్, మే 20(న్యూస్ 9):** తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం కేంద్రంగా పాలన జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ, మైనారిటీలు సామాజిక న్యాయానికి దూరమవుతున్నారని సమాజ్వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్. సింహాద్రి, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సామాజిక న్యాయ సాధనకు అవసరమైన కులగణన లెక్కలు ఇంతవరకు ప్రకటించలేదని అన్నారు.తెలంగాణలో 10 శాతం బీసీ ముస్లింలతో కలిపి వెనుకబడిన తరగతుల జనాభా 56శాతం ఉందని ప్రభుత్వం ప్రకటించిందని, మొత్తం ముస్లిం జనాభా 13 శాతానికి పైగా ఉన్నట్లు తెలుస్తుందని వారు పేర్కొన్నారు. ముస్లింలతో పాటు మిగిలిన మైనారిటీలు కలుపుకొని దాదాపు 15శాతం ఉన్న మైనారిటీలకు ప్రభుత్వ బడ్జెట్‌లో ఎలాంటి మేలు జరగలేదని, వారి అత్యధిక దీనస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో దాదాపు రూ. 3600 కోట్లు ప్రకటించినా పెద్దగా ఉపయోగకరంగా లేదని మహమ్మద్ ముజాహిద్ అన్నారు. ప్రభుత్వ సబ్సిడీల లేమితో మైనారిటీల్లో నిరుద్యోగం, పేదరికం కొనసాగుతుందని, కుట్టుమిషన్ల పంపిణీ కూడా అరకొరగానే జరిగిందని ఆయన విమర్శించారు.ప్రభుత్వ వ్యవస్థ తోడ్పాటుతోనే మైనారిటీల అభివృద్ధి, సమానత్వం సాధ్యమవుతుందని ప్రొఫెసర్ సింహాద్రి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవగాహనతో కూడిన బడ్జెట్‌ను సబ్ ప్లాన్ రూపంలో అందించాలని కోరారు. అదేవిధంగా, పంచాయతీరాజ్ ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచుతూ కేంద్ర ప్రభుత్వానికి పంపిన చట్టాన్ని అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని వారు డిమాండ్ చేశారు.

# బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

**- కాంగ్రెస్ పార్టీ కమిటీల ఎన్నికలు పండుగ వాతావరణం లో జరుపుకోవాలి...**
**- క్యాడర్ బాగుంటే పార్టీ బాగుంటుంది అని చెప్పడానికి వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నిదర్శనం...**
**- పార్టీకి అంకితమై పూర్తిస్థాయిలో పనిచేసే ఉత్సాహవంతులైన వారు ముందుకు రావాలి కోరారు...**
**- కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా..**
**- 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికే బ్లాక్, మండల,గ్రామ అధ్యక్షుల పదవులు...**
**వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...**



**హన్మకొండ జిల్లా....** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాల్పూర్ కళా బ్యాంకట్ హాల్ నందు 1,2, 44, 45, 46,55, 56,64,65,66వ డివిజన్ల మరియు ఐనవోలు, హసన్పర్తి మండలాల పరిధిలోని నాయకలు, కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్ని నిర్వహించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే %డ% హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, టీపీసీసీ అబ్జర్వర్ మాక్సూద్ అహ్మద్ గారు, టెస్కాబ్ ఛైర్మన్ శ్రీ మార్నేనీ రవీందర్ రావు పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు...
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-....
టీపీసీసీ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన చేపట్టడం జరిగిందని అన్నారు.క్షేత్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నూతన అధ్యక్ష మరియు కమిటీల ఎంపిక పై కసరత్తు ముమ్మరంగా జరుగుతోందని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ తరుణం ఉపయోగకరంగా ఉండబోతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పాత, కొత్త నాయకులు కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేసి ఉత్తమ ఫలితాలను అందించారని ప్రజలకు పార్టీకి వారధులుగా నిలిచిన వారికి ఈ కార్యక్రమం ద్వారా నూతన ఒరవడి తీసుకురావాలని పిలుపునిచ్చారు...క్యాడర్ బేసిక్ ఎన్నికలే పార్టీకి పునాది అని,సామాజిక సమీకరణ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో ముఖ్యమని అన్నారు. ఎంపిక, ఎన్నిక పద్ధతితో పార్టీ కమిటీలో నియామకం చేయాలి





అన్నారు.గెలుపు గుర్రాలకే ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అవకాశం కల్పిస్తాం అని,క్యాడర్ బాగుంటే పార్టీ బాగుంటుంది అని చెప్పడానికి వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నిదర్శనమని తెలిపారు.క్యాడర్ కృషితోనే ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో మెజారిటీ పెరిగింది అని,కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం సామాజిక న్యాయం,కులగనను చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో క్యాడర్కు గౌరవం ఉంది ,పార్టీ జెండా పార్టీ పార్టీని గెలిపించే వారే నిజమైన కాంగ్రెస్ వాది అన్నారు.క్రింది స్థాయి నుండి వస్తేనే నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు.2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, డివిజన్ ,గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు....నేను కూడా విద్యార్థి దశలో బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తోకల దేవేందర్ రెడ్డి గార్ల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంస్థ %చీూఖ×% లో గా చురుగ్గా పని చేశానన్నారు. పార్టీ కోసం కష్టపడే వారి అర్హత ప్రకారం పదవులు వస్తాయి అని పాత, కొత్త, నాయకులు అందరూ కలుపుకొని పని చేసి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు....
ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి రెడ్డి, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి అధ్యక్షులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# వరంగల్ రైల్వే స్టేషన్ కొత్త లుక్ చూశారా?


**వరంగల్ :** కాకతీయుల చరిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ సుందరంగా రూపుదిద్దుకుంది. మే 22న పునః ప్రారంభానికి సిద్ధమవుతోన్న ఈ రైల్వే స్టేషన్ ఫొటోలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. కాకతీయుల చరిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ సుందరంగా రూపుదిద్దుకుంది. మే 22న పునః ప్రారంభానికి సిద్ధమవుతోన్న ఈ రైల్వే స్టేషన్ ఫొటోలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. 'అమృత్ స్టేషన్ వరంగల్.. 2024 ఫిబ్రవరిలో పనులకు శంకుస్థాపన జరగ్గా.. మే 2025 నాటికి పనులు పూర్తి కావొచ్చాయి" అని పేర్కొంటూ గతంలో ఈ రైల్వే స్టేషన్ ఎలా ఉండేది? ఇప్పుడెలా ఉందో పోల్చేలా పలు చిత్రాలను షేర్ చేశారు.
వరంగల్ రైల్వే స్టేషన్‌ను మే 22న ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా పునః ప్రారంభిస్తారని వరంగల్ ఎంపీ కడియం కావ్య వెల్లడించారు. రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పాల్గొనే ఈ కార్యక్రమానికి తనకు ప్రత్యేక ఆహ్వానం అందిందని ఆమె పేర్కొన్నారు. వరంగల్‌లో ఎస్కలేటర్లు, విశాలమైన పాదచారుల వంతెన, కళాత్మక శిల్పాలు, విశాలమైన ప్రాంగణం తదితర వసతులు వరంగల్‌లో కల్పించారు
అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల అభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం రూ.25.11 కోట్లతో వరంగల్ రైల్వే స్టేషన్‌ను సుందరంగా




తీర్చిదిద్దారని, ఇంకా కాజీపేటలో పనులు వేగంగా జరగాల్సి ఉందని ఎంపీ కావ్య తెలిపారు.

# పాక్ గూఢచారిణి జ్యోతి మల్హోత్రా: విచారణలో విస్తుపోయే నిజాలు!

**పాక్‌కు గూఢచర్యం: యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్**
**విచారణలో పశ్చాత్తాపం లేదన్న జ్యోతి!**
**పాక్ అనుకూల ప్రచారానికి ఆదేశాలు**
**పహల్గామ్ దాడి ముందు ఆ ప్రాంతంలో జ్యోతి పర్యటన**
**ఢిల్లీ పాక్ ఎంబసీ అధికారితో జ్యోతికి సంబంధాలు**




**ఢిల్లీ :** హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌కు గూఢచర్యం చేసిందన్న ఆరోపణలపై అరెస్టయిన విషయం విదితమే. ఈ కేసుకు సంబంధించి పోలీసుల విచారణ లో పలు కీలకమైన, ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. విచారణ సమయంలో జ్యోతి ముఖంలో ఎలాంటి పశ్చాత్తాపం గానీ, తాను చేసిన తప్పునకు బాధపడుతున్న ఛాయలు గానీ కనిపించలేదని సంబంధిత వర్గాలు తెలిపినట్లు 'ఇండియాటుడే' ప్రచురించిన కథనం పేర్కొంది.
అంతేకాకుండా, తాను కేవలం తన వాక్ స్వాతంత్ర్యాన్ని మాత్రమే వినియోగించుకుంటున్నానని ఆమె దర్యాప్తు అధికారులతో చెప్పినట్లు సమాచారం. పాకిస్థాన్‌కు అనుకూలంగా ప్రచారం విస్తృతంగా వ్యాప్తి చేయాలని జ్యోతి మల్హోత్రాకు స్పష్టమైన ఆదేశాలు వచ్చాయని, ఇది ఒక సరికొత్త తరహా యుద్ధమని కూడా దర్యాప్తు వర్గాలు తెలిపాయి.ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన తర్వాత, జ్యోతి తన యూట్యూబ్ ఛానెల్‌లో ఒక వీడియోను పోస్ట్ చేసింది. ఆ దాడి ఘటనకు ఏ ఒక్క పాకిస్థాన్ పౌరుడు కూడా బాధ్యుడు కాదని ఆమె అందులో పేర్కొన్నట్లు సమాచారం. జ్యోతితో సన్నిహితంగా ఉన్న కొందరు పాకిస్థానీయులు ఆమెకు మరికొన్ని అదనపు పనులు కూడా అప్పగించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కోణంలో కూడా అధికారులు విచారణ ముమ్మరం చేశారు.
గతవారం హర్యానా పోలీసులు జ్యోతి మల్హోత్రాను గూఢచర్యం ఆరోపణల కింద అరెస్టు చేశారు. అప్పటినుంచి ఆమె గురించి అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గామ్ దాడి జరగడానికి ముందు ఆమె పలుమార్లు పాకిస్థాన్‌లో పర్యటించినట్లు, ఒకసారి చైనాకు కూడా వెళ్లి వచ్చినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.ముఖ్యంగా, 'ఆపరేషన్ సిందూర్' అనంతరం సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో, జ్యోతి ఢిల్లీలోని పాకిస్థాన్ రాయబార కార్యాలయంలో పనిచేస్తున్న డానిష్ అనే అధికారితో నిరంతరం టచ్‌లో ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. డానిష్ ఆమెను ఉద్దేశపూర్వకంగా ట్రాప్ చేసి, తమ కార్యకలాపాలకు వాడుకున్నట్లు గుర్తించారు.పహల్గామ్ ఘటన జరగడానికి కొద్ది రోజుల ముందు జ్యోతి ఆ ప్రాంతానికి వెళ్లిందని, అక్కడ పలు వీడియోలు చిత్రీకరించిందని కూడా పోలీసులకు సమాచారం అందింది. ఈ సమాచారాన్ని ఆమె పాకిస్థాన్ ఏజెంట్లకు చేరవేసి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ అంశంపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ట్రావెల్ బ్లాగర్‌గా, యూట్యూబర్‌గా పేరున్న జ్యోతి మల్హోత్రా 'ట్రావెల్ విత్ జో' అనే పేరుతో ఒక యూట్యూబ్ ఛానెల్‌ను నిర్వహిస్తోంది. ఇప్పటికే ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను కూడా భారత్‌లో అధికారులు నిలిపివేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ప్రజల క్షేమం కోసం పోలీసులు పని చేయాలి : సుధీర్ బాబు రాచకొండ సిపి.





**రాచకొండ : క్రైమ్ బ్యూరో, మే 20** రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి సుధీర్ బాబు మహేశ్వరం డి సి సి సునీతా రెడ్డి తో కలిసి రాచకొండ కమిషనరేట్ పరిధిలోని తుక్కుగూడ, పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నీ హార్డ్వేర్ పార్క్ దగ్గర ఉన్న పోలీస్ చెక్ పోస్ట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పోలీసుల పనితీరును పరిశీలించారు. అంతేకా కుండా సిబ్బంది కి తగిన ఏర్పాట్లు ఉన్నాయా, లేవా అని ఆయన పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల క్షేమం కోసం పోలీసులు నిరంతరం కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ చెక్ పోస్ట్ లో రాకపోకలు కొనసాగించే వాహనాలలో ఏవైనా అనుమానిత వస్తువులు, వ్యక్తులపై దృష్టి సారించాల్సిన అవసరం వందనాలు. పోలీసులు ఎంత కష్టపడితే ప్రజలు అంత సంతోషంగా ఉంటారన్న విషయాన్ని మర్చిపోకూడదన్నారు. అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని తనిఖీలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి బీటెక్ విద్యార్థి మృతి

**మియాపూర్, మే 20, :** బైక్ అదుపు తప్పి బీటెక్ విద్యార్థి మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్ పల్లి శాతవాహన నగర్లో గల రాంకీ పెరల్ లోని విల్లా 150 లో నివాసం ఉంటున్న ఆదిలక్ష్మీ కుమారుడు నున్న గోపి ప్రవీణ్ (21) సీఎంఆర్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 19న రాత్రి 11 గంటల సమయంలో తన స్నేహితుడి బర్త్ డే పార్టీ ఉందని బయటకు వెళ్ళాడు. తరువాత అర్ధరాత్రి సుమారు 3:30 గంటలకు తన కుమారుడు స్నేహితుడు హర్ష తనకు ఫోన్ చేసి చెప్పాడు. తన ఇంటి నుంచి లింగంపల్లికి గోపి ప్రవీణ్ , శామ్యూల్, రాయల్ ఎన్ఫీల్డ్ (టీఎస్ 08 టీఆర్ ) పైన హర్ష, వివేక్ బైక్పై వెళ్ళాడు. అక్కడి నుంచి కూకట్ పల్లి వైపు వస్తుండగా మార్గమధ్యలో మదీనాగూడ బావర్చి హొటల్ ముందుకు రాగానే శ్యాముల్ తన బైక్ పై అతివేగంగా ఆజాగ్రత్తతో నడపడంతో అదుపు తప్పి రోడ్డు పై పడిపోవడంతో తన కోడుకు తలపై తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. తన బైక్ ను అతి వేగంగా ఆజాగ్రత్తగా నడపడంతో నే బైక్ అదుపు తప్పి కింద పడి తలకి, ఇతర చోట్ల గాయాలు తగిలి మృతి చెందారని మృతుడి తల్లి ఆదిలక్ష్మీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఈ పండ్లను మీరు ఎప్పుడైనా తిన్నారా..? వీటి లాబాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు..!



స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, క్రాన్ బెర్రీ.. ఇలా అనేక రకాల బెర్రీ పండ్ల గురించి మీరు వినే ఉంటారు. ఆయా పండ్లను చూసి కూడా ఉంటారు. కానీ మల్బెర్రీ పండ్లను మీరు ఎప్పుడైనా చూశారా..? ఈ పేరును చాలా మంది వినే ఉంటారు. కానీ ఈ పండ్లను చూసి ఉండరు. మనకు రహదారుల పక్కన లేదా స్టోర్స్‌లో మల్బెర్రీ పండ్లను బాక్సుల్లో పెట్టి విక్రయిస్తుంటారు. ఇవి ఎంతో తియ్యగా ఉంటాయి. చూసేందుకు ఆకర్షణీయంగా కూడా ఉంటాయి. అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మల్బెర్రీ పండ్లు సాధారణంగా తెలుపు, ఎరుపు, బ్లాక్ రంగుల్లో ఉంటాయి. అయితే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మల్‌బెర్రీ పండ్లలో ఆంథో సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.రోగాలు రాకుండా రక్షణ..రెస్వెరెట్రాల్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఈ బెర్రీ పండ్లలో అధికంగానే ఉంటాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. మల్బెర్రీ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాల నుంచి మనల్ని సురక్షితంగా ఉంచుతుంది. మల్బెర్రీ పండ్లలో ఉండే రెస్వెరెట్రాల్ అనే సమ్మేళనం శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇదే పోషక పదార్థం రెడ్ వైన్‌లోనూ ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. గుండె కండరాలు వాపులకు గురి కాకుండా చూస్తుంది. రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది.దీంతో బీపీ తగ్గుతుంది.కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి.కంటి చూపు సమస్యకు.. మల్బెర్రీ పండ్లను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మల్బెర్రీ పండ్లలో 1-డిఆక్సీనోజిరిమైసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కార్బొహైడ్రేట్లను శరీరం త్వరగా గ్లూకోజ్‌గా మార్చకుండా చూస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ పెరగవు, నియంత్రణలో ఉంటాయి. అందువల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. మల్బెర్రీ పండ్లలో జియాజంతిన్, లుటీన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. కళు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా చూస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే ఈ పండ్లలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది.క్యాన్సర్ రాకుండా..మల్బెర్రీ పండ్లలో బయో యాక్టివ్ సమ్మేళనాలు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. దీని వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. మల్బెర్రీ పండ్లలో ఉండే ఆంథో సయనిన్స్, రెస్వెరెట్రాల్ అనే సమ్మేళనాల్ల క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. మల్బెర్రీ పండ్లలో విటమిన్ కె, క్యాల్షియం, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ పండ్లన తినడం వల్ల ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది.

# ఇందిరాగాంధీ పరిపాలన స్వర్ణ యుగం

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.




**కూకట్ పల్లి, మే 20, :** ఇందిరాగాంధీ పరిపాలన స్వర్ణ యుగం అని, ఆమె తీసుకున్న ప్రతిష్ఠమైన నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా ఉక్కు మహిళగా గుర్తింపు తెచ్చుకుందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గాంధీ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాహుల్ గాంధీ ని దేశ భక్తిని ప్రశ్నించే స్థాయి కిషన్ రెడ్డికి లేదన్నారు. ఆరేషన్ సిందూర్ కి ప్రతి క్షణం కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసిందన్నారు. భారతదేశ మేధావులు, సైనికాధికారులు, ప్రజలు అడుగుతున్న ప్రశ్నలే రాహుల్ గాంధీ సంధించారన్నారు. సామాజిక తెలంగాణ సాధించడం కోసం కవిత బీఆర్ఎస్ ని విడి వెంటనే పార్టీని పెట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించే డిక్లరేషన్లతో వాటి ఫలాలను తెలంగాణ ప్రజలు సవిచూస్తున్నారన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభ్యంతరకరంగా మాట్లాడుతు, ట్విట్టర్లో అభ్యంతరంగా పోస్టులు పెడుతున్నారన్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి ముందుగానే పాకిస్తాన్ కి తెలియజేసాం అని విదేశాంగ శాఖ మంత్రి చెప్తే దేశ ప్రజలకు అనుమానం రాదా.ఆపరేషన్ సింధూర్ పై దేశ ప్రజలకు తెలియజేయమని అత్యవసర పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని రాహుల్ గాంధీ చెప్పడం తప్ప అని,ఆపరేషన్ సింధూర్ పై సామాన్యులకు కూడా అనుమానాలు ఉన్నాయి అవి నివృత్తి చేయాలని చెప్పడం తప్పాలని అన్నారు. అపరేషన్ సిందూర్ పై బీజేపీ నేతలు రాజ కీయం చేస్తున్నారని, ఇందిరాగాంధీ పరిపాలన ను ఈ రోజు దేశ ప్రజలు గుర్తుచేకుంటున్నారు అని అన్నారు.. ఈ దేశ సమైక్యత, సమగ్రత కోసం రాహుల్ గాంధీ కుటుంబ త్యాగాల ముందు మీ కుప్పి గంతులు చిన్నవన్నారు. దేశంలో మేధావులు, మాజీ సైనికాధికారులు,సామాన్య ప్రజలకు కూడా అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఆరేషన్ సిందూర్ కి ప్రతి క్షణం కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసారన్నారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని, రాహుల్ గాంధీ దేశ భక్తి మీద మాట్లాడే అర్హత కిషన్ రెడ్డి, మోడీ కి కూడా లేదని, వెంటనే కిషన్ రెడ్డి రాహుల్ గాంధీ కి క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. హరీష్ రావు మాట్లాడుతూ దొంగ డిక్లరేషన్ ఇచ్చారని హరీశ్ రావు సన్నాసి మాటలు మాట్లాడుతున్నారన్నారు. 16 నెలలో కాంగ్రెస్ చేసిన డిక్లరేషన్ తో తెలంగాణ ప్రజలు ఫలాలు పొందుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కమిషనర్లను నిర్వీర్యం చేస్తే%ొ%నేడు అన్ని కమిషనర్ లకు చైర్మన్లను ఏర్పాటు చేశాం అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తామని 10 ఏళ్లు బీఆర్ఎస్ పార్టీ మోసం చేసిందన్నారు. 10 ఏళ్ళు అన్ని వర్గాలను మోసం చేస్తూ దారుణమైన పరిపాలన చేశారు అని, దోచుకున్న సొమ్ముతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కులగొట్టడానికి కేటీఆర్, హరీశ్ రావు వ్యూహాలు రచిస్తున్నారు అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిక్షణము ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, గిరిజన, మైనారిటీలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. 16 నెలల కాంగ్రెస్ పార్టీ పరిపాలన చూసి కవిత మురిసి పోతుందని, సామాజిక తెలంగాణ కోసం కవిత కొత్త పార్టీ పెట్టాలి అని అన్నారు. నీళు ,, నిధులు నియామకాలపైనే తెలంగాణ ఉద్యమం జరిగి రాష్ట్రం ఏర్పాటు అయిందని, కానీ 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో అవినీతియే లక్ష్యంగా పాలన జరిగిందన్నారు. తెలంగాణను అన్ని విధాలుగా విధ్వంసం చేశారని విమర్శించారు. భవిషత్ ప్రణాళికలతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్ల కి 500 బోనస్, నిరుద్యోగులకు 60 వేల ఉద్యోగాలు, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి పథకాలు, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, మహిళల చేత ఆర్టీసీ బస్సుల కొనుగోలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ అందిస్తున్నాం అన్నారు.

# పండుగలు ప్రశాంత, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి




బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి





**సైబరాబాద్ :** :పండుగలు ప్రశాంత, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బాలా నగర్ ఏసీపీ నరేష్ రెడ్డి అన్నారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా మంగళవారం బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్లిం సమాజానికి చెందిన నాయకులు, మత పెద్దలను హాజరయ్యారు. బాలానగర్ ఎసిపి నరేష్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ సమావేశం డిఐ, ఎస్ఐలు ఇతర అధికారులతో కలిసి శాంతియుతంగా, సామరస్య పూర్వకంగా వేడుకలు జరుపుకునేలా చూడటం లక్ష్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ మానవ జీవితంలో పండుగల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, ప్రశాంతమైన వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలని కోరారు. పండుగ కోసం "చేయవలసినవి చేయకూడనివి" విషయాలపై ముస్లిం సోదరులకు ఆయన మార్గదర్శకత్వం చేశారు. జంతువుల వ్యర్థాలను మునిసిపల్ సిబ్బంది అందిచ్చిన సంచులలో మాత్రమే పారవేయాలని కోరారు. ప్రతి ఇంటి వద్ద క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేయడం పొరుగు ప్రాంతాలలో నీరు నిలిచి పోకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి పుకార్లను పట్టించుకోవద్దని ఏసీపీ రెడ్డి శాంతి కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఇతర మతాల ప్రజల మనోభావాలను గౌరవించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. పుకార్ల వ్యాప్తిని ఎదుర్కోవడానికి సోషల్ మీడియాలో కఠినమైన నిఘా ఉంచుతామని, సామాజిక వ్యతిరేక శక్తులు, అశాంతిని రెచ్చగొట్టడానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు. సమావేశంలో డీఐ నాగిరెడ్డి, ఎస్ఐలు హాజీమియా, సరితారెడ్డి, సరళ, వెంకటేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా భద్రత , నేర నివారణను పెంచడంలో సీసీటీవి నిఘా కీలక పాత్ర



రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు.





**రాచకొండ :క్రైమ్ బ్యూరో, మే 20 :** ప్రజా భద్రత , నేర నివారణను పెంచడంలో సీసీటీవి నిఘా కీలక పాత్ర పోషిస్తాయని రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు అన్నారు. మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మహేశ్వరం జోన్‌లో 320 సిసిటివి కెమెరాలను ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం జోన్‌లోని మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో 328 సిసిటివి కెమెరాలను ప్రారంభించామని, వీటిలో 328 కమ్యూనిటీ సిసిటివి కెమెరాలను తుమ్మలూరులోని బిటిఆర్ మాక్ ప్రాజెక్టులలో, ప్రధాన రోడ్లు , జంక్షన్లలో, రూ. 1.5 కోట్ల (ఒక కోటి యాభై లక్షలు) ఖర్చుతో కమ్యూనిటీ చొరవ కింద ఏర్పాటు చేశారన్నారు. దీనిని రెడ్‌ఫెన్స్ అథారిటీ విజయవంతంగా అమలు చేసిందన్నారు. వీటిలో 284 కెమెరాలు 6ఎంపి రిజల్యూషన్, 90 మీటర్ల ఐఆర్ డిస్టెన్స్ బుల్లెట్ కెమెరాలు , ?34 వాయిస్ ఎనేబుల్డ్ ఇండోర్ డే అండ్ నైట్ కలర్ డోమ్ కెమెరాలు , 2 పీటీజెడ్ కెమెరాలు డే అండ్ నైట్ క్యాప్చరింగ్ సామర్థ్యంతో , 8 ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలు, ఇవి నివాసి , సందర్శకుల వాహన నంబర్ ప్లేట్‌లను సంగ్రహించాలన్నారు. అధీకృత వాహనం కోసం మాత్రమే బూమ్ బారియర్‌కు ఆటోమేటిక్ యాక్సెస్‌ను ఇస్తాయన్నారు. కెమెరాలు హ్యూమన్ డిటెక్షన్, వెహికల్ డిటెక్షన్ , ఫేస్ క్యాప్చరింగ్ సామర్థ్యాలు వంటి విశ్లేషణలతో అమర్చబడి ఉంటాయన్నారు. ఈ కెమెరాలు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించబడతాయ ని, ఇక్కడ ఒక ప్రత్యేక బృందం వాటిని 24/7 పర్యవేక్షిస్తుం దన్నారు. మహేశ్వరం జోన్‌లో మొత్తం సీసీ టీవి కెమెరాలు జియో-ట్యాగ్ చేయబడతాయన్నారు. నేర కార్యకలాపాలను నిరోధించడంలో, దర్యాప్తులలో సహాయం చేయడంలో, చురుకైన పోలీసింగ్‌ను ప్రారంభించడంలో, నేర విశ్లేషణలో సహాయం చేయడంలో , సురక్షితమైన వాతావరణాన్ని ప్రోత్సహించడంలో సీసీ టీవి కెమెరాలు కీలకమైనవన్నారు. ఆధునిక నేరాల నివారణ వ్యూహాలలో సిసిటివి నిఘా ఒక ముఖ్యమైన భాగమని ఆయన నొక్కిచెప్పారు. రాచకొండ పోలీసులు సిసిటివి ఫుటేజ్ సహాయం తో అనేక సంచలనాత్మక కేసులను విజయవంతంగా పరిష్కరించారని పేర్కొన్నారు. కాలనీ , కమ్యూనిటీ పెద్దలు ముందుకు వచ్చి తమ కమ్యూనిటీలలో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. నేరాలను అరికట్టడం, అనుమానాస్పద కార్యకలాపాలను పర్యవేక్షించడం , దర్యాప్తులో పోలీసులకు సహాయం చేయడం ద్వారా ఇటువంటి ప్రయత్నాలు ప్రజా భద్రతకు గణనీయంగా దోహదపడతాయని ఆయన నొక్కి చెప్పారు. సిసిటివి కెమెరాల ఉనికి బలమైన నిరోధకంగా పనిచేస్తుందన్నారు. నివాసితులం దరికీ సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందిస్తుందన్నారు. సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయడంలో పోలీసులకు చురుకుగా మద్దతు ఇచ్చిన కాలనీ పెద్దలను జి. సుధీర్ బాబు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి. సునీత రెడ్డి, మహేశ్వరం జోన్ అదనపు డిసిపి బి. వి. సత్యనారాయణ, మహేశ్వరం డివిజన్ ఎసిపి పి. లక్ష్మీకాంత రెడ్డి, మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ హెచ్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీలు పాడయ్యే ముందు కనిపించే లక్షణాలు ఇవే.. జాగ్రత్త!

మన శరీరంలో ముఖ్యమైన భాగాలుగా మూత్రపిండాలను చెప్పాలి. సరిగ్గా మూత్రపిండాలు పని చేస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం.మూత్రపిండాలు మన శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపి రక్తంలో మలినాలు చేరకుండా మన శరీరాన్ని కాపాడతాయి. ఇక అటువంటి మూత్రపిండాల ఆరోగ్యం పైన ప్రతి ఒక్కరికి కచ్చితంగా శ్రద్ధ ఉండాలి. ఒక్కోసారి మూత్ర పిండాల సమస్య వచ్చినప్పటికీ సమస్య తీవ్రతరం అయ్యేవరకు అర్థం కాదు.మూత్రపిండాలు పాడయ్యే ముందు కనిపించే లక్షణాలుమూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు రావడానికి ముందు శరీరంలో కొన్ని లక్షణాలు తప్పకుండా కనిపిస్తాయి. ఒకవేళ ఆ లక్షణాలు కనిపిస్తే మూత్రపిండాల వైద్యుల్ని సంప్రదించి, మూత్రపిండాల ఆరోగ్యం గురించి తెలుసుకోవడం కచ్చితంగా చేయాలి. ఇక ఇంతకీ మూత్రపిండాలు పాడయ్యే ముందు కనిపించే లక్షణాలు ఏమిటి అనే వివరాల్లోకి వెళితే..చర్మ ఆరోగ్యానికి మూత్రపిండాల ఆరోగ్యానికి లింక్ మూత్రపిండాలు పాడయ్యే ముందు మన శరీరంలో అనేక లక్షణాలు కనిపిస్తాయి. కిడ్నీ సమస్య మూత్ర విసర్జన మరియు కడుపు నొప్పికి సంబంధించిన లక్షణాలకు పరిమితం కాదు. మూత్రపిండాలు పాడయ్యే ముందు అనేక చర్మ సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంది. చర్మం పొడిబారడం, దురదగా అనిపించడం, పొరలు పొరలుగా మారడం మూత్రపిండాల సమస్యలకు సంబంధించిన లక్షణాలుగా చెప్పవచ్చు. కాబట్టి చర్మానికి సంబంధించి ఇటువంటి లక్షణాలు కనిపిస్తే తస్మాత్ జాగ్రత్త. కళ్ళ చుట్టూ వాపు.. నిర్లక్ష్యం చెయ్యొద్దు ఒక్కోసారి కిడ్నీ సమస్యలకు సంబంధించిన లక్షణాలు కళ్ల ద్వారా తెలుస్తాయి. కళ్ళ చుట్టూ వాపుకు కంటి పరీక్షలు చేయించుకున్నా ఎటువంటి కారణం తెలియకపోతే కచ్చితంగా కిడ్నీల ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలి. కంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నందున, కళ్ళ చుట్టూ వాపు వస్తే నిర్లక్ష్యం చేయకూడదు. ఇక కండరాల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తరచూ యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్లు, కళ్ళలో వాపు వంటి లక్షణాలు కిడ్నీ సమస్యలకు కారణం.

ఈ లక్షణాలతో కిడ్నీలకు ముప్పు

కిడ్నీలు రక్తాన్ని సరిగ్గా వడ పోయకపోతే రక్తహీనత కలుగుతుంది. ఫలితంగా అలసట నీరసం వంటి సమస్యలు వస్తాయి ఇక కిడ్నీలు వ్యర్థాలను వడపోసి మూత్రం గా బయటకు పంపించకపోతే మూత్ర విసర్జన కూడా తక్కువ అవుతుంది. మూత్రంలో రంగు మార్పు, దుర్వాసన రావడం కూడా కిడ్నీలు సరిగా పనిచేయడం లేదేమో అని చెప్పడానికి సంకేతం. వీపుపై భాగంలో పక్కటెముకల కింద కుడి లేదా ఎడమ వైపున నొప్పి వస్తే అది కూడా కిడ్నీలు పాడయ్యాయి

## సొంత ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టిన దాడి



**అనకాపల్లి:**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అధి కారుల మీద ఆగ్రహం వ్యక్తం చేసే క్రమంలో సొంత ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేశారు. అనకాపల్లి జిల్లాలో అధికారులు అక్రమాలు అవినీతి అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడం ఇపుడు టీడీపీతో పాటు కూటమిలోనూ చర్చనీయాంశం అయింది. దాడి ఎవరిని విమర్శిస్తున్నారు అన్నది అర్థం కాక అంతా ఆలోచనలో పడిపోయారు. అనకాపల్లి జిల్లాలో కూటమి ప్రజా ప్రతినిధులే ఉన్నారు. అనకాపల్లి ఎమ్మెల్యేగా దాడి ఒకనాటి రాజకీయ ప్రత్యర్థి కొణతాల రామకృష్ణ జనసేన నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక అనకాపల్లి రాజకీయం దాడికి అందకుండా పోతోంది అన్న ఆవేదన ఉంది అని అంటున్నారు. అనకాపల్లి ఎంపీగా బీజేపీ నుంచి బిగ్ షాట్ సీఎం రమేష్ ఉన్నారు. అనకాపల్లి టీడీపీలో మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ ఇతర కీలక నేతల హవా సాగుతోంది. దాంతో వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చినా దాడికి సరైన ప్రాధాన్యతగా లభించడం లేదు అని అంటున్నారు. నామినేటెడ్ పదవులు కూడా ఆయన కుటుంబం దాకా రాలేదు. పార్టీలు మారి వచ్చారు అని పక్కన పెడుతున్నారు. అదే విధంగా వచ్చే ఎమ్మెల్సీగా అయినా చోటు కల్పించలేదు అన్న ఆవేదన ఆయనకు ఉంది అని అంటున్నారు.

ఈ నేపథ్యంలో మినీ మహానాడు వేదికగా దాడి అధికారుల మీద తన ఆగ్రహం చూపించారు అని అంటున్నారు. అధికారులు అవినీతి అని ఆయన చేసిన విమర్శలు అటు తిరిగి ఇటు తిరిగి ప్రభుత్వం మీదకే వస్తాయని పెద్దాయన గ్రహించలేకపోయారా అన్న చర్చ సాగుతోంది. అంతే కాదు అవినీతి అధికారుల భరతం పట్టాలని ఆయన కోరుతున్నారు. చంద్రబాబుకు చెడ్డపేరు తెస్తున్నారు అని మండిపడుతున్నారు. అవినీతి అధికారుల మీద చర్యలు తీసుకోవాల్సిందే అని అంటున్నారు. మొత్తానికి దాడి చేసిన ఈ రీసౌండ్ టీడీపీలో చర్చగా ఉంది. పెద్దాయన చేసిన దాడి ఎవరి మీద అని అంతా హాట్ డిస్కషన్ చేస్తున్నారు.

## భారీగా పడిపోయిన బంగారం ధరలు నేడు హైదరాబాద్



**హైదరాబాద్:**నిన్న మొన్నటి వరకు బంగారం ధరలు విపరీతంగా పెరిగి సామాన్య, మధ్య తరగతి ప్రజలు బంగారం కొనుగోలు చేయాలంటేనే భయపడేలా చేశాయి. గత నెలలో రికార్డు స్థాయిలో బంగారం ధర లక్ష రూపాయల మార్కును దాటి దూసుకు పోయింది. ఇక ప్రస్తుతం ఈ నెలలో బంగారం ధరలు కాస్త తగ్గుముఖం పట్టడం కనిపిస్తుంది. ప్రస్తుతం ఆల్ టైమ్ హై నుంచి దాదాపు 7000 రూపాయలు మేర బంగారం ధర తగ్గి కాస్త ఊరటనిచ్చింది.నేడు తగ్గిన బంగారం ధరలునేడు దేశవ్యాప్తంగా బంగారం ధరలలో తగ్గుదల కనిపించడం బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి బిగ్ రిలీఫ్. నేడు బంగారం 10 గ్రాముల ధర 24 క్యారెట్ల బంగారానికి 490 రూపాయలు, 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారానికి 450 రూపాయలు మేర తగ్గుదల నమోదు చేసింది. కాగా నేడు దేశవ్యాప్తంగా ఉన్న బంగారం ధరల విషయానికొస్తే..దేశంలో నేడు 24 క్యారెట్ల బంగారం ధర 95,020గా ఉంది. నిన్న ఆ ధర 95,510 గా కొనసాగింది. మొత్తం 490 రూపాయల మేర బంగారం ధర తగ్గింది. ఇక 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర నేడు 87 వేల వంద రూపాయలుగా కొనసాగుతుంది. నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87 వేల 550 రూపాయలుగా ఉంది.ఢిల్లీ, ముంబైలలో నేడు ధరలిలాదేశంలోని ప్రధాన నగరాల్లో దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95 వేల 170 రూపాయలుగా ఉంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87 వేల 250 రూపాయలుగా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87,100 రూపాయలు కాగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95,020 రూపాయలుగా కొనసాగుతుంది.విజయవాడ, హైదరాబాద్ లలో బంగారం ధరలిలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 87 వేల 100 రూపాయలు కాగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95,020 గా ఉంది. ఇక తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87 వేల 100 రూపాయలు కాక 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95,020 రూపాయలు.ప్రస్తుతం బంగారం ధరలు తగ్గుతున్న క్రమంలో మరికాస్త ధరలు తగ్గితే బాగుండని సామాన్య, మధ్య తర గతి ప్రజలు ఎదురుచూస్తున్నారు. ధరల తగ్గుదలతో ప్రతి ఒక్కరు మళ్లీ బంగారం చేస్తున్నారు.

## రాజ్ భవన్ లో దొంగతనం కీలక ఫైల్స్ మాయం




**ఢిల్లీ:**భారీ భద్రత ఉండే రాజ్ భవన్ లో దొంగలు పడ్డారు. ఆలస్యంగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. గవర్నర్ అధికారిక కార్యాలయం ఉండే ఇక్కడ చోరీ జరగటం సంచలనంగా మారింది. నాలుగు హార్డ్ డిస్క్ లు మాయం అయినట్లు గుర్తించారు. సుధర్మ భవన్ లో నాలుగు హార్డ్ డిస్క్ లు కనిపిం చకపోవ టంతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ నెల 13న ఈ చోరీ జరిగినట్లు తెలుస్తోంది. దీంతో, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.తెలంగాణ గవర్నర్ అధికారిక నివాసం రాజ్ భవన్ లో దొంగ తనం జరిగింది. దీని పైన అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేసారు. రాజ్ భవన్ ఫస్ట్ ఫ్లోర్లో ఉన్న రూమ్ నుంచి ఈ హార్డ్ డిస్క్లు మాయం చేసినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో రంగంలోకి దిగిన పోలీస్ సిబ్బంది సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించారు. గతంలో హార్డ్వేర్ విభాగంలో పొరుగు సేవల సిబ్బందిగా పని చేసిన శ్రీనివాస్ అనే వ్యక్తి హార్డ్ డిస్కులు ఎత్తుకుపోయినట్టు బయటపడటంతో అతడిని 14వ తేదీ పోలీ సులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. హార్డ్ డిస్క్ లను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. గతంలో నిందితుడు శ్రీనివాస్?పై ఫొటోల మార్ఫింగ్కు సంబంధించి కేసు నమోదు కాగా, అతను ఈ కేసులో జైలుకు కూడా వెళ్లి వచ్చినట్టు సమాచారం.

మాయమైన హార్డ్డిస్క్లలో రాజ్భవన్ వ్యవహారాలతోపాటు.. కీలకమైన కొన్ని రిపోర్ట్లు, ఫైల్స్ ఉన్నట్టు సమాచారం. అయితే, ప్రత్యేకంగా వీటినే ఎందుకు చోరీ చేసారనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. గతంలో పని చేసిన వ్యక్తి ఇప్పుడు ఎలా లోపలికి రాగలిగాడు.. ఎవరు అనుమతి ఇచ్చారని పోలీసులు ఆరా తీస్తున్నారు. గతంలోనూ ఈ వ్యక్తి పైన కేసులు ఉండటంతో.. ఇక్కడ పని చేసిన సమయంలో ఏమైనా ఇలాంటి పనులు చేసాడా అనేది విచారణ చేస్తున్నారు. కాగా, రాజ్ భవన్ లో చోరీ జరగటం అధికారిక వర్గాల్లో సంచలనంగా మారింది.


### పెళ్లి నుంచి తిరిగొస్తూ, తిరిగిరాని లోకాలకు 4 మృతి 20 మందికి తీవ్రగాయాలు




**వికారాబాద్:**వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈరోజు తెల్లవారు జామున పరిగి మండలం రంగాపూర్ సమీపంలో బీజాపూర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నల ుగురు దుర్మరణం చెందగా, 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. దీంతో తీవ్ర విషాదం నెలకొంది.పోలీసుల సమాచారం మేరకు... రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం చెన్వెళ్లి గ్రామానికి చెందిన పలువురు ప్రత్యేక బస్సులో పరిగిలో జరిగిన విందు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం ముగిశాక తిరిగి స్వగ్రామానికి బయలుదేరిన సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. రోడ్డుపై నిలిపి వుంచిన లారీని బస్సు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలోగా ప్రాణాలు కోల్పోయారు.గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్కు తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగతా బాధితులకు పరిగిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక వైద్యం అందిస్తున్నారు. ప్రమాదానికి ప్రధాన కారణం లారీ నిర్లక్ష్యంగా నిలిపివేయడమేనని పోలీసులు భావిస్తున్నారు. లారీని ఎలాంటి హెచ్చరికా బోర్డులు లేకుండా రహదారిపై ఆపడం.. అలాగే బస్సు వేగంగా ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అంటు న్నారు.పరిస్థితిని తెలుసుకునేందుకు గ్రామస్తులు ఆసుపత్రుల వద్దకి భారీగా తరలివచ్చారు. మృతుల కుటుంబ సభ్యుల రోదనలు, గాయపడిన వారి వాతావరణం నెలకొంది.

## విద్యా రంగంలో సరికొత్త విప్లవం తరగతి గదుల్లోకి ఏఐ టెక్స్ట్ బుక్స్


**ఢిల్లీ:**ఇక బడుల్లో టీచర్లు కనుమరుగు కాబోతున్నారా ? పాఠాలు చెప్పడానికి రోబోలు రాబోతున్నాయా? డ్యులింగో సీఈవో లూయిస్ వాన్ ఆన్ చేసిన ఒక సంచలన ప్రకటన విద్యా రంగాన్ని కుదిపేస్తోంది. భవిష్యత్తులో బోధన మొత్తం ఏఐ ట్యూటర్లే చేస్తారని ఆయన జోస్యం చెప్పారు. బోధన రంగంలో రాబోయే రోజుల్లో పెను మార్పులు చోటుచేసుకోబోతున్నాయట. పాఠాలు చెప్పడానికి ఇకపై మనుషులు అవసరం లేకుండా పోతుందట. భవిష్యత్తులో టీచర్ల స్థానాన్ని కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - ఏఐ) భర్తీ చేయనుందని ప్రముఖ భాషా అభ్యాస వేదిక డ్యులింగో సీఈవో లూయిస్ వాన్ ఆన్ తెలిపారు. భవిష్యత్తులో బోధన మొత్తం ఏఐ ట్యూటర్లే చేస్తారని ఆయన సంచలన అంచనా వేశారు. ఏఐ వచ్చిన తర్వాత పాఠశాలల్లో ఎక్కువగా పిల్లల సంరక్షణ (చైల్డ్ కేర్), పర్యవేక్షణ (సూపర్ విజన్) వంటి విధులు మాత్రమే ఉంటాయని ఆయన కుండబద్దలు కొట్టారు. అంతేకాకుండా, దక్షిణ కొరియాలో ఇప్పటికే తరగతి గదుల్లో ఏఐ టెక్స్ట్ బుక్స్ను వినియోగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు విద్యా రంగంలో ఒక కొత్త చర్చకు దారితీశాయి.లూయిస్ వాన్ ఆన్ అభిప్రాయం ప్రకారం.. ఏఐ ట్యూటర్లు పర్సనలైజ్డ్ లెర్నింగ్ ఎక్స్ పీరియన్స్



అందించగలవు. ప్రతి విద్యార్థి అవసరాలు, వారి వేగం, వారి బలహీనతలను గుర్తించి, దానికి అనుగుణంగా పాఠాలను రూపొందించగలవు. ఒకే తరగతి గదిలో ఉన్నప్పటికీ, ప్రతి విద్యార్థికి వారి స్థాయికి తగిన విధంగా బోధన అందుతుంది. దీనివల్ల విద్యార్థులు మరింత సమర్థవంతంగా నేర్చుకునే అవకాశం ఉంది. అంతేకాకుండా, ఏఐ ట్యూటర్లు 24/7 అందుబాటులో ఉండగలవు, విద్యార్థులు ఎప్పుడు కావాలంటే అప్పుడు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.అయితే, ఏఐ ట్యూటర్లు వచ్చిన తర్వాత టీచర్ల పాత్ర పూర్తిగా మారిపోతుందని లూయిస్ వాన్ ఆన్ అంటున్నారు. వారి ప్రధాన బాధ్యత బోధన కాకుండా పిల్లల శారీరక, మానసిక సంరక్షణ, అలాగే వారి అభ్యాస ప్రక్రియను పర్యవేక్షించడం వంటి వాటికే పరిమితం కావచ్చు. టీచర్లు ఒక రకంగా పిల్లలకు మెంటర్లుగా, గైడ్లుగా మారే అవకాశం ఉంది.

దక్షిణ కొరియాలో ఏఐ టెక్స్ట్ బుక్స్ వినియోగం అనేది ఈ దిశగా ఒక ముందడుగుగా చూడవచ్చు. సాంప్రదాయ పాఠ్యపుస్తకాలకు బదులుగా, ఏఐ ఆధారిత టెక్స్ట్ బుక్స్ విద్యార్థుల అభ్యాస స్థాయిని విశ్లేషించి, వారికి మరింత అనుకూలమైన కంటెంట్ను అందిస్తాయి. ఇది విద్యార్థులు మరింత ఆసక్తిగా నేర్చుకోవడానికి సహాయపడుతుంది. ఏఐ ట్యూటర్లు పూర్తిగా టీచర్ల స్థానాన్ని భర్తీ చేయగలవా అనే ప్రశ్న ఇంకా చర్చనీయాంశంగానే ఉంది. విద్యార్థులకు కేవలం జ్ఞానాన్ని అందించడంతో పాటు, వారిలో నైతిక విలువలు, సామాజిక నైపుణ్యాలు పెంపొందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తారు. ఏఐ కేవలం సమాచారాన్ని అందించగలదు. కానీ ఒక ఉపాధ్యాయుడు విద్యార్థితో ఏర్పరుచుకునే మానవీయ సంబంధాన్ని, వారు అందించే స్ఫూర్తిని ఏఐ భర్తీ చేయగలదా అనేది వేచి చూడాలి.

## జిన్‌పింగ్ సర్కార్ సీరియస్.. అధికారులకు మద్యం, సిగరెట్ల బిల్లులు బంద్



**చైనా:**ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న తమ దేశాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు చైనా పెద్ద ప్రయత్నాలే చేస్తోంది. అందులో భాగంగా ప్రభుత్వ యంత్రాంగంలోని ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి ఉద్యోగుల వరకు అందరూ ఖర్చులను తగ్గించుకోవాలని కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా ప్రయాణాలు, విలాసవంతమైన విందులు, మద్యం, సిగరెట్ల వినియోగం వంటి అనవసరమైన ఖర్చులను పూర్తిగా తగ్గించుకోవాలని స్పష్టం చేసింది. ఈ మేరకు చైనా అధికారిక మీడియా సంస్థలు విస్తృతమైన కథనాలను ప్రచురించాయి.


దేశాధ్యక్షుడు షీ జిన్‌పింగ్ నేతృత్వంలోని కమ్యూనిస్ట్ ప్రభుత్వం, దేశ ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ఒత్తిడిని నివారించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. స్థిరాస్తి రంగంలో ఏర్పడిన సంక్షోభం, స్థానిక ప్రభుత్వాల పెరుగుతున్న అప్పుల భారం దేశ ఆర్థిక వ్యవస్థను కుంగదీస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు చేసే చిన్నపాటి దుబారా ఖర్చులు కూడా ఆర్థిక వ్యవస్థపై మరింత భారం వేయకుండా ఉండేందుకు ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రభుత్వ వనరులను అత్యంత జాగ్రత్తగా వినియోగించాలని, ప్రతి పైసాను ఆలోచించి ఖర్చు చేయాలని ఆదేశించింది. అనవసరమైన ఖర్చులను చేయడం సిగ్గుచేటైన చర్యగా అభివర్ణించింది.

కొద్ది నెలలుగా చైనా స్థిరాస్తి మార్కెట్లో అమ్మకాలు గణనీయంగా పడిపోయాయి. దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గిపోయింది. మరోవైపు, స్థానిక ప్రభుత్వాలు తీసుకున్న రుణాల కారణంగా వాటిపై అప్పుల భారం విపరీతంగా పెరిగిపోయింది. ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వ అధికారులు విచ్చలవిడిగా ఖర్చు చేస్తే ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారే ప్రమాదం ఉంది. అందుకే, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఖర్చులను నియంత్రించడానికి చర్యలు చేపట్టింది. స్థానిక ప్రభుత్వాల ఆర్థికాభివృద్ధిని మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగానే అధికారుల ఖర్చులను తగ్గించడం ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణిస్తున్నారు.

కొత్త ఆదేశాల ప్రకారం ప్రభుత్వ అధికారులు కేవలం అత్యవసరమైన ప్రయాణాలు మాత్రమే చేయాల్సి ఉంటుంది. విలాసవంతమైన హోటళ్లలో బస చేయడం, ఖరీదైన విందులు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధించారు. అలాగే, ప్రభుత్వ ఖర్చులతో మద్యం సేవించడం, సిగరెట్లు కొనడం కూడా ఇకపై కుదరదు. ఆఫీసుల మెయింటెనెన్స్ ఖర్చులు కూడా తగ్గించాలని, విద్యుత్ , నీటి వినియోగాన్ని పొదుపుగా వాడాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వ శాఖ తమ ఖర్చులను తగ్గించుకోవడానికి ఒక స్పష్టమైన ప్రణాళికను రూపొందించుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఈ నిబంధనలను ఉల్లంఘించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## నకిలీ ఐడీలతో పెళ్లిళ్లు 7 నెలల్లో 25 మందిని బురిడీ కొట్టించిన కిలాడీ

**రాజస్థాన్:**పెళ్లి పేరుతో అమాయకులను నమ్మించి, వారి జీవితాలతో ఆడుకున్న ఒక కిలాడీ మహిళను రాజస్థాన్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. అత్తారింట్లో అమాయకురాలిగా, అణకువగా నటిస్తూ, ఆ ఇంట్లోని ఆస్తులు, నగదు రహస్యాలను తెలుసుకుని, ఆపై తన గ్యాంగ్ సాయంతో మొత్తం దోచుకుని ఉడాయించే ఈ మోసగత్తె పన్నాగం తెలిసి పోలీసులు కూడా ఆశ్చర్యపోయారు. ఇప్పటివరకు దాదాపు 25 మందిని ఇలాగే బురిడీ కొట్టించిన ఈమెను, రాజస్థాన్లోని సవాయి మాధోపూర్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. ఈ మోసాల వెనుక ఉన్న పూర్తి కథనాన్ని తెలుసుకుందాం.రాజస్థాన్కు చెందిన అనురాధ పాసవాన్ అనే ఈ మహిళ, పెళ్లి పేరుతో అమాయక యువకులను వంచించడానికి ఒక ప్రత్యేక గ్యాంగ్నే నడుపుతోంది. తాను ఒంటరి మహిళనని, పేదరాలినని, ఉద్యోగం చేయని ఒక తమ్ముడు ఉన్నాడని చెప్పుకుంటూ అందరినీ మోసం చేసేది. ఎవరి అండ లేకుండా ఒంటరిగా బతుకుతున్నానంటూ కన్నీళ్లు పెట్టుకుని అందరినీ మభ్యపెట్టేది. ఆమె గ్యాంగ్లోని ఒక వ్యక్తిని పెళ్లికి మధ్యవర్తిగా పంపి, సంబంధాలు కుదుర్చుకునేది. ప్రతి పెళ్లికీ కొత్త పేరు, కొత్త ఊరు, కొత్త గుర్తింపు కార్డులు ఉపయోగించి మోసానికి పాల్పడేది.పెళ్లి చేసుకున్న తర్వాత అత్తవారింట్లో చాలా అణకువగా, అమాయకురాలిగా నటించేది. అందరితో మంచిగా ఉంటూ వారి నమ్మకాన్ని చూరగొనేది.



ఇలా నమ్మకం చూరగొన్న తర్వాత, ఇంట్లోని ఆస్తులు, నగదు, ఆభరణాలు ఎక్కడ ఉన్నాయో, వాటి రహస్యాలు ఏమిటో తెలుసుకునేది. సరైన అవకాశం చూసి, ఒక రోజు రాత్రి భోజనంలో ఇంట్లో వారందరికీ మత్తు మందు కలిపి స్పృహ కోల్పోయేలా చేసేది. తర్వాత తన గ్యాంగ్ సభ్యులతో కలిసి, ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు, నగదు, ఆభరణాలతో సహా పరారయ్యేది.అనురాధ పాసవాన్ ఇప్పటివరకు 25 మందిని ఇలాగే మోసం చేసి, వారి జీవితాలతో ఆడుకుందని పోలీసులు తెలిపారు. ఈమె మోసాలు వెలుగులోకి రావడానికి కారణం మధ్యప్రదేశ్కు చెందిన ఒక బాధితుడు. అతను పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అనురాధ మోసాలు ఒక్కొక్కటిగా బయటపడ్డాయి. బాధితుడు మాట్లా డుతూ.. ఇటీవలే అనురాధను పెళ్లి చేసుకున్నాను. అప్పులు చేసి మరీ ఆమెను పెళ్లి చేసుకున్నాను. వారం రోజుల్లోనే ఆమె అసలు రూపం బయటపడింది. మా ఇంట్లోని బంగారు ఆభరణాలు, డబ్బు, విలువైన వస్తువులు, మొబైల్ ఫోన్తో సహా మొత్తం తీసుకుని పారిపోయిందని బాధితుడు తన ఆవేదనను వ్యక్తం చేశాడు.సవాయి మాధోపూర్ నివాసి అయిన విష్ణు శర్మ కూడా ఇలాగే మోసపోయాడు. అతడు ఒక మధ్యవర్తికి రూ.2 లక్షలు చెల్లించి అనురాధను పెళ్లి చేసుకున్నాడు. పెళ్లయిన కొద్ది రోజుల్లోనే ఆమెరూ.1.25 లక్షల విలువైన నగలు, రూ.30,000 నగదు, రూ.30,000 విలువైన మొబైల్ ఫోన్తో ఉడాయించింది. విష్ణు శర్మ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా, గతంలో కూడా అనురాధ అనేక మోసాలకు పాల్పడినట్లు వెల్లడైంది.అనురాధ మోసపూరిత వ్యూహాన్ని అర్థం చేసుకున్న సవాయి మాధోపూర్ పోలీసులు, అదే తరహాలో ఒక ప్రణాళికను రచించారు. ఒక పోలీసు కానిస్టేబుల్ను పెళ్లి కాని యువకుడిలాగా మారువేషంలో పంపారు. మోసాల గ్యాంగ్లోని మధ్యవర్తి ఒకరి ద్వారా అనురాధ ఫోటోను ఆ కానిస్టేబుల్కు చూపించి, పెళ్లి సంబంధం కుదుర్చుకునే ప్రయత్నం చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసులు ఆమెను భోపాల్లో చాకచక్యంగా పట్టుకున్నారు.విచారణలో ఆమె ఉపయోగించిన అన్ని డాక్యుమెంట్లు నకిలీవని తేలింది.

## బెంగళూరు రోడ్లతో నరకం అనుభవించా రూ.50 లక్షలు చెల్లించండి



**బెంగళూరు:**బెంగళూరులోని దారుణమైన రోడ్లపై ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. తాజాగా నగరానికి చెందిన 43 ఏళ్ల వ్యక్తి బృహత్ బెంగళూరు మహానగర పాలిక రూ.50 లక్షల పరిహారం కోరుతూ లీగల్ నోటీసు పంపడం సంచలనం సృష్టించింది. పరిధిలోని రోడ్ల అధ్వాన్న పరిస్థితి కారణంగా తాను "తీవ్ర నొప్పి, గాయం, బాధలు" ఎదుర్కొన్నానని ఆ వ్యక్తి నోటీసులో స్పష్టంగా పేర్కొన్నాడు. అంతేకాకుండా ఈ లీగల్ నోటీసు ఛార్జీల కోసం అదనంగా రూ.10,000 చెల్లించాలని కూడా డిమాండ్ చేస్తున్నాడు.-పౌరుడి ధైర్యమైన చర్య: నిర్లక్ష్యంపై పోరాటంఈ సాహసోపేతమైన చర్య బెంగళూరు పౌరులలో మౌలిక సదుపాయాల కొరతపై పెరుగుతున్న అసంతృప్తిని స్పష్టం చేస్తోంది. నిర్లక్ష్యాన్ని నేరుగా సవాలు చేస్తూ పంపిన ఈ లీగల్ నోటీసు, అధ్వాన్నమైన రోడ్లు ప్రజల దైనం దిన జీవితాలపై ఎంతగా ప్రభావం చూపుతాయో తెలియ జేస్తోంది. ఫిర్యాదులు, నిరసనలు సర్వసాధారణమే అయినప్పటికీ, ఇంత పెద్ద మొత్తంలో పరిహారం కోరుతూ న్యాయప ్రమైన డిమాండ్ చేయడం అరుదైన, కీలకమైన పరిణామం." పరిధిలోని రోడ్ల అధ్వాన్న పరిస్థితి కారణంగా నేను ఎదుర్కొన్న తీవ్ర నొప్పి, గాయం, బాధల కారణంగా ఈ లీగల్ నోటీసు పంపాల్సి వచ్చింది" అని నోటీసులో ప్రత్యేకంగా పేర్కొనబడింది. ఈ నోటీసు ద్వారా ఆయన వ్యక్తిగత అనుభవాన్ని సూచిస్తుంది, ఇది పరిహారం కోసం న్యాయప రమైన చర్య తీసుకోవడానికి ఆ వ్యక్తిని ప్రేరేపించింది. "నొప్పి, గాయం, బాధ" యొక్క నిర్దిష్ట స్వభావం ఏమిటి, దానికి పరిహారాన్ని ఎలా నిర్ణయించవచ్చనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.-గుంతలమయమైన రహదారులతో నరకం

భారతదేశ "సిలికాన్ వ్యాలీ"గా పిలువబడే బెంగళూరు, చాలా కాలంగా గుంతల సమస్యతో సరిగా నిర్వహించబడని రోడ్లతో సతమతమవుతోంది. ప్రతి వర్షాకాలం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది, ప్రధాన రహదారులు అడ్డంకుల మార్గాలుగా మారి అనేక ప్రమాదాలకు, వాహనాల నష్టానికి, నిరాశాజనకమైన ట్రాఫిక్ జామ్‌లకు దారితీస్తుంది. నుండి పదేపదే హామీలు... కార్యక్రమాలు ఉన్నప్పటికీ, సమస్య కొనసాగుతోంది. దీనివల్ల ప్రజలలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నివాసితుల జీవన నాణ్యత గణనీయంగా పడిపోతోంది.

## సూది పొడవకుండా రక్త పరీక్ష ముఖం స్కాన్ తోనే నిలోఫర్ లో అద్భుతం

**హైదరాబాద్:**ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ).. వైద్య రంగంలోనూ అద్భుతాలు సాధిస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.. అయితే, దానిని ఏవిధంగా ఉపయోగిస్తారు? అనేదే ఇప్పటివరకు అందరిలోనూ ప్రశ్నగా ఉంది. తాజాగా మన హైదరాబాద్ లోని ప్రముఖ నిలోఫర్ ఆస్పత్రిలో చేపట్టిన ప్రయోగం అద్భుతాల దిశగా ఓ మెట్టు అని చెప్పొచ్చు.ఇప్పటివరకు రక్త పరీక్ష అంటే సూదితో పొడిచి కొంత రక్తం తీసుకుని పరీక్షించేవారు. సూది అంటే భయం ఉన్న కొందరికి ఇది కూడా ఇబ్బందికరమే అనుకోవాలి. ఇలాంటివారి కోసమే కాక.. అందరికీ పనికొచ్చేలా సూది పొడవకుండా కేవలం ముఖం స్కాన్ చేసి రక్త పరీక్ష చేసే విధానం నిలోఫర్ లో తీసుకొచ్చారు.




అమృత్ స్వస్థ్ భారత్ కార్యక్రమంలో భాగంగా క్విట్ వైటల్స్ సంస్థ ఈ టెక్నాలజీని అభివృద్ధి చేసింది. నిలోఫర్ ప్రముఖంగా పిల్లల ఆస్పత్రి. దీంతో ఈ విధానం పిల్లలకు బాగా ఉపయోగపడనుంది. అంతేకాదు, ఈ ప్రయోగం విజయవంతం అయితే.. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే చాన్స్ ఉందని చెబుతున్నారు.సూదితో పొడవకుండా రక్త పరీక్ష విధానాన్ని దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ లో ప్రయోగాత్మకంగా అమల్లోకి తెచ్చారు. ఈ పద్ధతిలో పరీక్ష ఫలితాలు కూడా వెంటనే వస్తుందని చెబుతున్నారు. ఏఐ బేస్డ్ డయాగ్నొస్టిక్ (ఫొటో ప్లెథిస్మోగ్రఫీ-పీపీజీ) సాధనంగా దీనిని రూపొందించారు. అమృత్ స్వస్థ్ భారత్ లో భాగంగా క్విట్ వైటల్స్ సంస్థ.. పీపీజీ పరికరాన్ని రూపొందించింది. ఈ పరికరం వినియోగం కూడా చాలా సులభం అని చెబుతున్నారు.ట్రై పోడ్ పై పీపీజీ పరికరంతో లింక్ చేసిన ఫోన్ స్క్రీన్ వైపు కేవలం 30-40 సెకన్లు చూస్తే.. స్కాన్ చేసేస్తుంది. ఆపై నిమిషంలోగానే ఆరోగ్య వివరాలు బయటపెడుతుంది.బీపీ, రక్తంలో ఆక్సిజన్ స్థాయి (ఎస్‌పీవో2), గుండె చప్పుడు, శ్వాస క్రియ రేటు, హెచ్‌ఆర్‌వీ (హార్ట్ రేట్ వేరియబిలిటీ), ఒత్తిడి స్థాయి, హిమో గ్లోబిన్ శాతం, పల్స్ రెస్పిరేటరీ కోషియంట్, సింపథిటిక్, పారా సింపథిటిక్ నాడీ వ్యవస్థల పనితీరు వంటి పలు కీలక ఆరోగ్య విషయాలను పీపీజీ విశ్లేషిస్తుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సక్సెస్ కి బ్రాండ్ అంబాసిడర్ బీజేపీనా



**అమరావతి:**బీజేపీకి రాజకీయ దశ బాగానే ఉంటుంది. ఆ పార్టీ లక్ ఏంటి అంటే తనతో కలిసిన పార్టీలను సైతం విజయం అంచులకు చేర్చడం. ఇక బీజేపీ వ్యూహాలు అయితే పక్కాగా ఉంటాయి. అవి ప్రత్యర్థుల అంచనాలకు అందవు. లేకపోతే 1984లో కేవలం రెండు సీట్లకే పరిమితం అయిన బీజేపీ 1989 నాటికి 85 సీట్లను సాధించడం అంటే ఆషామాషీ వ్యవహారం కానే కాదు.ఇక బీజేపీకి బలం లేని చోట ఏ మాత్రం మొహమాటపడకుండా పొత్తులను ఆశ్రయిస్తుంది. అలా కలసి వచ్చిన మిత్రులతో కలసి తానూ లాభపడుతుంది. దక్షిణాదిన బీజేపీకి బలం చాలా తక్కువ అయినా బలమైన తెలుగుదేశంతో జతకట్టి ఆ పార్టీ విజయాలను దక్కించుకుంటోంది. టీడీపీకి సక్సెస్ ఇస్తూ వస్తోంది.ఉమ్మడి ఏపీలో 1999లో బీజేపీ టీడీపీ కలసి సక్సెస్ కొట్టాయి. అలా బాబు రెండోసారి సీఎం అయ్యారు. ఇక 2014లో మరోసారి అదే మ్యాజిక్ రిపీట్ అయింది. కేంద్రంలో మోడీ ఏపీలో బాబు విజయం సాధించారు. 2024లో కూడా సేమ్ సీన్ అందరికీ ఆశ్చర్యపరుస్తూ కొనసాగింది.ఇలా చూసుకుంటే కనుక బీజేపీకి ఏపీలో బలం ఏముంది అన్నది ప్రశ్న కాదు. ఆ పార్టీ అందించే నైతిక మద్దతు అలాగే ఆ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బలమైన పార్టీగా అందించే సహకారం ఇవన్నీ కూడా కొలమానంగా తీసుకోవాలని అంటున్నారు.బీజేపీ ఏపీ రాజకీయాల్లో కృష్ణుడు పాత్ర పోషిస్తోంది అన్న మాట. 2019 ఎన్నికల్లో తమను కాదని వెళ్ళిన టీడీపీని ఓడించాలని కసిగా బీజేపీ పనిచేసింది అని అంటారు. ఫలితంగా ఏపీలో అప్పటికే జనంలో పాజిటివిటీ ఉన్న వైసీపీ అత్యద్భుతమైన రాజకీయ ప్రదర్శన చేసి ఏకంగా 151 సీట్లను సాధించి అధికారంలోకి వచ్చింది.అయితే వైసీపీ ఒంటరిగానే పోరాడిన వెనక బీజేపీ మోరల్ సపోర్టు ఉందని ప్రచారం సాగింది 2024 ఎన్నికల్లో అన్ని విషయాలను ఆకళింపు చేసుకున్న మీదటే చాలా విషయాలకు తల్లొగ్గి మరీ తెలుగుదేశం పార్టీ బీజేపీతో పొత్తు పెట్టుకుంది. కలసి ఉంటే కలదు సుఖం అన్న సూత్రాన్ని నమ్మి ఈ రోజున అధికారం అందుకుంది.ఇక 2014లో మొదట బీజేపీ పొత్తు కోసం చూసింది వైసీపీ వైపే అని ఒక ప్రచారంలో ఉన్న మాట. వైసీపీ కాదంటేనే టీడీపీ వైపు వెళ్ళారు అది అని భోగట్టాలుగా ప్రచారంలో ఉన్న మాట. ఇక 2024లోనూ అదే జరిగింది అని అంటారు. వైసీపీ తనకు ఉన్న మైనారిటీ ఓటు బ్యాంక్ ని చూసుకుని పొత్తులకు దూరం అయిందని చెబుతారు.బీజేపీకి అయితే పొత్తులు కావాలి. తాము బలపడాలి అని ఉంది. అందుకే ఆ పార్టీ చేసిన దాంట్లో తప్పు లేదని అంటారు. ఇదంతా ఎందుకు అంటే మూడున్నర దశాబ్దాల సుదీర్ఘమైన రాజకీయ అనుభవం కలిగిన నాయకుడుగా ఉన్న నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి బీజేపీ వైసీపీ పొత్తుల విషయంలో తాజాగా చేసిన వ్యాఖ్యలు అని అంటున్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకోకుండా వైసీపీ తప్పు చేసింది అని ఆయన మాట్లాడారు. మరోసారి అలాంటి అవకాశం వస్తే పొత్తు పెట్టుకోవాలని తాము చెబుతామని ఆయన అంటున్నారు. అంటే బీజేపీతో పొత్తు అంటే సూపర్ హిట్టే అన్నది ఆయన మాటల ద్వారా వ్యక్తం అవుతోంది.మొత్తానికి చారిత్రాత్మక తప్పిదాలుగా వైసీపీ బీజేపీతో పొత్తు కలపకపోవడాన్ని ఆ పార్టీ నేతలు చూస్తున్నారు అని అంటున్నారు. అయితే 2004లో ఉమ్మడి ఏపీలో బీజేపీ టీడీపీ పొత్తు పెట్టుకున్నా కేంద్రంలో వాజ్ పేయి ప్రధాని కాలేదు, ఏపీలో బాబు మాజీ సీఎం అయిపోయారు.సో అన్ని వేళలా పొత్తులు కలసిరావు. కానీ కేంద్రంలో ఈ రోజుకీ బలంగా ఉన్న బీజేపీ దాని వెనక ఉన్న ఆరెస్సెస్ ఒక సంఘటిత శక్తిగా పనిచేస్తున్న వైనం. బలమైన ప్రచార మాధ్యమాలు కార్పోరేట్ శక్తుల వెన్ను దన్ను మద్దతు ఇవన్నీ ఉన్న కమలం పార్టీతో దోస్తీ చేయడం ఏ రాజకీయ పార్టీకి అయినా మేలు చేస్తుంది అన్నదే ఎక్కువ సార్లు రుజువు అయిన సత్యం. ఆ విషయాల మీద రీసెర్చ్ చేశారు కాబట్టే బాబు కమలంతో తన దోస్తీ అని గట్టిగా చెబుతున్నారు. వైసీపీ అధినాయకత్వం మాత్రం ఇంకా రొటీన్ పాలిటిక్స్ నే నమ్ముకుంటోంది.


# దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు, ముంబైలో ఇద్దరు మృతి




**ముంబై :**కరోనా మహమ్మారి మళ్ల కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. కేసుల సంఖ్య భారీగా లేకపోయినా, స్వల్పంగా పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. మే 19 నాటికి దేశవ్యాప్తంగా 257 యాక్టివ్ కొవిడ్ కేసులు నమోదైనట్లు అధి కారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిణామంపై ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా ముంబైలో పెరుగుతున్న కేసులతో పాటు, ఇద్దరు కోవిడ్ రోగులు మరణించడం పరిస్థితి తీవ్రతను తెలియ జేస్తోంది. ముంబై మహానగరంలో కరోనా వైరస్ కేసులు పెరుగుతుండటం స్థానిక ప్రభుత్వాన్ని ఆందోళన పరుస్తోంది. ఇప్పటివరకు ముంబై పరి ధిలో 53 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. అంతేకాదు, కోవిడ్ సోకిన ఇద్దరు రోగులు మరణించినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. అయితే, మరణించిన ఇద్దరు రోగుల ఆరోగ్యం ముందు నుంచే విషమంగా ఉందని, ఒకరికి నోటి క్యాన్సర్, మరొకరికి నెఫ్రోటిక్ సింద్రోమ్ వంటి తీవ్రమైన అనారోగ్యాలు ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. వీరు ముంబైలోని ప్రముఖ కేఈఎం ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు.ముంబై మహానగర పాలికా ఆసుపత్రుల్లో కరోనా రోగుల కోసం ఇప్పటికే స్పెషల్ బెడ్స్, ఐసీయూలు, ఐసోలేషన్ రూమ్స్ ఏర్పాటు చేశారు. బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య విభాగం కోవిడ్-19 వ్యాప్తిని నియంత్రించడానికి నిరంతరం పర్యవేక్షిస్తోంది. జనవరి 2025 నుండి ఏప్రిల్ 2025 వరకు కోవిడ్ రోగుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నప్పటికీ, మే నెల నుండి కేసుల్లో పెరుగుదల కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. అయినప్పటికీ, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.జేఎన్.1 ఆందోళన కరంప్రస్తుతం మన దేశంలో కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. అంతర్జాతీయంగా చూస్తే, హాంకాంగ్, సింగపూర్ వంటి దేశాల్లో కొవిడ్ విజృంభణకు ఎల్ఎఫ్.7 ఎన్‌బీ.1.8 అనే కరోనా వేరియంట్లు కారణమని నిపుణులు గుర్తించారు. ముఖ్యంగా, ఈ రెండు వేరియంట్లు కూడా జేఎన్.1 అనే మరో కొత్త వేరియంట్ నుంచి ఉద్భవించినవే కావడం గమనార్హం.జేఎన్.1 వేరియంట్ అంటే ఏమిటి?జేఎన్.1 వేరియంట్ అనేది ఒమిక్రాన్ బీఏ.2.86 వేరియంట్ నుంచి పుట్టుకొచ్చింది. దీన్ని తొలిసారిగా 2023 ఆగస్టు నెలలో గుర్తించారు. గతంలో వచ్చిన వేరియంట్లతో పోలిస్తే, ఒకటి, రెండు అదనపు మ్యూటేషన్లు కారణంగా ఈ వేరియంట్‌కు వేగంగా వ్యాపించే సామర్థ్యం ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల, ఇది శరీరంలోని రోగనిరోధక శక్తిని సులభంగా ఛేదించి ఇన్‌ఫెక్షన్ కలుగజేస్తుంది. జేఎన్.1 వేరియంట్ సోకిన వారిలో సాధారణంగా పొడి దగ్గు, రుచి కోల్పోవడం, తలనొప్పి, ముక్కు దిబ్బడ, తీవ్రమైన అలసట, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా, ఈ వేరియంట్ బారిన పడిన కొందరిలో డయేరియా (విరేచనాలు) కూడా ఎక్కువగా కనిపిస్తోందని వైద్య నిపుణులు పేర్కొం టున్నారు.అయితే, ప్రస్తుతం భారత్‌లో పరిస్థితి నిలకడగానే ఉందని ఆరోగ్య శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. నిన్న డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్) నేతృ త్వంలో కొవిడ్ పరిస్థితిని సమీక్షించేందుకు అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వెల్లడైన వివరాల ప్రకారం.. నమోదవుతున్న కేసుల్లో వ్యాధి లక్షణాలు చాలా వర కు ఓ మోస్తరుగానే ఉన్నాయని, బాధితులు ఆసుపత్రిలో చేరా ల్సినంత తీవ్రత లేదని విశ్వసనీయ వర్గాలు తెలియజేశాయి.

# 7 ఏళ్లలో 141 ఉద్యోగాలు ఇండియాలో సంచలనం రేపుతున్న మూన్‌లైటింగ్ కేసు

**హైదరాబాద్:**ప్రస్తుతం దేశంలో ఒక విచిత్రమైన, షాకింగ్ కేసు వెలుగులోకి వచ్చింది. కేవలం ఏడు సంవత్సరాల వ్యవధిలో ఒకే అభ్యర్థి ఏకంగా 141 కంపెనీల్లో ఉద్యోగాలు చేసినట్లు తేలింది. ఆన్‌గ్రిడ్ అనే బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ సంస్థ, (ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్) డేటాను విశ్లేషించగా ఈ భారీ మూన్‌లైటింగ్ వ్యవహారం బట్టబయలైంది.ఏంటి ఈ మూన్‌లైటింగ్?మూన్‌లైటింగ్ అంటే ఒక ఉద్యోగి తన ప్రధాన ఉద్యోగంతో పాటు, మరొక కంపెనీలో లేదా ఫ్రీలాన్సర్‌గా రెండో ఉద్యోగం చేయడం. ఇది చాలాసార్లు కంపెనీల నిబంధనలకు విరుద్ధంగా ఉంటుంది. ముఖ్యంగా కోవిడ్-19 సమయంలో రిమోట్ వర్క్ పెరగడంతో ఈ మూన్‌లైటింగ్ బాగా చర్చనీయాంశమైంది. అప్పట్లో ఇన్ఫోసిస్, విప్రో వంటి పెద్ద ఐటీ కంపెనీలు తమ ఉద్యోగులకు "రెండు జీవితాలు ఉండకూడదు"అని హెచ్చరించాయి. ఎందుకంటే, ఇలా రెండు చోట్ల పనిచేయడం వల్ల ఉద్యోగి ప్రధాన ఉద్యోగంలో సరిగా పనిచేయలేకపోవడం, ప్రైవసీ సమస్యలు, కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రెస్ట్ వంటివి తలెత్తే అవకాశం



ఉంటుంది.ఆ షాకింగ్ వివరాలు ఇవేఈ కేసులో ఆన్‌గ్రిడ్ తమ జాబ్ హిస్టరీ తనిఖీ ద్వారా ఈ అభ్యర్థిని గుర్తించింది. అతని రికార్డుల్లో ఏకంగా 141 ఉద్యోగాలు చేస్తున్నట్లు గుర్తించారు. అంటే, ఒకేసారి అనేక కంపెనీల్లో పనిచేసినట్లు స్పష్టమవుతోంది. 2018 నుండి 2021 మధ్య, ఈ అభ్యర్థి ఒకేసారి 10 సంస్థల ద్వారా ఉద్యోగంలో రిక్రూట్ అయ్యాడు. ఒక ఉద్యోగం నుంచి మరో ఉద్యోగానికి మారడానికి ఒక్క రోజు కూడా గ్యాప్ లేకుండా చేరారు.2020లో ప్రపంచం మొత్తం ఉద్యోగాల తొలగింపులు, ఆర్థిక అనిశ్చితితో పోరాడుతుండగా ఈ వ్యక్తి స్టార్టప్‌లు, పెద్ద సంస్థలు, మల్టి నేషనల్ కంపెనీలు ఇలా అన్నింటిలోనూ కలిపి 50 కొత్త ఉద్యోగాలు సాధించాడు. ఇది నిజంగా నమ్మశక్యం కాని విషయం.ఎందుకు ఇలా జరుగుతోంది? సంస్థలకు ముప్పు ఏంటి?ఆన్‌గ్రిడ్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ పియూష్ పేష్వానీ మాట్లాడుతూ.. "రిమోట్ వర్క్, ఫ్రీలాన్సింగ్, హైబ్రిడ్ మోడల్స్ కామన్ అవుతున్న ఈ రోజుల్లో, ఉద్యోగాల్లో ఉండే ప్రమాదాలు కూడా కొత్త రూపం సంతరించుకుంటున్నాయి. అందుకే సాంప్రదాయ బ్యాక్‌గ్రౌండ్ చెకింగ్స్ ఇప్పుడు సరిపోవు" అని అన్నారు. ఇలాంటి మూన్‌లైటింగ్ కేసుల వల్ల కంపెనీలకు భారీ నష్టం జరిగే అవకాశం ఉంది. ఉద్యోగికి నిబద్ధత లేకపోవడం, పని తీరు సరిగా లేకపోవడం, కంపెనీ సమాచారం బయటకు వెళ్ళే ప్రమాదం, అలాగే సంస్థ ప్రతిష్టకు భంగం కలిగే అవకాశం కూడా ఉంది. ఈ కేసు భారతదేశంలో ఉద్యోగ నియమాలు, బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ చేయాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది.

# జనసేనకు విశాఖ డిప్యూటీ మేయర్ టీడీపీ నేతలకు ఇష్టం లేదా




**విశాఖ:**విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నికపై వాడివేడి చర్చ జరుగుతోంది. వైసీపీ ఖాతాలో ఉన్న విశాఖ మేయర్ పీఠాన్ని గత నెలలో కూటమి లాగేసుకుంది. మేయరుగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సోదరుడు శ్రీనివాసరావు ఎన్నికైన విషయం తెలిసిందే. డిప్యూటీ మేయర్ పదవిని జనసేనకు కేటాయించాలని అప్పట్లోనే ఒప్పందం కుదరింది. అయితే సోమవారం జరగాల్సిన ఎన్నిక మంగళవారానికి వాయిదా పడింది. దీనికి ప్రధాన కారణం కూటమిలో టీడీపీ నేతల అసంతృప్తిగా ఉండటమేనని అంటున్నారు.విశాఖ డిప్యూటీ మేయరుగా దల్లి గోవిందరావు ఎన్నికయ్యారు. సోమవారమే ఎన్నిక జరగాల్సి వుండగా, కొందరు టీడీపీ నేతల గైర్హాజరుతో ఎన్నికను మంగళ వారానికి వాయిదా వేశారు. దీనికి కారణం డిప్యూటీ మేయర్ పదవిని జనసేనకు కేటాయించడం ఒక కారణమైతే.. ఆ పదవిని వైసీపీ నుంచి జనసేనలో చేరిన మహిళా నేతకు ముందుగా కేటాయించడమేనంటున్నారు. టీడీపీ నేతల అసంతృప్తితో ఆ మహిళ నేత బదులుగా గోవిందరావును ఎంపిక చేశారని అంటున్నారు.విశాఖ కార్పొరేషనులో వాస్తవానికి వైసీపీకే మెజార్టీ ఉండేది. అయితే గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మారిన తర్వాత విశాఖ కార్పొరేషన్ రాజకీయాలు కూడా సమూలంగా మారిపోయాయి. వైసీపీ కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో టీడీపీ, జనసేన తీర్థం పుచ్చుకోవడంతో స్టాండింగ్ కౌన్సిల్ పదవులతోపాటు మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు టీడీపీ కూటమి ఖాతాలో పడ్డాయి. అయితే మేయర్ ఎన్నిక సమయంలో కలిసికట్టుగా ఉన్న కూటమి నేతలు డిప్యూటీ మేయర్ ఎంపిక విషయంలో మాత్రం తీవ్రంగా విభేదించుకున్నట్లు జరుగుతున్న ప్రచారం ఆసక్తి రేపుతోంది.తొలుత డిప్యూటీ మేయర్ పదవిని జనసేనకు, యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలని నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. అయితే అనుకున్న విధంగా జనసేనకు డిప్యూటీ మేయర్ పదవిని కట్టబెట్టినా, యాదవ సామాజికవర్గ నేతను ఎంపిక చేయకపోవడంపై టీడీపీ నుంచి అభ్యంతరం వ్యక్తమైనట్లు చెబుతున్నారు. విశాఖనగరంలో యాదవ సామాజికవర్గం ఓటర్లు ఎక్కువగా ఉన్నందున, ఆ సామాజికవర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలని కూటమి నేతలు భావించారని అంటున్నారు.అయితే జనసేన నాయకత్వం మాత్రం అంటున్నారు.

# హైదరాబాద్ వాసులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్:**గత కొద్ది రోజులుగా భానుడి ప్రతాపంతో అల్లాడిపోయిన రాష్ట్రానికి ఎట్టకేలకు ఉపశమనం లభించనుంది. రాగల మూడు రోజులు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు కూడా వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఉనైరుతి రుతుపవనాలు కేరళ భూభాగంలోకి రాగల 4-5 రోజుల్లో ప్రవేశించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అరేబియా



సముద్రంలో, కర్ణాటక తీరానికి సమీపంలో మే 21 నాటికి ఒక ఉపరితల చక్రవాత ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో మే 22 నాటికి అదే ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడి, క్రమంగా ఉత్తర దిశగా కదులుతూ బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ప్రస్తుతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న దక్షిణ ఆంధ్ర కోస్తా, ఉత్తర తమిళనాడు తీరం సమీపంలో ఒక ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. నిన్న రాయలసీమ మీదుగా ఉత్తర అంతర్గత కర్ణాటక వరకు బలహీనపడింది.

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు కొత్త ప్రాజెక్టులు



**అమరావతి:**ఏపీ రాజధాని అమరావతిలో ఇవాళ సమా వేశమైన రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. వీటిలో పలు భూకేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు ఆమోదాలు, స్పెషల్ టీచర్ పోస్టులకు ఆమోదంతో పాటు మరికొన్ని నిర్ణయాలు కూడా ఉన్నాయి. వీటి వివరాలను మంత్రులు పార్థసారథి, నాదెండ్ల మనోహర్ మీడియాకు వివరించారు. కేబినెట్ ఇవాళ తీసుకున్న నిర్ణయాలు ఇలా ఉన్నాయి.అలాగే ఆంధ్రప్రదేశ్ లెదర్‌ఫుట్వేర్ పాలసీ (4.0)- 2024-30 ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధికి 500 ఎకరాల భూమిని పునరుద్ధరించాలని చేసిన అభ్యర్థనకు మంత్రుల బృందం అంగీకారం తెలుపుతూ చేసిన సిఫారసుల్ని కేబినెట్ ఆమోదించింది. విశాఖ బీచ్ రోడ్లో తాజ్ గేట్ వే పున:అభివృద్ధి కోసం 5-స్టార్ డీలక్స్ హోటల్ కమ్ సర్వీస్ అపార్ట్మెంట్స్ గా మార్చేందుకు వరుణ్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నానికి ప్రోత్సాహకాలకు పెట్టుబడుల బోర్డు ఇచ్చిన ప్రతిపాదనలు ఆమోదించింది.తిరుపతిలో స్టైల్స్ 3-స్టార్, నోవోటెల్ 5-స్టార్ క్లస్టర్ హోటల్ అభివృద్ధి కోసం శ్రవంతి హోటల్స్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు వారికి ప్రోత్సాహకాలు అందిం చడానికి రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ఎస్వీపురం వడమాలపేట వద్ద 5-స్టార్ రిసార్ట అభివృద్ధి కోసం బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ఒడిశాకు భూమి కేటాయింపు, ప్రోత్సాహకాలకు పెట్టుబడుల బోర్డు నిర్ణయానికి ఆమోదం తెలిపారు. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో నితిన్ సాయి కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ 20 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ను ఏర్పాటు చేసిన అభ్యర్థనపై ఇంధన శాఖ చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు.వైఎస్ఆర్ జిల్లాలోని గంగదేవిపల్లి, నల్లబల్లి ప్రాంతాల్లో 260 మెగావాట్ విండ్ సోలార్ హైబ్రిడ్ పవర్ కెపాసిటీని అంప్లస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రూప్ కంపెనీలకు బదిలీ చేయడానికి ఎకోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేసిన అభ్యర్థనపై ఇంధన శాఖ చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు.

## రేషన్ పంపిణీపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం జూన్ నుంచి ఇలా



**అమరావతి:**ఏపీలో రేషన్ పంపిణీ విషయంలో తలెత్తు తున్న ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. గత వైసీపీ సర్కార్ రేషన్ ను నేరుగా ఇంటికే అందించేందుకు వీలుగా ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటు చేసింది. వీటిని కూటమి సర్కార్ రాగానే దాదాపుగా పక్కనబెట్టేసింది. ఇప్పుడు వచ్చే నెల నుంచి రేషన్ పంపిణీ విధానంలో కీలక మార్పులు చేస్తూ ఇవాళ నిర్ణయం తీసుకున్నారు.గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన రేషన్ డెలివరీ వాహనాల వల్ల రేషన్ పంపిణీ సక్రమంగా జరగడం లేదని, అందుకే తిరిగి చౌక దుకాణాల్లో రేషన్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. జూన్ 1 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రతీ రేషన్ వాహనానికీ నెలకు 27 వేలు చెల్లిస్తున్నామని, అయినా రేషన్ పంపిణీపై లబ్దిదారుల్లో అసంతృప్తి ఉందన్నారు. అందుకే తిరిగి చౌకదుకాణాల్లోనే రేషన్ పంపిణీకి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.గతంలో 29 వేల రేషన్ షాపుల ద్వారా పంపిణీ జరిగేదని, కానీ వైసీపీ ప్రభుత్వం కేవలం 9 వేల వాహనాలతో రేషన్ పంపిణీ చేసిందన్నారు. దీని వల్ల ఎదురవుతున్న ఇబ్బందుల పరిష్కారం కోసం తిరిగి రేషన్ షాపుల్లోనే బియ్యం సహా ఇతర వస్తువులు పంపిణీ చేస్తామన్నారు. మరోవైపు 66 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు మాత్రం ఇళ్ల వద్దనే రేషన్ పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో జూన్ 1 నుంచి చౌక దుకాణాలు 15వ తేదీ వరకూ అందుబాటులో ఉంటాయన్నారు. ఆ సమయంలో లబ్దిదారులకు సూచించారు.

## టీడీపీ మినీ మహానాడులో షాకింగ్ ఘటన..



**అనంతపురం:**ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత.. టీడీపీ తొలిసారి మహానాడు నిర్వహించనుంది. ఇందుకోసం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే మహానాడు నిర్వహించడానికి ముందు ప్రతి నియోజకవర్గంలో మినీ మహానాడు నిర్వహిం చడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలోనే ఈరోజు అనంతపురం అర్బన్‌లో జరిగిన టీడీపీ మినీ మహానాడులో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.స్థానిక కమ్మ భవన్‌లో మినీ మహానాడు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నేతృత్వం వహిస్తున్నారు. అయితే ర్టీ కోసం కష్టపడిన తమకు అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే ఎదుటే వెంకటేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. సదరు కార్యకర్తను సాకే వెంకటేష్ గా గుర్తించారు.వెంకటేష్ ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిగా చెబుతున్నారు. ఆర్ఎంపీ డాక్టర్‌గా పని చేస్తూ రాజకీయంగా కూడా టీడీపీలో యాక్టివ్ గా ఉంటారని అంటున్నారు. గత వైసీపీ పాలనలో అనేక సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ..

అర్బన్ నియోజకవర్గంలో తనకు గుర్తింపు లేదన్న భావనతో తీవ్ర నిరాశకు లోనై పురుగుల మందు ఆత్మహత్యాయత్నం చేసినట్టు వాపోతున్నారు. దాంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది.ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి వెంకటేష్‌ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో మహానాడు మధ్యలోనే ఆగిపోయింది. ప్రస్తుతం అతని ఆరోగ్యం స్థిరంగానే ఉందని వైద్యులు వెల్లడించారు.

## నిన్ననే పెళ్లి.. నవ వరుడి జీవితంలో ఊహించని విషాదం



**మహబూబ్‌నగర్ :**ఎవరి దిష్టి తగిలిందో ఏమో తెలీదు కానీ.. వధువు కాళ్ల పారాణి ఆరకముందే పెను విషాదం చోటుచేసుకుంది. పెళ్లి కూతురు కట్టుకున్న కలల సౌధం పేక మేడలా కూలిపోయింది. పెళ్లి జరిగిన మరుసటి రోజే పెళ్లి కుమారుడు చనిపోయాడు. రిసెప్షన్‌కు కొన్ని గంటల ముందు వరుడు విగత జీవిలా మారాడు. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ పెను విషాదానికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. మహబూబ్‌నగర్ జిల్లా, బయ్యారం మండలం, కోడిపుంజుల తండాకు చెందిన25 ఏళ్ల ఇస్లావత్ నరేష్, అదే ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల జాహ్నవికి పెళ్లి నిశ్చయం అయింది.నిన్న ఇద్దరికీ ఘనంగా పెళ్లి జరిగింది. ఈ రోజు రిసెప్షన్‌కు ఏర్పాట్లు జరుగుతూ ఉన్నాయి. మరికొన్ని గంటల్లో రిసెప్షన్ మొదలవ్వనుంది. నరేష్ కరెంట్ మోటార్ ఆన్ చేస్తుండగా.. షాక్‌కు గురయ్యాడు. అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. నరేష్ చనిపోవటం జాహ్నవి తట్టుకోలేకపోయింది. కళ్లు తిరిగి పడిపోయింది. వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు. నరేష్ మరణంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నరేష్ పెళ్లి రిసెప్షన్ రోజే కన్నుమూయటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## విధుల్లో ఉండగా తుపాకీతో కాల్చుకుని జవాన్ ఆత్మహత్య



**వరంగల్ :**వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఆర్మీ జవాన్ సంపంగి నాగరాజు (28) జమ్మూకశ్మీర్‌లో విధులు నిర్వహిస్తూ మూడు రోజుల క్రితం తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాదకర ఘటనను ఆర్మీ అధికారులు గోప్యంగా ఉంచడంతో, నాగరాజు కుటుంబానికి సమాచారం ఆలస్యంగా అందింది. ఈ రోజు (మే 20, 2025) ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు, దీంతో వారు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. నాగరాజు దేశ సేవ కోసం అంకితభావంతో పనిచేసిన యువ జవాన్ కాగా. అధికారులు ఈ ఘటన వివరాలను బహిర్గతం చేయకపోవడంతో, కుటుంబ సభ్యులు సమాచార లోపంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు.స్వగ్రామంలో..సంపంగి నాగరాజు మరణం స్థానిక ప్రజల్లో విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు ఆయనను కోల్పోవడంతో శోకసంద్రంలో మునిగిపోయారు. నాగరాజు తల్లిదండ్రులు, భార్య, బంధువులు దుఃఖిస్తున్నారు.

## ప్రపంచానికి 'మెడికల్ హబ్'గా ఇండియా



**హైదరాబాద్:**ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో వైద్య ఖర్చులు చాలా తక్కువ గా ఉన్నాయని తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇది నిజంగా భారతీయులకు, అలాగే విదేశాల నుంచి వైద్యం కోసం వచ్చే వారికి శుభవార్తే అని చెప్పొచ్చు. ముఖ్యంగా క్లిష్టమైన శస్త్రచికిత్సల విషయంలో కూడా మన దేశం చాలా సరసమైన ధరలకే ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందిస్తోందని నివేదికలు చెబుతున్నాయి. విదేశాలతో పోలిస్తే ఖర్చుల్లో భారీ వ్యత్యాసంఒక హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ (గుండె మార్పిడి) తీసుకుంటే ఇండియాలో దీనికి సుమారు రూ.4.5 లక్షల నుంచి రూ.35 లక్షల వరకు ఖర్చవుతుంది. అమెరికాలో మాత్రం ఏకంగా రూ.1.4 కోట్ల వరకు ఖర్చవుతుందని తేలింది. అంటే, మన దేశంలో గుండె మార్పిడి ఖర్చు అమెరికాతో పోలిస్తే దాదాపు 30 రెట్లు తక్కువ. సింగపూర్, సౌత్ కొరియా వంటి దేశాల్లో కూడా వైద్య ఖర్చులు భారీగానే ఉంటాయి.గుండె బైపాస్ సర్జరీ, హిప్ రీప్లేస్‌మెంట్, యాంజియోప్లాస్టీ, డెంటల్ ఇంప్లాంట్, కిడ్నీ మార్పిడి వంటి అనేక ప్రధాన చికిత్సల విషయంలోనూ ఇదే పరిస్థితి. ఉదాహరణకు, బైపాస్ సర్జరీకి మన దగ్గర రూ. 2.5 లక్షల నుంచి రూ. 4.5 లక్షల వరకు ఖర్చవుతుండగా ఇతర దేశాల్లో దీనికి రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు వెచ్చించాల్సి వస్తుంది.ఎందుకు ఇండియాలో తక్కువ ఖర్చులు?లి తక్కువ ఆపరేషనల్ ఖర్చులు: మన దేశంలో ఆస్పత్రుల నిర్వహణ ఖర్చులు, సిబ్బంది జీతాలు, పరికరాల కొనుగోలు ఖర్చులు ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే తక్కువగా ఉంటాయి.అధిక సంఖ్యలో వైద్య నిపుణులు: ఇండియాలో అర్హత కలిగిన వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉన్నారు. దీనివల్ల కార్మికుల కొరత ఉండదు. వేతనాలు కూడా ఇతర దేశాలతో పోలిస్తే తక్కువగా ఉంటాయి.

ప్రభుత్వ ప్రోత్సాహం, పోటీతత్వం: ప్రభుత్వ ఆస్పత్రులు తక్కువ ఖర్చుతో సేవలు అందిస్తూ, ప్రైవేట్ ఆస్పత్రులపై ధరల విషయంలో ఒక పోటీని సృష్టిస్తాయి. అలాగే, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం వివిధ చర్యలు చేపడుతోంది.

## స్టాక్ మార్కెట్లకు భారీ నష్టాలు 800 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్




**అమెరికా:**విదేశీ మదుపర్ల అమ్మకాలకు దిగడం, అమెరికా-భారత్ ట్రేడ్ డీల్‌లో అనిశ్చితి, ఆటో సెక్టార్‌లో అమ్మకాలు దేశీయ సూచీ లపై నెగిటివ్ ప్రభావం చూపించాయి. దీంతో స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చవిచూశాయి. అలాగే గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగుతున్నారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా రెండో రోజు కూడా నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మళ్లీ 24, 700 వేల దిగువకు వచ్చింది. సోమవారం ముగింపు (82, 059)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. ఉదయం 82, 250 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరిన సెన్సెక్స్ అక్కడితో పోల్చుకుంటే ఏకంగా 1000 పాయింట్లకు పైగా కోల్పోయి 81,153 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. చివరకు 872 పాయింట్ల నష్టంతో 81,186 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 261 పాయింట్ల నష్టంతో 24, 683 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో డీఎల్ఎఫ్, కోల్ ఇండియా, నైకా, ఓఎన్‌జీసీ షేర్లు లాభాల్లో ముగిశాయి. టీటాగర్, ఎన్‌బీసీసీ, హెచ్ఎఫ్‌సీఎల్, ఎటర్నల్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 922 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 543 పాయింట్ల నష్టాన్ని మూటగట్టుకుంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.64గా ఉంది.

## భారత్, అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చలు..



**అమెరికా:**మొదటి దశ వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించడంపై భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ వాషింగ్టన్‌లో నేడు (మంగళవారం) సమావేశమయ్యారు. ఈ విషయాన్ని పీయూష్ గోయల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ చిత్రాన్ని పోస్ట్ చేసి తెలిపారు. ఫస్ట్ ఫేజ్ చర్చలు పూర్తి చేసే దిశగా మంచి చర్చలు జరిగాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య మొదటి దశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలను వేగవంతం చేయడానికి చర్చలు జరిపారు. ఈ ఒప్పందం ద్వారా భారతదేశం, అమెరికా తమ ఆర్థిక సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి.ఈ ఒప్పందం మొదటి దశను ఈ సంవత్సరం సెప్టెంబర్-అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని రెండు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ చర్చల్లో మార్కెట్ యాక్సెస్, రూల్స్ ఆఫ్ ఒరిజినల్, నాన్-టారిఫ్ బారియర్స్ వంటి అనేక అంశాలు ఉన్నాయి. అమెరికా.. భారతదేశంలో తమ వస్తువులు ఎదుర్కొంటున్న కొన్ని సుంకేతర అడ్డంకులపై ఆందోళన వ్యక్తం చేసింది. అదే సమయంలో, భారతదేశం తమ శ్రమాధార రంగాలైన టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, లెదర్ గూడ్స్, గార్మెంట్స్, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, రసాయనాలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటి ఉత్పత్తులకు సుంకాల సడలింపులను కోరుతోంది.మరోవైపు, అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రోకెమికల్ ఉత్పత్తులు, డైరీ, వ్యవసాయ ఉత్పత్తులైన ఆపిల్స్, ట్రీ నట్స్ వంటి రంగాలలో సుంకాల సడలింపులను కోరుతోంది. ఈ ఒప్పందం ద్వారా రెండు దేశాలు తమ వాణిజ్య లోటును తగ్గించుకోవడానికి, పరస్పర లాభాలను సాధించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ చర్చలు 90 రోజుల సుంకాల విరామ సమయంలో జరుగుతున్నాయి. ఇది జులై 9 వరకు మాత్రమే అమలులో ఉంటుంది. ఏప్రిల్ 2న అమెరికా భారతదేశంపై విధించిన అదనపు 26 శాతం సుంకాలను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నిర్ణయం రెండు దేశాల మధ్య విస్తరిస్తున్న వాణిజ్య లోటును తగ్గించడానికి ఒక అవకాశంగా చెప్పవచ్చు. అయితే, రెండు దేశాలపై 10 శాతం బేస్‌లైన్ సుంకం యథాతథంగా కొనసాగుతుంది.

## భారత్‌లో తైవాన్ సంస్థ 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు



**హైదరాబాద్:**భారత్‌లో ఐఫోన్ తయారీ కార్యకలాపాలను విస్తరించేందుకు తైవాన్‌కు చెందిన హాన్ హాయ్ ప్రెసిషన్ ఇండస్ట్రీ సంస్థ నిర్ణయించింది. ఈ మేరకు భారత్‌లోని యూనిట్‌ను విస్తరించేందుకు 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు నిర్ణ యించి ంది. ఈ మేరకు సమర్పించిన సమాచా రంలో కంపెనీ ఈ విషయాలను వెల్లడించింది. సింగపూర్‌లోని తన అనుబంధ సంస్థ ద్వారా హాన్ హాయ్ భారత్‌లో ఈ పెట్టుబడులను పెట్టనున్నట్లు తెలుస్తోంది.ఐఫోన్ తయారీ కార్యకలాపాలను చైనా నుంచి ఇతర దేశాలకు మళ్లించాలని యాపిల్ సంస్థ నిర్ణయించిన నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ వార్తలపై సంస్థ ఇంకా స్పందించాల్సి ఉంది. హాన్ హాయ్ సంస్థకు దక్షిణాదిలో ఓ ఐఫోన్ తయారీ యూనిట్ ఉంది. ప్రస్తుతం యాపిల్‌కు హాన్ హాయ్ సంస్థ ప్రధాన ఐఫోన్ తయారీదారుగా ఉన్న విషయం తెలిసిందే.అమెరికాలో విక్రయించే ఐఫోన్లను భారత్‌లో తయారు చేయాలని యాపిల్ సంస్థ ఇటీవల నిర్ణయించింది. ఈ నిర్ణయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని మార్చుకోవాలని తాను యాపిల్ సంస్థ సీఈఓ టిమ్ కుక్‌ను కోరినట్లు కూడా తెలిపారు.ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో సుంకాల బెడద, భౌగోళిక రాజకీయ ప్రభావం నుంచి తప్పించుకునేందుకు అనేక సంస్థలు త్వరగా భారత్‌లో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యాపిల్ తన ఐఫోన్లను చైనాలో ఉత్పత్తి చేస్తుంటుంది. అమెరికాలో యాపిల్‌కు ఐఫోన్ తయారీ యూనిట్స్ లేవు. అయితే, అమెరికాలో మరిన్ని నియామకాలు చేపడతామని, రాబోయే 4 ఏళ్లల్లో స్థానికంగా 500 బిలియన్ డాలర్లు వెచ్చిస్తామని సంస్థ ప్రకటించింది.

## అందాల భామల వెనుక సొల్లు కార్చుకుంటూ తిరుగుతున్న కాంగ్రెస్ మంత్రులు

**హైదరాబాద్:**రాష్ట్ర కాంగ్రెస్ మంత్రులంతా అందాల భామల వెనుక "సొల్లు కార్చుకుంటూ" తిరుగుతున్నారని, భామల కోసం కోట్లల్లో ఖర్చుపెట్టడం "సొల్లు కార్చుకోవడానికా" అని తీవ్ర పదజాలంతో ప్రశ్నించారు సీపీఐ నారాయణ. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ కార్యదర్శి సాంబశివరావుతో కలిసి విలేకరులతో మాట్లాడిన నారాయణ, హైదరాబాద్ నగరం అందాల భామల చుట్టే తిరుగుతోందని వ్యాఖ్యానించారు.మోడీపై నారాయణ సంచలన ఆరోపణలు:దేశ ప్రధాని మోడీలా వ్యవహరించడం లేదని నారాయణ విమర్శించారు. దేశానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ డీ ఫ్యాక్టో ప్రధానిగా, మోడీ డీ ఆక్టివ్ ప్రధానిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మోడీ డీయాక్టివ్ ప్రధానిగా ఉండటం దురదృష్టకరమని, దేశానికి ప్రధాని మోడీయా లేక ట్రంప్ అని ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు.అమెరికా విధానాలు, పన్నులపై విమర్శలు: తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను విదేశాలకు పంపిస్తే, వారు పంపించే డబ్బుపైనా 5 శాతం పన్ను పేరుతో అమెరికా దోచుకుం టుందని నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది భారతదేశానికి అపార నష్టమని, దీనిని ప్రధాని మోడీ ఎందుకు



ఖండించడం లేదని ప్రశ్నించారు. ట్రంప్ యుద్ధం ఆపమంటే ఆపుతారని, కానీ అమెరికా ఆడుతున్న దోపిడి పైశాచికత్వాన్ని ఎందుకు అడ్డుకోలేకపోతున్నారని నిలదీశారు. యూఎస్?లోని ఇండియన్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సమ్మె చేస్తే అమెరికన్ ప్రభుత్వం కచ్చితంగా పడిపోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదంపై రాజకీయాలు:టెర్రరిస్టులను అడ్డంపెట్టుకొని మోడీ సొంత రాజకీయాలు చేస్తున్నారని నారాయణ విమర్శించారు. టెర్రరిస్టులకు వ్యతిరేకంగా దేశం మొత్తం మద్దతు తెలిపితే.. మోడీ మాత్రం ట్రంప్‌కు జై కొట్టి, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారన్నారు.బీజేపీ ఏకపక్ష వైఖరిపై ధ్వజం:పహల్గాం టెర్రర్ ఎటాక్, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రపంచ దేశాలకు వివరించేందుకు బీజేపీ ఎంపిక చేసిన దౌత్య బృందాలను పార్టీలకు సంబంధం లేకుండా ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. దేశంలో ప్రజాస్వామ్యం లేదని, కనీసం పార్టీలకు రాజకీయ ప్రజాస్వామ్యం కూడా ఉండొద్దా అని నిలదీశారు. బీజేపీ ఏకపక్ష వైఖరిని నిరసిస్తూ టీఎంసీ ఎంపీలు వెళ్లరని మమతా బెనర్జీ తేల్చి చెప్పారని, కాంగ్రెస్ కూడా అలాగే ప్రకటన చేయాలని కోరారు.సైనికులపై అనుచిత వ్యాఖ్యలు – కేంద్రం నిర్లక్ష్యం:దేశ రక్షణ కోసం అన్ని పార్టీలు మోడీకి మద్దతు ఇచ్చాయని, ఇలాంటి సమయంలో దేశాన్ని కాపాల్సింది పోయి మోడీ సొంత రాజకీయాలు చేస్తున్నారని నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. పహల్గాం ఘటనకు రెండు రోజుల ముందే తుపాకులు పట్టుకుని తిరుగుతున్నారని అక్కడ చిరు వ్యాపారాలు చేసుకునే వాళ్ళు చెప్పినా, ఈ విషయం కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు తెలియదని ప్రశ్నించారు. సైనికుల మీద బీజేపీ మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేసినా డిమాండ్ చేశారు.


## ఈసీకి చేరిన తిరువూరు స్టోరీ.. రెండో రోజూ తీవ్ర ఉద్రిక్తత



**తిరువూరు :**తిరువూరు నగర పంచాయతీ ఎన్నికలు మరోసారి వాయిదా పడ్డాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ జి.కస్తూరిబాయి రాజీనామాతో ఈ నెల 19న ఎన్నిక నిర్వహించేందుకు ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే 19 సోమవారం కోరం లేకపోవడంతో మంగళవారానికి ఎన్నికను వాయిదా వేశారు. ఈ రోజు కూడా కోరం లేకపోవడంతో ఎన్నికను వాయిదా వేస్తూ ఎన్నికల అధికారి, ఆర్డీవో మాధురి నిర్ణయం తీసుకున్నారు. ఉప ఎన్నిక నేపథ్యంలో రెండు రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలను వివరిస్తూ ఈసీకి లేఖ రాస్తామని ఆమె తెలియజేశారు. ఇక తిరువూరులో అధికార పార్టీ అరాచకంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ వైసీపీ నేతలు ఈసీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు.ఎన్టీఆర్ జిల్లా తిరువూరు రాజకీయం వేడిపుట్టిస్తోంది. మున్సిపల్ చైర్‌పర్సన్ కస్తూరిబాయి రాజీనామాతో కొత్తవారిని ఎన్నుకునేందుకు కౌన్సిల్ సమావేశం కావాల్సివుంది. ఇంకా ఏడాది కూడా లేని చైర్మన్ పదవిని దక్కించుకోవాలని అధికార పార్టీ రంగంలోకి దిగడంతో ఎన్నిక రసవత్తరంగా మారింది. ఈ నగర పంచాయతీలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుతోపాటు 21 మందికి ఓటు హక్కు ఉంది. వీరిలో 11 మంది హాజరైతే ఎన్నిక నిర్వహణకు కోరం సరిపోతుంది. అయితే సోమవారం ఏడుగురు, మంగళవారం 8 మంది మాత్రమే హాజరయ్యారు.తిరువూరు మున్సిపాలిటీలో వైసీపీకి మొత్తం 17 మంది కౌన్సిలర్లు ఉండగా, వీరిలో కొందరు టీడీపీతో చేతులు కలిపారని ప్రచారం ఉంది. ఎంతమంది టీడీపీకి మద్దతు చెప్పారనే విషయంలో క్లారిటీ లేకపోవడంతో ఎన్నిక ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం నలుగురు కౌన్సిలర్లు మాత్రమే టీడీపీకి బహిరంగ మద్దతు తెలియజేస్తున్నారు. టీడీపీ కౌన్సిలర్లు ముగ్గురు, కొత్తగా చేరిన నలుగురు, ఎమ్మెల్యే ఓటుతో కలిపి టీడీపీకి 8 ఓట్లు ఉన్నట్లు చెబుతున్నారు. అయితే చైర్మన్ ఎన్నికకు మరో ముగ్గురు కౌనిలర్లు అవసరం ఉంది. దీంతో తమ కౌన్సిలర్లు చేజారిపోకుండా వైసీపీ నేతలు కౌన్సిలర్లను క్యాంపునకు తరలించారు.తమ పార్టీకి మద్దతు తెలిపిన ఓ మహిళా కౌన్సిలర్ ను వైసీపీ నేతలు కిడ్నాప్ చేశారని ఎమ్మెల్యే కొలికపూడి ఆరోపిస్తుండగా, టీడీపీ అక్రమంగా గెలవాలని చూస్తోందని వైసీపీ ఆరోపిస్తోంది. తమ కౌన్సిలర్లకు రక్షణ కల్పించాలని కోరుతూ మంగళవారం ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించింది. తమ కౌన్సిలర్లు ఒక్కొక్కరికి ఒక్కో గన్ మన్ ను కేటాయించాలని కోరుతూ వైసీపీ ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, వరుదు కల్యాణి, పండుల రవీంద్రనాథ్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఈసీని కలిశారు. 11 గంటలకు ఎన్నిక నిర్వహిం చాల్సివుండగా, టీడీపీ నేతలు – పోలీసులు చేతులు కలిపి వైసీపీ కౌన్సిలర్లను పార్టీ నేతలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పోలీసులు కూడా టీడీపీ కార్యకర్తలు మాదిరిగానే వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దౌర్జన్యంతో చైర్మన్ పదవిని దక్కించుకోవాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. కాగా, తిరువూరులో ఎన్నిక నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కోరారు.


## మూడేళ్ల క్రితం మరణాలపై తాజాగా విచారణ వైసీపీ నేతలకు మరో చిక్కు

**అమరావతి:**ఏపీలో కూటమి ప్రభుత్వం రోజుకొక కేసును తెరపైకి తెస్తోంది. ఒక వైపు లిక్కర్ స్కాంలో దర్యాప్తు జరుపుతూ వైసీపీకి చెందిన కీలక నేతలను టార్గెట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుండగా, మరోవైపు మూడేళ్ల క్రితం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో సంభవించిన మరణాలపై తాజాగా విచారణ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2022లో కల్తీ సారా తాగడంతో జంగారెడ్డిగూడెంలో 20 మంది మరణించారని అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే, అప్పటి ప్రభుత్వం ఆ ప్రచారాన్ని కొట్టివేయడమే కాకుండా, అవన్నీ సహజ మరణాలేనని కేసు లేకుండా చేసింది. ఈ వ్యవహారంలో కొందరు వైసీపీ నేతల పాత్ర ఉందని అనుమానిస్తున్న ప్రభుత్వ పెద్దలు నాటి ఘటనపై విచారణ జరపాలని నిర్ణయించారు.2022లో జంగారెడ్డిగూ డెంలో సంభవించిన మరణాలపై దర్యాప్తు జరిపేందుకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ ఘటనలో అప్పట్లో సుమారు 20 మంది మరణించారని ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వం ఈ మరణాలను ధ్రువీకరించకుండా పక్కదారి పట్టించే ప్రయత్నం చేసిందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. అవి సహజ మరణాలంటూ బుకాయించిందని టీడీపీ నేతలు ఇప్పటికీ



చెబుతున్నారు. అవి కచ్చితంగా కల్తీ సారా మరణాలేనని అప్పట్లో ప్రతిపక్ష నేత హోదాలో చంద్రబాబు ప్రకటించారు. దీంతో అప్పుడు ఏం జరిగిందో నిగ్గు తేల్చాలని తాజాగా ప్రభుత్వం నిర్ణయించింది. డీజీపీ హరీశ్ కుమారు దీనిపై ఓ నివేదిక సిద్ధం చేసి సీఎం చంద్రబాబుకు సమర్పించారు.డీజీపీ నివేదిక ఆధారంగా తాడేపల్లిగూడెం ఘటనపై విచారణకు ప్రత్యేక బృందాన్ని నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆధ్వర్యంలో పనిచేసే ఈ టాస్క్ ఫోర్సులో ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కేవీఎన్ ప్రభుకుమార్, రంగరాయ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు సభ్యులుగా ఉంటారు. ఈ మరణాలపై అప్పట్లో 4 కేసులు నమోదయ్యాయి. ఈ ఘటన వెనుక కొందరు వైసీపీ నేతలు ఉన్నారని ప్రచారం జరిగింది. ఆ కారణంగానే అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని చెప్పుకున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అప్పటి కుట్రను నిగ్గుతేల్చాలని నిర్ణయించడంతో ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు టెన్షన్ పడుతున్నట్లు చెబుతున్నారు.2022 మార్చి నెలలో జంగారెడ్డిగూడెం సమీపంలో సుమారు 20 మంది మరణించారు. అంతా ఆ నెల 7వ తేదీ నుంచి 16వ తేదీ మధ్యే ప్రాణాలు విడిచారు వాంతులు, కడుపునొప్పి, నాడి పడిపోవడం, నిస్సత్తువ వంటి ఒకే రకమైన లక్షణాలతో 20 మంది మరణించడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. కొందరు ఆస్పత్రికి వెళ్లేలోగా మరణించగా, కొందరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. అందరూ కల్తీ మద్యం తాగడం వల్లే మరణించారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. దీనిపై పోలసులకు ఫిర్యాదులు చేశారు. అయితే అప్పటి ప్రభుత్వం మాత్రం ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకుంది. విచారణకు ఆదేశించడం గానీ, జిల్లా యంత్రాంగం నుంచి నిర్వహించింది.

## లిక్కర్ స్కాంలో బిగ్ అప్డేట్ ఒకేసారి కోర్టుకు వచ్చిన ఏడుగురు కీలక నిందితులు



**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాంలో ఏడుగురు నిందితులను పోలీసులు మంగళవారం కోర్టులో ప్రవేశపెట్టారు. నిందితుల రిమాండ్ గడువు తీరిపోవడంతో ఈ రోజు కోర్టులో తిరిగి హాజరుపరిచారు. నిందితులు ఒక్కొక్కరిని ఒక్కో సమయంలో అరెస్టు చేయడంతో రిమాండ్ గడువు ఇప్పటివరకు వేర్వేరు తేదీలు ఉండేది. అయితే నిందితులు అందరినీ ఒకేసారి హాజరుపరచాలని కోర్టు ఆదేశించడంతో అరెస్టు చేసిన ఏడుగురిని ఒకేసారి కోర్టుకు తీసుకువచ్చారు.లిక్కర్ స్కాంలో అరెస్టు అయిన ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డితోపాటు ఇతర నిందితులు అందరికీ రిమాండ్ పొడిగిస్తూ ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. నిందితులకు జూన్ 3వ తేదీ వరకు రిమాండ్ విధించింది. కేసులో నిందితులైన కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణక్య, పైలా దిలీప్, బాలాజీ గోవిందప్ప, క్రిష్ణ మోహన్ రెడ్డి, ధనుంజయరెడ్డిలను పోలీసులు ఏసీబీ కోర్టుకు తీసుకువచ్చారు. అయితే కేసు దర్యాప్తులో పురోగతి తమకు తెలియజేయడం లేదని నిందితుల తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు.దీనిపై స్పందించిన న్యాయస్థానం.. కేసు దర్యాప్తు వివరాలను కోర్టుకు తెలియజేయాలని ఆదేశించింది. రిమాండ్ పొడిగింపుతోపాటు దర్యాప్తు పురోగతిని లిఖితపూర్వకంగా సమర్పించాలని దర్యాప్తు అధికారికి సూచించింది. కాగా,

తమ కుటుంబ సభ్యులతో మాట్లాడే అవకాశం కల్పించాలని నిందితులు కోరగా, మానవతా కోణంలో ఒక్కొక్కరికి 30 నిమిషాలు చొప్పున కేటాయించింది. కుటుంబ సభ్యులతో తప్ప ఇతరులతో మాట్లాడకూడదని స్పష్టం చేసింది. మరోవైపు కీలక నిందితులుగా భావిస్తున్న రిటైర్డ్ ఐఏ ఎస్ అధికారి ధనుంజయరెడ్డి, క్రిష్ణమోహనరెడ్డిలను వారం పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ మెమో దాఖలు చేసింది. దీనిపై రేపు విచారించే అవకాశం ఉందని న్యాయవర్గాలు చెబుతున్నాయి.

## ట్రంప్ 'గోల్డ్ కార్డ్'కు షాక్ పన్నుల్లేవ్ నేరాల్లేవ్ మిడిల్ ఈస్ట్‌కు క్యూ కడుతున్న కోటీశ్వరులు

**అమెరికా:**ప్రపంచంలోని కుబేరులకు మిడిల్ ఈస్ట్ ఇప్పుడు హాట్ ఫేవరెట్ డెస్టినేషన్‌గా మారుతోంది. ఒకప్పుడు సంపన్నులు అమెరికా, యూరప్ వంటి దేశాల వైపు చూసేవారు. కానీ ఇప్పుడు సీన్ మొత్తం మారిపోయింది. పన్నులు దాదాపు లేకపోవడం, అత్యాధునికమైన సౌకర్యాలు, తక్కువ నేరాలు వంటి కారణాలతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోటీశ్వరులు మిడిల్ ఈస్ట్‌ను తమ సెకండ్ హోమ్‌గా సెలక్ట్ చేసుకునంటున్నారు. ఒక్క 2024లోనే యూఏఈ ఏకంగా 7,200 మంది కొత్త మిలియనీర్‌లను ఆహ్వానించింది. దీంతో అక్కడ నివసిస్తున్న సంపన్నుల సంఖ్య 1,34,000కు చేరింది. ఇక దుబాయ్ అయితే రికార్డు స్థాయిలో 2024లో 10 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన 435 లగ్జరీ ప్రాపర్టీ అమ్మకాలను నమోదు చేసింది. 2025 మొదటి మూడు నెలల్లోనే మరో 111 అమ్మకాలు జరిగాయి.



వివిధ దేశాలకు చెందిన సంపన్నులు మిడిల్ ఈస్ట్‌ను తమ సెకండ్ హోమ్ గా ఎంచుకోవడానికి ప్రధాన కారణం అక్కడ దాదాపు పన్నులు లేకపోవడం. అలాగే, అక్కడ ఉన్న అత్యాధునికమైన మౌలిక సదుపాయాలు, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం, చాలా తక్కువ నేరాలు ఉండటం వారిని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. యూఏఈ, ముఖ్యంగా దుబాయ్ మొదటి ఆప్షన్ గా కొనసాగుతుండగా, సౌదీ అరేబియా కూడా ఇప్పుడు సంపన్నుల దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా ముస్లిం సంపన్నులు తమ మతపరమైన ప్రదేశాలకు దగ్గరగా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఖతార్, బహ్రెయిన్, ఒమన్ వంటి దేశాలు కూడా ఇదే బాటలో దూసుకుపోతున్నాయి.

యూఏఈ లగ్జరీ రెసిడెన్షియల్ సెక్టార్‌లో పెట్టుబడులు 2024లో ఏకంగా 76శాతం పెరిగి 4.4 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. రాబోయే రెండు దశాబ్దాల్లో ప్రపంచవ్యాప్తంగా 84 ట్రిలియన్ డాలర్ల సంపద వారసత్వంగా బదిలీ అయ్యే అవకాశం ఉండటంతో, ఈ ప్రాంతంలో ఫ్యామిలీ ఆఫీస్‌ల సంఖ్య కూడా భారీగా పెరుగుతోంది. గల్ఫ్ దేశాలు అందిస్తున్న గోల్డెన్ వీసాలు, అలాంటి ఇతర ప్రోత్సాహకాలు ఈ ట్రెండ్‌ను మరింత పెంచుతున్నాయి. దీంతో మిడిల్ ఈస్ట్ సంపన్నుల కోసం ఒక గ్లోబల్ హబ్‌గా మారుతోంది. ఇక్కడ వారు దీర్ఘకాలిక నివాసం, అత్యు త్తమ పెట్టుబడి అవకాశాలను పొందుతున్నారు .ఒక వేళ డొనాల్డ్ ట్రంప్ అమెరికా కోసం ప్రతిపాదించిన 'గోల్డ్ కార్డ్' ప్రోగ్రామ్‌కు నిజమైన పోటీ ఎదురైతే, అది ఖచ్చితంగా మిడిల్ ఈస్ట్ నుండే వస్తుంది. అమెరికన్ గోల్డెన్ వీసా కోసం దాదాపు 5 మిలియన్ డాలర్లు ఖర్చు చేయాల్సి ఉండగా, మిడిల్ ఈస్ట్ దేశాలు సంపన్నులకు అందిస్తున్న ఆకర్షణీయమైన ఆఫర్లతో అది పోటీ పడాల్సి ఉంటుంది.

# కొత్త నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేసి పాత 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

**- కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త వేదిక నేతల డిమాండ్**
**కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల భారీ ధర్నా**




**హైదరాబాద్ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దుర్మార్గపు కొత్త నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేసి పాత 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త వేదిక, సంయుక్త కిసాన్ మోర్చా నేతలు ఎస్. బాలరాజ్ (ఏఐటీయూసీ) పాలడుగు భాస్కర్ (సిఐటియు), కె. సూర్యం (టియుసిఐ), ఏం. శ్రీనివాస్ (ఐ.ఎఫ్.టి.యు) , ఆర్.డి. చంద్ర శేఖర్ (ఐ.ఎన్.టి.యు.సి), పశ్య పద్మ (తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం), టి. సాగర్ (తెలంగాణ రైతు సంఘం) లు డిమాండ్ చేసారు. నాలుగు కార్మిక కోడ్‌లు, స్థిర-కాలిక ఉపాధి చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పని ప్రదేశంలో సమానత్వం మరియు భద్రతను కల్పించాలని, రైతు వ్యతేరేక చట్టాలను రద్దు చేసి పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్, విద్యానగర్, కేంద్ర రీజినల్ లేబర్ కమీషనర్ కార్యాలయం వద్ద మంగళవారం కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త వేదిక, సంయుక్త కిసాన్ మోర్చా లు వేలాదిమంది కార్మికులు, రైతులతో భారీ ధర్నా నిర్వహించారు. ప్లకార్డులు, జండాలు చేతబూని నాలుగు కార్మిక కోడ్‌లు, రైతువ్యతేరేక చట్టాలను రద్దు చేయాలనీ,పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని పెద్దఎత్తున వారు పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్భంగా తమ డిమాండ్లతో కేంద్ర రీజినల్ లేబర్ కమీషనర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్. బాలరాజ్ మాట్లాడుతూ పాత 29 కార్మిక చట్టాలలో ట్రేడ్ యూనియన్ చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, వృత్తి భద్రత మరియు ఆరోగ్యంపై చట్టం, కాంట్రాక్ట్ కార్మిక చట్టం, అంతర్రాష్ట్ర వలస కార్మిక చట్టం, సమాన వేతన చట్టం, ప్రసూతి ప్రయోజన చట్టం మొదలైనవి ఉన్నాయని,వీటిని నియంతృత్వ మోదీ ప్రభుత్వం రద్దు చేసి,బదులుగా కొత్తగా 4 కోడ్లను తీసుకొచ్చిందని, కార్మికు ల ప్రయోజనాలకు విరుద్ధమైన ఈ 4 కోడ్లను వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు. పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కార్మిక సంక్షేమనికి అడ్డంకిగా ఉన్న 4 కోడ్లను రద్దు చేసి, వ్యవస్థీకృత కార్మికులకు నెలవారీ కనీస వేతనం రూ. 26,000/- నిర్ణయించి అమలు చేయాలనీ కోరారు.కె. సూర్యం మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ఫాసిస్ట్ ప్రభుత్వంగా మరి కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపిం చారు.ఏం. శ్రీనివాస్ మాట్లాడుతూ 4 లేబర్ కోడ్లు రద్దుచేయడం తోపాటు కార్మికుల హక్కులకు చట్టబద్ధమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు.ఆర్.డి. చంద్ర శేఖర్ మాట్లాడు తూ గతంలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు దేశ వ్యాప్తంగా కార్మికుల సంక్షేమం కోసం 29 కార్మిక చట్టాలను తీసుకవచ్చి అమలుచేసిందని గుర్తు చేసారు.పశ్య పద్మ మాట్లాడుతూ కార్మికులు, రైతులు మరియు ప్రజలను ప్రభావితం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు చేపట్టాలని కోరారు.2022 నాటికి కనీస మద్దతు ధర చట్టపరమైన హామీ, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, కానీ ఏ హామీలు అమలు చేయకుండా రైతులకు ద్రోహం చేసిందని ఆరోపించారు. టి. సాగర్ మాట్లాడుతూ డాక్టర్.ఎం.ఎస్. స్వామి నాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం అన్ని వ్యవసాయ ఉత్పత్తుల కు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పించాలని కేంద్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేసారు.ఈ ధర్నాలో ఏఐటీయూసీ నేతలు పి ప్రేమపావని, ఎం నరసింహ, బీ వెంకటేశం, కమతం యాదగిరి, బొడ్డుపల్లి కిషన్, ఎం ప్రవీణ్ కుమార్, సిఐటియు నేతలు జే వెంకటేష్, కుమార స్వామి, ఈశ్వర్ రావు, టియుసిఐ నేతలు ఎస్ఎల్ పద్మ, లింగం గౌడ్, శ్రీనివాస్, ఐఎఫ్‌టియు నేతలు జి అనురాధ, ఐఎన్‌టియుసి నేతలు విజయ్ కుమార్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్‌గా మారుతి యాదవ్



**లాల్ దర్వాజా :** తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి దేవాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన దేవాలయ సర్వసభ్య సమావేశంలో మాజీ చైర్మన్లు, కమిటీ సభ్యులు మారుతి యాదవ్‌ను చైర్మన్‌గా ఎన్నుకున్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మారుతి యాదవ్ ఆలయ సేవలు అందిస్తున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ లు జి.కాశీనాథ్ గౌడ్, సి. బంగ్లా రాజు యాదవ్, కె .విష్ణు గౌడ్, కె .వెంకటేష్, బి. బల్వంత్ యాదవ్, ఏ. మాణిక్ ప్రభు గౌడ్, సి. వెంకటేష్, సి. రాజ్ కుమార్ యాదవ్, సి. రాజేందర్ యాదవ్, తిరుపతి నర్సింగ్ రావు, సిరా రాజ్ కుమార్, కన్వీనర్ జి అరవింద్ గౌడ్, కోశాధికారి పోసాని, సతీష్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుని పితృవియోగం

**మండలాధ్యక్షుడి పరామర్శ**



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, నిదానపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొండ శేఖర్ గౌడ్ తండ్రి కీర్తిశేషులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండ రామయ్య గౌడ్ సోమవారం మరణించారు. ఆయన పార్థివ దేహానికి రామన్నపేట మండలాధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్ గౌడ్,నాయకులు మండది రవీందర్ రెడ్డి, గురి జాల అంజిరెడ్డి, వనం చంద్రశేఖర్, మాజీ సర్పంచు లు అమరేందర్,బుచ్చి బాబు, పట్టణ అధ్యక్షులు జమీరోద్దీన్, అమరేందర్, బత్తుల నవీన్, వంగాల శ్రీను, యాదగిరి, గ్రామ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలోని అంకుసాపూర్ గ్రామంలో కేటీఆర్ సేన ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. స్వర్దేదియనం నయనం ప్రధానం అని చెప్పు 2018 ఆగస్టు 15 వ తేదీన మెదక్ జిల్లా మల్కాపూర్ గ్రామంలో కేసీఆర్ కంటి వెలుగు ఏర్పాటు చేసుకుని సేవలు అందించినది, 2019 ఆగస్టు 13 వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రదాత మాజీ మంత్రి వర్యులు ప్రస్తుత శాసన సభా సభ్యులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవనియులు కేటీఆర్ సిరిసిల్ల నడి ఒడ్డున ఎల్వీ ప్రసాద్ కంటి దవాఖానకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కంటి వెలుగుతో లక్షల కోట్లాది ప్రజలు ఎంతో లబ్ది పొందారని తెలిపారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీ గుల్జార్ హౌస్ లో అగ్నిప్రమాదం లో మృతి చెందిన వారికి సంతాపం తెలిపారు. ముమ్మాటికి ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం తో జరిగిన ఘటన అని విచారం వ్యక్తం చేశారు.కేటీఆర్ సేన మునుముందు కూడా ప్రజల కోసమై మంచి కార్యక్రమా లు చేపడుతూ ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల ఉపాధ్యక్షులు 1.మామిదాల విజయ్,2. రేగుల రాజు ప్రధాన కార్యదర్శి తౌటి శివ, ఇంచార్జీ మామిడాల ఉమా శంకర్,గ్రామ శాఖ నాయకులు బాలసాని వెంకటేష్, బోనుగని మహిపాల్,బొట్ల అజయ్,బాలసాని ప్రవీణ్,మణి,సీనియర్ నాయకులు అడ్డగట్ల భాస్కర్,కురుమ రాజన్న,సవనపెల్లి బాలన్న,మ్యాధరవేణి శ్రీనివాస్,యంగ్ డైనమిక్ రేగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముగిసిన సమ్మర్ క్యాంప్



**కేసముద్రం :** తెలంగాణ విద్యాశాఖ ఆదేశా నుసారం ఈనెల 6 నుంచి 20 వరకు 15 రోజుల పాటు వేసవి సెలవులలో 15 సం.ల లోపు బాల బాలికలకు 'సమ్మర్ క్యాంప్' జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేసముద్రం విలేజ్‌లో నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య తెలిపారు.ఈ క్యాంపులో బాలబాలికలకు క్రీడలలో నైపుణ్యాలను, బొమ్మలు గీయడం, బొమ్మల్ని తయారుచేయడం,కుట్టు,అల్లికలు మొదలగు అంశాల్లో మెలకువల్ని నేర్పించారుఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపు వల్ల మాకు వేసవి సెలవులు సద్వినియోగం అయ్యాయని, అలాగే మేము ఎన్నో విషయాల్ని ఉపాధ్యాయుల ద్వారా నేర్చుకున్నామని, ప్రతి సంవత్సరం ఇలాగే నిర్వహిస్తే బాగుంటుందన్నారు. సమ్మర్ క్యాంపులో ఆటలు పోటీలు నిర్వహించి గెలిచిన వారికి, యాక్టివ్ గా పాల్గొన్నవారికి చివరి రోజున ముగింపు కార్యక్రమంలో వారికి బహుమతులు, అలాగే 15 రోజులపాటు విద్యార్థులకు వివిధ రకాల స్నాక్స్, అల్పాహారం అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య తెలియజేశారు. ఈ క్యాంపు నిర్వహణలో ఫిజికల్ డైరెక్టర్ కస్తూరి పద్మ, సైన్స్ టీచర్ బి నాగమణి, సోషల్ టీచర్ జి రోజా రాణి, క్రాఫ్ట్ టీచర్ యూ సుజాత, తెలుగు గణిత ఉపాధ్యాయులు ఎస్ సుధాకర్, ఇ శ్రీనివాస్ వివిధ అంశాలపై బోధించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్ నిమ్మల ఉపేందర్ పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబాబాద్ :** మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని ప్రధాన ఆసుపత్రిని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఆరోగ్యశ్రీ బ్లాక్,యూరాలజీ బ్లాక్,జనరల్ వార్డ్, పరిసరాలను, హాస్పటల్ ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, డాక్టర్స్ సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. ఆస్పత్రికి వస్తున్న పేషెంట్లకు అందిస్తున్న సేవల వివరాలు సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ ఆర్ఎంఓ డాక్టర్ జగదీష్‌లను అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవలు అందించాలని, హస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సదరం క్యాంపుల నిర్వహణ (వైద్య పరీక్షల) కోసం ఆస్పత్రిలో అనువైన ప్రదేశం లో వారికి సేవలు అందించడానికి యుబడి (బ్లాక్) నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. స్పెషలైజేషన్ మానసిక, కంటి, చెవి, ముక్కు, దంతాల, విభాగం తదితర వినికిడి లోపం ఉన్న వారిని పరీక్షల కోసం తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా స్వచ్ఛమైన పదార్థాలను అందించాలన్నారు. ఆస్పత్రిలో పార్కింగ్, వైద్య విభాగాలు, సానిటేషన్ నిర్వహణ తదితరాల శాలపై కలెక్టర్ తగు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఈ, ఏఈ, శంకర్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**హైదరాబాద్ :** అంబర్‌పేట నియోజకవర్గం హిమాయత్ నగర్ మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు మంగళవారం ఉదయం హిమాయత్ నగర్ మండల కార్యాలయం వద్ద లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పొరేటర్, కన్నె ఉమా రమేష్ యాదవ్, ఎమ్మార్వో సంధ్యారాణి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు.

## బిజెపి పార్టీ కార్యాలయం అద్దె చెల్లించని కాంటెస్టేడెడ్ నాయకులు

**40 నెలల నుండి అద్దె చెల్లించడం లేదు ---కే సరిత ఆవేదన**



**షాద్‌నగర్ :** షాద్‌నగర్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయానికి గత మూడు సంవత్సరాలుగా అద్దె బాకీ ఉందని, యజమాని పదే పదే చేసిన అభ్యర్థనలను విస్మరిస్తున్నారని భవన యజమానిరాలు సరిత భర్త రామానుజనేయులు పేర్కొన్నారు. 2022 నుంచి 2025 వరకు దాదాపు 40 నెలలుగా బాకీగా ఉన్న అద్దె మొత్తం రూ.10 లక్షలకు చేరిందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు పాలమూరు బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి రూ.1లక్ష, అందె బాబయ్య రూ. 50.000వేలు మాత్రమే చెల్లించారని, మిగతా రూ. 8.5 లక్షలు రావాల్సి ఉందని చెప్పారు. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ కాలం గడుపుతున్నారు. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకొండి అని అంటున్నారు. పార్టీ పేరు చెప్పుకుని ఇల్లు వాడుకు న్నారు కానీ అద్దె చెల్లించాలన్న విషయానికి వస్తే చేతులెత్తేస్తున్నారని రామాంజనేయులు, ఆయన భార్య సరిత మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పట్ల గౌరవం ఉందనే ఇంతకాలం నమ్మకంగా ఎదురుచూశాం. కానీ ఇప్పుడు బాకీ చెల్లించక పోవడం వల్ల మేము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇప్పటికైనా పార్టీ నాయకులు స్పందించి అద్దె బాకీ చెల్లించి న్యాయం చేయాలని కోరుతున్నారు. గతంలో ఈ విషయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని వారు తెలిపారు. అద్దె కోసం ఎన్నిసార్లు కోరినా.. తీరని బాధ ఎదురవుతోందని, న్యాయం కోసం చివరికి మీడియాను ఆశ్రయించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. తమకు న్యాయం జరుగకుంటే మా కుటుంబ సభ్యులయం కలసి షాద్ నగర్ పట్టణంలో నిరాహార దీక్ష చేస్తామని, అలా కూడా పరిష్కారం కాకుంటే మా కుటుంబం అందరం కలసి పురుగుల మందు తాగడానికి కూడా వెనుకాడమని సరిత భర్త రామాంజనేయులు ఆవేదన చెందారు. ఈ విషయమై అందె బాబాయ్యకు ఫోన్ చేస్తే లిఫ్ట్ చెయ్యలేదు. పాలమూర్ విష్ణు వర్ధన్ రెడ్డికి ఫోన్ చేస్తే ఇలా సమాధానం ఇచ్చారు. నేను నా పరిధి ఉన్నప్పుడు నేను చెల్లించాను. నేను ఇప్పుడు ఇంచార్జి కాదు కనుక ఈ విషయం ఇప్పుడు ఉన్న ఇంచార్జి తీసుకోవాలి అని సమాధానం ఇచ్చారని బాధితులు తెలిపారు.

## తెలంగాణలో లింగ మార్పిడి ఆసుపత్రిని నెలకొల్పాలి



**హైదరాబాద్ :** తెలంగాణలో లింగ మార్పిడి ఆసుపత్రిని నెలకొల్పాలని, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన నల్సా తీర్పును గౌరవిస్తూ లింగ మార్పిడి ఆపరేషన్లకు ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కల్పించాలని తెలంగాణ హిజ్రా అండ్ ట్రాన్స్ జెండర్స్ డిమాండ్ చేశారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ట్రాన్స్ జెండర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రాన్స్ జెండర్ హక్కుల కార్యకర్త రచన ముద్రబోయిన మాట్లాడుతూ హిజ్రా, ట్రాన్స్ జెండర్ ,లెస్బియన్ బైసెక్సువల్, ఇంటర్ సెక్స్, ఇంటర్ జెండర్ వీళ్ళందరికీ సమాజంలో వివక్ష చూపకుండా తోటి మనుషుల్లా గౌరవించాలని సాధారణ ప్రజలకు ఉన్న హక్కులను తమకు కల్పించాలని డిమాండ్ చేశారు. లింగ గుర్తింపు అనేది ప్రతి వ్యక్తి హక్కు అది పుట్టుకతో ఉండవచ్చు ఉండకపోవచ్చు వారి అభిప్రాయాలను వ్యక్తపరిచే స్వేచ్ఛ ఉండాలని కోరారు. భారత రాజ్యాంగం లింగ వివక్ష వివక్షకు తావు లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్ జెండర్లు బతుకుదెరువు కోసం భిక్షాటన సెక్స్ వర్కర్ గాను యాచకులుగాను తప్ప జీవించలేని స్థితి ఎందుకు వస్తుందని ప్రత్యామ్నాయ ఉపాధి చూపకుండా యాచించడానికి వీల్లేదని పోలీసుల వత్తిడి చేయడం కరెక్ట్ కాదని వారు ప్రశ్నించారు. ట్రాన్స్ జెండర్ వ్యక్తుల కొరకు తెలంగాణలో హిజ్రా ట్రాన్స్ జెండర్ సంక్షేమ మండలి ఏర్పాటు చేయాలని,ఇది తమిళనాడు ప్రభుత్వంలో ఉంది తెలంగాణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్ వ్యక్తుల కొరకు సామూహిక గృహ పథకాలు స్మశానవాటికలు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని ఉద్యోగ సదుపాయాలు కల్పించాలని ఉచిత లింగ మార్పిడి చేసి ఉచిత చికిత్సలు చేయించాలని, విద్యాసంస్థల్లో వీళ్ళకు రిజర్వేషన్లు కల్పించాలని వివక్షపూరితమైన చట్టాలు తొలగించాలని ట్రాన్స్ జెండర్ కు పింఛన్లు ఇవ్వాలని తక్షణమే వీళ్లకు తెలంగాణలో ట్రాన్స్ జెండర్ బోర్డును ఏర్పాటు చేసి వాళ్ళ సమస్యల్ని పరిష్కరించాలని, జూన్ రెండవ వారంలో పెద్ద ఎత్తున "స్వాభిమాన యాత్ర" నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోఆయుష్య,స్వేచ్ఛ,అహ్మద్ మాంగల్య పాల్గొన్నారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి



**హైదరాబాద్ :** టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి తార్నాకలోని కార్యాలయం వద్ద ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రకాశం పంతులు ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, రాష్ట్ర అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితమి చ్చారు. ఆయన చూపించిన మార్గం మనకు ఎల్లప్పుడూ ప్రేరణనిస్తూనే ఉంటుందని అన్నారు.

## కందికల్ గెట్ బోయిగూడా ప్రాంతంలోని చెప్పుల గోదాంలో అగ్ని ప్రమాదం



**ఛత్రినాక :** పాతబస్తీ ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలోని కందికల్ గేట్ బోయగూడా ప్రాంతంలోని జి ప్లస్ టూ భవనంలోని చెప్పుల గోదాంలో అగ్ని ప్రమా దం చోటుచేసుకుంది. స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి మొగల్ పుర, చంద్రాయన గుట్ట కు చెందిన అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను ఆర్పి వేశారు. ఈ అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.

## ప్రభుత్వం కల్పించిన బెస్ట్ అవైలబుల్ పథకాన్ని వినియోగించుకోవాలి

**జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మాడిశెట్టి నరసింహస్వామి**



**మహబూబాబాద్ :** 2025-26 విద్యా సంవత్సరాని కిగాను బెస్ట్ అనేలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్ నాన్- రెసిడెన్షియల్) పథకంలో భాగంగా,ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయ దానికి మహబూబాబాద్ జిల్లాలోని ప్రయివేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం నరసింహస్వామి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి విద్యార్థులు (నాన్- రెసిడెన్షియల్) పథకం క్రింద మరియు 5వ తరగతి విద్యార్థులు ( రెసిడెన్షియల్) పథకంద్వారా డ్రా పద్ధతి ప్రకారం కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఎంపిక చేయబడునని, ఇందుకు గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రెసిడెన్షి యల్ పథకంలోని 5వ తరగతి విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, భోజన వసతి తోపాటు రెండు జతలదుస్తులు,పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకములకుగాను ప్రతి విద్యార్థికి రూ .42,000/-చొప్పున చెల్లించబడునన్నారు.బెస్ట్ అనేలబుల్ స్కూల్స్ (నాన్-రెసిడెన్షియల్) పథకంలో భాగంగా 1వ తరగతి విద్యార్థులకు ట్యూషన్ తోపాటు రెండు జతలదుస్తులు, పాఠ్యపుస్త కాలు, నోట్ పుస్తకము లకు గాను ప్రతి విద్యార్థికి రూ.28,000/-చొప్పున చెల్లించబడునన్నారు. దరఖాస్తు ఫారముల కొరకు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం రెండవ అంతస్తు (రూమ్.నెం. 17) నందు 20/05/2025 నుంచి ప్రతి పని దినములలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంట ల వరకు దరఖాస్తు ఫారములు ఇవ్వబడును,పూర్తిచేసిన దరఖాస్తుఫారములు తేది: 26/05/ 2025వరకు మాత్రమే ఈ కార్యాలయం నందు మహబూబాబాద్ జిల్లలోని ప్రయివేట్ ఆంగ్ల మాధ్యమ స్వీకరించబడునని ఇట్టి అవకాశమును పాఠశాలలు సద్వినియోగంచేసుకోవాలని ఈ సందర్భంగా నరసింహస్వామి పేర్కొన్నారు.

## అద్దె చెల్లించని నాయకులు ప్రజలకేంన్యాయం చేస్తారు?

**జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి మార్ల అంజనేయులు**




**షాద్‌నగర్ :** "పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందనంగా షాద్‌నగర్ బీజేపీ మారిందంటూ" జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి మార్ల అంజనేయులు తీవ్రంగా విమర్శించారు. బీజేపీ నాయకులు స్వంత పార్టీ ఆఫీసుకు అద్దె చెల్లించకుండా వదిలేసిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు అద్దెకిచ్చిన వారికే న్యాయం చేయలేని మీరు ప్రజల కోసం ఏం చేస్తారు? అంటూ ప్రశ్నించారు. పార్టీలో అంతర్గత విభేదాలతో ఆర్థిక బాధ్యతలను విస్మరించడం దారుణమని, అద్దె ఇవ్వకపోవడం వల్ల గృహదారులైన రామాంజనేయులు, సరిత కుటుంబం తీవ్రంగా నష్టపోతున్నారని వివర్శించారు. ఈ వ్యవహారాన్ని జనం ముందుకు తీసుకువచ్చే బాధ్యత తమదేనని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని దుర్వినియోగం చేస్తున్న బీజేపీ నాయకులకు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. ఇప్పటికైనా పై స్థాయి బీజేపీ నేతలు స్పందించి బాధిత కుటుంబానికి రావలసిన రూ. 8 లక్షల 50 వేలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న పార్టీలను బహిరంగంగా ఎండగట్టే ప్రయత్నం జై స్వరాజ్ పార్టీ కొనసాగిస్తుందన్నారు.

## మోదీ అగర్వాల్ కుటుంబ సంతాప సభకు హాజరైన బీజేపీ నేతలు



**హైదరాబాద్ :** పాతబస్తీ గుల్జర్ హౌస్ అగ్నిప్రమాదం లో మరణించిన మోదీ అగర్వాల్ కుటుంబ సంతాప సభకు ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజాసింగ్ హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. చార్మినార్, గుల్జర్ హౌస్ వద్ద షార్ట్ సర్క్యూట్ జరిగి 17 మంది చనిపోవడం యావత్ సమాజాన్ని కలిచివేసిందన్నారు. అగ్నిప్రమాదం ఏ సమయంలో జరిగింది,ఎన్ని గంటలకు ఫోన్ వెళ్ళింది,ఏ టైంకు రెస్క్యూ సిబ్బంది వచ్చారు అనే దానిపై ముఖ్యమంత్రిని రాజకీయాలకు, వివక్షకు ఆస్కారం లేకుండా సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చార్మినార్, బేగంబజార్, ఓల్డ్ సిటీలో నిర్మాణాలు ఎప్పుడో కట్టినవి కాబట్టి ఇలాంటి ఘటనలు మళ్ళీ మళ్ళీ జరగకుండా ఉండాలంటే ఒక సమగ్రమైన ప్రణాళిక చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలతో మీటింగ్ ఏర్పాటు చేసి పరిస్థితుల్ని ఎస్సెట్ చేసి ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఫైర్ డిపార్ట్మెంట్, వైద్య సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.ఒకటే కుటుంబంలో 17 మంది చనిపోవడం అనేది చాలా బాధాకరమని, ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు, దుఃఖాలు మరొకరికి రాకూడదు అంటే ప్రభుత్వం సమగ్రమైన ప్రణాళిక రూపొందించాలని అన్నారు.

## ఘనంగా శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు..



**నెల్లికుదురు:** మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పార్వతమ్మ గూడెం ఎంకెఎస్ గార్డెన్ లో భారీగా హాజరైన పార్టీ శ్రేణుల మధ్య శంకర్ నాయక్ కేక్ కట్ చేశారు. సీతామహాలక్ష్మి తోసహా పలువురు నాయకులు శంకర్ నాయక్ కు మిఠాయిలు తెలిపించారు. నాయకులు కార్యకర్తలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.. తన జన్మదిన వేడుకలు ఘనంగా చేయడం పట్ల పార్టీ నాయకులను శ్రేణులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. 2014 సం.లో తనకు నెల్లికుదురు మండలం రాజకీయ జన్మనిచ్చిందన్నారు. తనపై ప్రజలకు వ్యతిరేకం లేదని కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, పిఎస్ఎస్ చైర్మన్ గుండ వెంకన్న, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వెన్నాకుల శ్రీను, చిర్ర యాకాంతం గౌడ్, భోజ్యా నాయక్, జగ్గయ్య, అనిల్, విజయ్ యాదవ్, వీరగాని మల్లేశం గౌడ్, వినోద్ రెడ్డి, మద్దెల సుధాకర్ గౌడ్, చెడుపాక యాకూబ్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రంప్ తీరుతో ఆర్థికరంగంపై ప్రభావం !



దేశీయంగా వృద్ధి తగ్గడం మారకంపై తీవ్రంగా పడుతోంది. అయమెనికా దూకుడు విధానాలు, భారత్ లక్ష్యంగా విపరీతంగా టారిఫ్‌లు విధించడంతో అంతర్‌ఆజతీయంగా భారత్ మార్కెట్లు కూడా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. మనెగుమతలుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా తీరు భారత్కు పరీక్షా మారింది. చైనా ఎదురుదాడితో కొంత మేరకు దిగి వచ్చిన ట్రంప్ భారత్ విషయంలో మంకుపట్టుతో ఉన్నారు. మరీ ముఖ్యంగా ఇటీవలి పాక్‌తో కాల్పుల తరవాత ట్రంప్ తీరులో మార్పు మరీ విపరీతంగా ఉంది. రోణ రంగంలో భారత్ ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. భారత్‌ను ఇరుకున పెట్టే చర్యలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. భారత్‌తో సంబంధాలు, వాణిజ్యం విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలను కలిగిస్తున్నది. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయినప్పటి నుంచి పలు వ్యతిరేక నిర్ణయాలు ప్రకటిస్తున్నారు. ట్రేడ్ టారిఫ్‌లు, ఇటీవల భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులలో ఆయన వ్యవహరించిన తీరు, కాశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వంపై ప్రతిపాదన తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. విదేశీ గడ్డపై మాట్లాడుతూ భారత్‌లో యాపిల్ కంపెనీ కార్యకలాపాలపై అసంతృప్తి వెళ్లగక్కిన తీరు కూడా ఆందోళనను, అనుమానాలను రేకెత్తించింది. ఈ క్రమంలో రోజురోజుకు రూపాయి విలువ పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మన ఆర్థిక వ్యవస్థ బలంగా లేదనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు. గత కొన్ని మాసాలుగా రూపాయి పతనం వల్ల దిగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అలాగే విదేశీ మారక నిల్వలపై కూడా ప్రభావం పడుతోంది. రూపాయిని నిలబెట్టే చర్యలేవీ ప్రభుత్వం తీసుకోవడం లేదు. దీంతో ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరిగి, పేదలకు శరాఘాతంగా పరిణమిస్తోంది. డాలర్‌కు రూ.85.50 మధ్య మారకపు రేటు కొనసాగుతోంది. తాజాగా 86కు చేరువలో ఉంది.రిజర్వుబ్యాంక్ దగ్గర ఉన్న విదేశీ మారక నిల్వలను మార్కెట్ లోకి అదనంగా విడుదల చేసినప్పటికీ, రూపాయి విలువ పతనం ఆగడంలేదు. ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. అలాగే జిఎస్టీ పోటుతో దేశీయంగా ధరలు విపరీతంగా పెరుగుతూ పోతున్నాయి. దీనిని తగ్గించాలన్న డిమాండ్‌ను పట్టించు కోవడం లేదు. ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచే చర్యలేవీ చేయడం లేదు. రూపాయి విలువ డాలర్÷-తో పోల్చుకున్నప్పుడు అతి తక్కువకు పడిపోయింది. విదేశీ మారకద్రవ్యాన్ని వివిధ కరెన్సీలలో దాచుకుంటారు. ఆ విధంగా కొంత యూరోల రూపంలో దాచినది ఉంది. యూరో విలువ కూడా డాలర్ తో పోల్చినప్పుడు తగ్గింది. ఆ విధంగా కూడా మన విదేశీ కరెన్సీ నిల్వల విలువ డాలర్‌తో పోల్చి నప్పుడు తగ్గింది. రూపాయి విలువ పడిపోకుండా నిలబెట్టడానికి ఆర్‌బిఐ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయినా కూడా రూపాయి విలువ పడిపోతోంది. రూపాయి విలువ పడిపోవడం అనేది సామాన్యులకు భారంగా మారింది. దేశీయంగా కఠినచర్యలు తీసుకుంటే ఈ దుస్థితిరాదు. రూపాయి విలువ పడిపోవడం కారణంగా పెట్రో దిగుమతులకు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. దాని వలన పెట్రోలు డీజిల, వంటగ్యాస్ ధరలు మరింత పెరుగుతున్నాయి. అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. ఈ ద్రవ్యోల్బణం విదేశీ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోడానికి దారి తీస్తుంది. ఆ విధంగా ద్రవ్యోల్బణం కారణంగా రూపాయి విలువ పతనం అన్న చక్ర భ్రమణం సాగుతోంది. రూపాయి విలువ పడిపోవడం కారణంగా మన దిగుమతులు మరింత ప్రియం అవుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడమనే ప్రహసనం చివరికు ప్రజల కొనుగోలు శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విదేశీ విద్య మరింత భారం అవుతోంది. విదేశీ ప్రయాణాలు కూడా భారంగా మారుతున్నాయి. మొత్తంగా రూపాయి విలువ పడిపోవడం అనేది ప్రజల మీద మరింత పెద్ద దాడిగా పరిణమిస్తుంది. ఒకవేళ ఏదైనా తాత్కాలిక పరిణామం కారణంగా రూపాయి విలువ పడిపోతే, తిరిగి కొద్దికాలంలోనే మళ్ళీ కోలుకుని పెరిగే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుతం రూపాయి విలువ పతనానికి కారణాలు వ్యవస్థీకృతమైనవిగా భావించాలి. విదేశీ చెల్లింపుల లోటు పెరిగిపోడానికి కారణం విదేశీ వ్యాపారంలో ఎగుమతులకన్నా దిగుమతుల విలువ ఎక్కువగా ఉండడం అని గుర్తించాలి. మన ఎగుమతులు పెరుగుతున్న వేగంతో పోల్చినప్పుడు దిగుమ మరోవైపు దిగుతులు ఇంకా వేగంగా పెరిగి పోతున్నాయి. అయితే దీనిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం తప్ప రూపాయి బలోపేతనాకి తీసుకుంటున్న చర్యలు కానరావడం లేదు.గత ఆర్థిక సంవత్సరం 2024-25 జనవరి-మార్చి త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి 6.9 శాతంగా నమోదు కావొచ్చని ఇక్రా అంచనా వేసింది. 2024-25 మొత్తం మీద వృద్ధి 6.3 శాతంగా ఉండనుందని పేర్కొంది. ఫిబ్రవరిలో జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌ఓ) అంచనా వేసిన 6.5 శాతం కంటే ఇది తక్కువ. జూన్, సెప్టెంబరు, డిసెంబరు త్రైమాసికాల్లో వృద్ధి వరుసగా 6.5 శాతం, 5.6 శాతం, 6.2 శాతంగా నమోదైంది. 2024-25లో ఎన్‌ఎస్‌ఓ వృద్ధి అంచనా 6.5 శాతాన్ని అందుకోవాలంటే, నాలుగో త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధిని సాధించాల్సి ఉంది. మే 30న 2024-25 నాలుగో త్రైమాసికంతో పాటు- పూర్తి ఆర్థిక సంవత్సరానికి జీడీపీ గణాంకాలను ఎన్‌ఎస్‌ఓ ప్రకటించనుంది. గత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల్లో వృద్ధి గణాంకాల్లో సవరింపులు ఉంటే తప్పా, వృద్ధి 6.3 శాతానికి పడిపోనుంది. 2023-24లో జీడీపీ వృద్ధి 9.2 శాతంగా నమోదైంది. నాలుగో త్రైమాసికంలో ప్రైవేట్ వినియో గం, పెట్టు-బడుల ధోరణులు సరిగ్గా లేవని, టారిఫ్ సంబంధిత అనిశ్చితులు ఇందుకు తోడయ్యాయని ఆర్థికవేత్తలు తెలిపారు.

# భారత మామిడి ఎగుమతులపై ఆంక్షలు



- **డాక్యుమెంటేషన్ లోపాలతో తిరస్కరణ**
- **భారీగా నష్టపోనున్న ఎగుమతిదారులు**

**న్యూఢిల్లీ,మే20:** భారత మామిడి ఎగుమతులపై అమెరికా వ్యవహరిస్తున్న తీరు కారణంగా భారీగా నష్టాలు కలుగబోతున్నాయి. అమెరికాలోని లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా వివిధ విమానాశ్రయాలకు భారత్ నుంచి 15 కంటైనర్లలో మామిడి షిప్‌మెంట్లు వెళ్లాయి. డాక్యుమెంటేషన్ లోపాల పేరుతో అమెరికా అధికారులు ఎగుమతైన ఆ మామిడి పండ్లను తిరస్కరించారు. అమెరికా నిర్ణయం మామిడిపండ్ల ఎగుమతిదారులను తీవ్ర షాక్‌కు గురి చేసింది. ఆ మామిడిపండ్లను తిరిగి భారత్‌కు తీసుకొచ్చినా అది తీవ్ర ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పాడైపోయే అవకాశం ఎక్కువే. దీంతో ఎటూ పాలుపోని పరిస్థితిలో ఉన్న చాలా మంది ఎగుమతిదారులు మామిడి సరకును అమెరికాలోనే పడేయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచంలోనే మామిడి ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉన్నది. అమెరికా.. భారత్‌కు ప్రధాన దిగుమతిదారుగా ఉన్నది. ఇంత పెద్ద మొత్తంలో భారత్ నుంచి ఎగుమతి అయిన మామిడిపండ్లను సరైన డాక్యుమెంటేషన్ లేదనే కారణంతో అమెరికా తిరస్కరించటం చర్చనీయాంశంగా మారింది. అమెరికా చర్యతో ఐదు లక్షల డాలర్ల అంటే రూ.4.27 కోట్ల నష్టాన్ని ఎగుమతి దారులు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి ఈనెల 8, 9 తేదీలలో.. అమెరికాకు ఎగుమతి అయ్యే ఈ మామిడి పండ్లు ముంబయిలో ఇర్రేడియేషన్ ప్రక్రియకు వెళ్లాయి. అమెరికాకు ఎగుమతి కావాలంటే ఈ ప్రక్రియ తప్పనిసరి. మామిడిలో తెగుళ్లు తొలగించటానికి, అవి ఎక్కువ కాలం ఉండటానికి పండ్లను నియంత్రిత ఇర్రేడియేషన్‌కు పంపుతారు. ఈ ప్రక్రియ జరిగినప్పటికీ.. అక్కడి అమెరికా అధికారులు మాత్రం డాక్యుమెంటేషన్‌లో పొరపాట్లను కారణంగా చూపెడుతూ ఎగుమతిని తిరస్కరించారు. ముఖ్యంగా, పీపీక్యూ 203 ఫారంలో తప్పులు దొర్లాయని చెప్పారు. పీపీక్యూ 203 ఫారం సరిగ్గా జారీ చేయని కారణంగా సరకును తిరస్కరించినట్టు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ తెలిపింది. సరకును వెనక్కి పంపటమో, ధ్వంసం చేయటమో చేయాలని చెప్పింది. వెనక్కి పంపేందుకు అయ్యే ఖర్చును అమెరికా ప్రభుత్వం భరించదని అమెరికా వ్యవసాయ విభాగం స్పష్టం చేసినట్టు వ్యాపారులు తెలిపారు. ముంబయిలోని ఇర్రేడియేషన్ కేంద్రంలో యుఎస్‌డిఎ ప్రతినిధి పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరుగుతుందని వారు అన్నారు. అమెరికాకు మామిడి పండ్ల ఎగుమతికి అవసరమైన పిపిక్యూ203 ఫారమ్‌ను ఆ ప్రతినిధే ధ్రువీకరించాలి. ఇర్రేడియేషన్ కేంద్రంలో జరిగిన పొరపాట్లకు మేము నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఎగుమతిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇర్రేడియేషన్‌కు సంబంధించిన నిబంధనలు పాటించలేదని అమెరికా అధికారులు చెప్తున్నదానిలో వాస్తవం లేదని ఒక వ్యాపారి తెలిపాడు. ప్రక్రియ పూర్తయ్యాకే పిపిక్యూ203 ఫారమ్ ఇచ్చారనీ, యూఎస్‌డీఏ

## దిద్దుబాటు చర్యలల్లో బీజింగ్

- **ఖర్చులు తగ్గించుకోవాలని నేతలకు సూచన**

**బీజింగ్,మే20:** అమెరికాతో టారిఫ్ యుద్ధం తరవాత పరిస్థితుల్లో కొంత ప్రతికూల వాతావరణం ఏర్పడడంతో చైనా దిద్దుబాటు చర్యలకు దిగింది. దేశీయంగా ఖర్చులను తగ్గించుకునే పనిల పడింది. ఈ క్రమంలో మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు చైనా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులోభాగంగా ప్రభుత్వంలోని అధికారులు ఖర్చులు తగ్గించుకోవాలని చైనా ప్రభుత్వం ఆదేశించింది. ప్రయాణాలు, మద్యం, సిగరెట్ ఖర్చులు తగ్గించుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని పేర్కొంది. ఈమేరకు అక్కడి అధికారిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో అధ్యక్షుడు జిన్‌పింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తోంది. అందులోభాగంగా అక్కడి ప్రభుత్వ అధికారులతో పాటు-, అధికార పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం ప్రయాణాలు, మద్యం, సిగరెట్, ఆహారం, కార్యాలయాల అద్దెలు వంటివి తగ్గించుకునేలా ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వ వనరులను ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరింది. దుబారాను తగ్గించాలని పేర్కొంది. ఈ దుబారా ఖర్చులు చేయడాన్ని సిగ్గుచేటు చర్యగా ప్రభుత్వం అభివర్ణించింది. ఇటీవల కాలంలో స్థిరాస్తి విక్రయాలకు సంబంధించిన ఆదాయం విషయంలో చైనా నష్టాలను చూస్తోంది. అంతేకాక స్థానిక ప్రభుత్వాలపై అప్పుల భారం కూడా పెరిగిపోయింది. ఈ క్రమంలో అధికారులు చేసే ఖర్చులతో ఒత్తిడి పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. స్థానిక ప్రభుత్వాల ఆర్థికవృద్ధిని మెరుగుపరచాలని నిర్ణయించుకుంది. అందులోభాగంగా అక్కడి అధికారులను ఖర్చులు తగ్గించుకోవాలని ఆదేశించింది.



## ఊరటనిచ్చే శాంతివచనం కావాలి !( ఆధ్యాత్మిక చింతన )



**తిరుమల,మే20:** బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ద్రమైన్ర సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించినవారికి- ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి.సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసినవాడు శాంతి పొందుతాడు' అని శ్రీకృష్ణ ఉవాచ. ' ఎందుకంటే ఈ భూమండలం మీదున్న ప్రాణకోటితోనే మన జీవనం పెనవేసుకుని ఉంది.అలాగా తోటివారిని గౌరవిస్తూ వారితో కలసిమెలసి బతకడం నేర్చుకోవాలి. నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది- అహం తప్ప! సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే- మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష!శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గంజాయి పట్టివేత



**ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ఓఆర్ఆర్ వద్ద ఎక్సైజ్ పోలీసులు మంగళవారం ఒరిస్సా నుంచి ఆదిలాబాద్, పూనే ఘట్కేసర్ ఓ ఆర్ ఆర్ మీదిగా బ్రీజా కారులో పొడి గంజాయి తరలిస్తుండగా ఐదుగురిని అరెస్టు చేసిన ఎక్స్చేంజ్ పోలీసులు 58.8 కిలోల 29 బండిల్స్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో గోవింద్, తప్సలే, పవన్, ఆకాష్, తోరత్ రాహుల్, అదిలాబాద్ జిల్లా అంబేద్కర్ వాసులని, ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు చేసిన వారి నుంచి ఐదు మొబైల్ ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ శాఖ మేడ్చల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ మీడియా సమావేశంలో తెలిపారు. గంజాయిని చాకచక్యంగా పట్టుకున్న ఘట్కేసర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జె రవి, సంగీత, నందిని, ఎక్సైజ్ సిబ్బందిని డిప్యూటీ కమిషనర్ దశరథ అభినందించారు.

# ధాన్యం తరలింపు స్పీడప్ చేయాలి

**తహసిల్దార్ నరేష్**



**నెల్లికుదురు:** ధాన్యం తరలింపును మరింత స్పీడప్ చేయాలని తహసిల్దార్ చంద నరేష్ సంబంధిత బాధ్యులకు, కొనుగోలు కేంద్రా ల నిర్వాహకులకు సూచించారు. మండలంలోని వావిలాల, నరసింహుల గూడెం, శ్రీరామగిరి, రావిరాల కొనుగోలు కేంద్రాలతో పాటు మునిగల వీడు శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రియల్ లను తహసిల్దార్ ఆర్.ఐ రామకృష్ణతో కలిసి మంగళ వారం విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేస్తూ.. ఏ సమయంలోనైనా వర్షం పడవచ్చని టార్పాలిన్ షీట్లతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా తగిన వసతులు కల్పించాలన్నారు. కాటా పెట్టిన ధాన్యమును రవాణా చేయడానికి వెంట వెంటనే లారీలను సమకూర్చుకొని సంబంధిత మిల్లులకు తరలించుకోవాలన్నారు.

# చెరువు కట్టలు మరమ్మతు చేయాలి : సిపిఎం



**నెల్లికుదురు:** గత వర్షాకాలంలో తెగిన చెరువు కట్టలను తక్షణమే మరమ్మతులు ప్రారంభించి రైతులకు సాగు నీరందించాలని సిపిఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని రావిరాల, రాజుల కొత్తపల్లి, ఆలేరులలో తెగిన చెరువు కట్టలను సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు మాట్లాడుతూ.. కాలం నెత్తిమీదికి వచ్చినా తెగిన చెరువు కట్టల మరమ్మతుకు ప్రభుత్వం చర్యలు తీసుకుపోవడం దారుణమన్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో రైతులు బతుకు తెరువు కోసం వలస వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మరమ్మతు చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పెరమాండ్ల బాబుగౌడ్, తోట యాకన్న, నరసయ్య, బాణాలయాకన్న, పూస అంజయ్య, ఐలయ్య, వెంకటయ్య, రామారెడ్డి, రామచంద్రు, శంకర్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు



**మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను రాష్ట్రవ్యాప్తంగా మంజూరు చేస్తున్నారని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా పార్టీలకు ప్రమేయం లేకుండా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారని వారు అన్నారు. పేదల సొంత ఇల్లు కలను ప్రజా ప్రభుత్వం నిజము చేసినందుకు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రెడ్డి, ప్రభుత్వ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తిలో జి పి కార్మికులు నిరసన



**ఇనుగుర్తి:** సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆ యూనియన్ మండల కార్యదర్శి జల్లె జయరాజు ఆధ్వర్యాన మంగళవారం ఇనుగుర్తిలో జిపి కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. కేంద్రం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. 12 గం.ల పని దినాలను 8గం.లకు మార్చి రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిపి వర్కర్స్ బూర యాగలక్ష్మి, జి యాకమ్మ, బి సుగుణ, పి ఉమ, సమ్మక్క, ఎల్లమ్మ, బిక్షం, పార్వతమ్మ, దర్గయ్య, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనం జూ.ఎన్టీఆర్ 42వ పుట్టినరోజు



**పుట్టపర్తి :** జూ.ఎన్టీఆర్ 42వ పుట్టినరోజు సందర్భంగా పుట్టపర్తి ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు షామీర్ ఆధ్వర్యంలో హనుమాన్ సర్కిల్లో కుట్టు మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా షామీర్ ఆధ్వర్యంలో ముందుగా పుట్టపర్తి గ్రామదేవత సత్తెమ్మ గుడిలో ఎన్టీఆర్ పేరు మీదుగా పూజ చేయించి అలాగే అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, లోకేష్, జావిద్, సురేష్, రాజు, శ్రీనివాసులు, అశోక్, రాము తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఘర్ ఏర్పాటుతో విద్యుత్ బిల్లు అదా చేసుకోండి



**పుట్టపర్తి :** విద్యుత్ పొదుపు దేశ ప్రగతికి మలుపు, పుట్టపర్తిని గ్రీన్ ఎనర్జీ సిటీగా మార్చడమే ధ్యేయం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గంలో ప్రతి ఇంటిలో సోలార్ పలకలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తి లోని సాయి ఆరామ్ లో మంగళవారం సత్యసాయిజిల్లా విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు కలెక్టర్ చేతన్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఎస్ ఈ సంపత్ కుమార్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. ప్రతి ఇంటి పైకప్పు పై ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకుంటే విద్యుత్ బిల్లులు బాగాతగ్గించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక కూటమి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

**ప్రజా పాలనలో సంక్షేమం దిశగా తెలంగాణ రాష్ట్రం**
**యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బిర్రు రాజు**



**హనుమకొండ :** ప్రజా ఆరోగ్యం పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి, నాడైనా...నేడైనా ..ఏనాడైనా సదా మీ సేవలోనే కాంగ్రెస్ ప్రభుత్వం.అగర్వాల్ కంటి హస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాన్ని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు బిర్రు రాజు ప్రారంభించారు.వరంగల్ జిల్లా వర్ధన్నపేట అధికా రంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా నిత్యం ప్రజా సేవలోనే ఉంటా నని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బిర్రు రాజు అన్నారు. మంగళవారం మండలంలోని నల్లబెల్లి గ్రామంలో డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో బిర్రు రాజు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా రాజు మాట్లాడుతూ.. రాష్ట్రం లో ప్రజలు తెచ్చుకున్న పాలన మార్పుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న దన్నారు. గత పాలనలో రాష్ట్రంను అధోగతిపాలు చేసిన ఆ సమస్యలన్నీ ఒక్కొక్కటికి పరిష్కరిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ ప్రజా పాలన సాగుతున్నదన్నారు. ప్రతిపక్షాలు ఉన్ని కుట్రలు కుతంత్రాలు చేసి సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేయాలని చూసినా ప్రజాక్షేత్రంలో ప్రజల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉంటుందని రాజు అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయాలను అందుకునేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. గత పాలనలో భూ కబ్జాలతో చిన్నాబిన్నమైన వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యే నాగరాజు ఆధ్వర్యంలో అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్న దన్నారు. మంగళవారం నల్లబెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షల శిబిరంలో గ్రామానికి చేందిన సుమారు 150 మంది ప్రజలు వినియోగించుకున్నట్లు రాజు తెలిపారు. వీరిలో 50 మందికి కంటి పరీక్షలు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు.వీరందరికి వారం రోజుల్లో కంటి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్ చేయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలోనల్లబెల్లి గ్రామ కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిరగోని యాదగిరి, బిర్రు చంద్రయ్య బిర్రు భాస్కర్, వెంకన్న, సంపత్ రెడ్డి, అగర్వాల్ కంటి హస్పిటల్ డా. హరికృష్ణ, శైలేజ, మేనేజర్ న్యతాగాని లక్ష్మీనారాయణ, మదాసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ప్రతీ కార్యకర్త నిబద్ధతతో బాధ్యతను నిర్వహించాలి

**ఎమ్మెల్యే యశస్విని**



**పాలకుర్తి :** రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సంస్థాగత సన్నాహక సమా వేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పాలకుర్తి శాసన సభ్య రాలు మామిడాల యశస్విని రెడ్డి,ఇంచార్జీ ఝాన్సిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలమైన చరిత్ర కలిగిన పార్టీ అని, గతంలో ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, రాబోయే ఎన్నికల్లో మన పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలన్నారు. ఒకే కుటుంబంగా, ఒకే లక్ష్యంతో ముందుకెళ్లితే విజయం మన సొంతం అవుతుందని, అంతేకాకుండా పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామ స్థాయిలో మండల స్థాయి వరకు కార్యకర్తలు పని చేయాలని, ప్రతి ఒక్క కార్యకర్త ఓ సైనికుడిలా నిబద్ధతతో పనిచేయాలని, ప్రతి ఓటర్లకు పార్టీ సిద్ధాంతాలు, గొప్పతనం వివరించాలని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ మనం ఒక్కటిగా ఉంటే ఎవరూ మన గెలుపును ఆపలేరన్నారు. ఇంచార్జీ ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి మండలంలో, ప్రతి బూత్ స్థాయిలో కార్యాచరణ రూపొందించాలని, పార్టీ సూచించిన అభ్యర్థుల విజయమే మనకు లక్ష్యంమని, అందుకోసం ప్రతి కార్యకర్త తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని, ప్రజల మద్దతు పొందేందుకు ఇంటింటా వెళ్లి ప్రచారం చేయాలని, కాంగ్రెస్ పార్టీ పాలనలో వచ్చిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయాలని, ఇది కేవలం ఎన్నికలు గెలవడానికే కాక, ప్రజలకు మళ్లీ విశ్వాసం కల్పించే సమయమని అన్నారు.ఈ సమావేశంలో బ్లాక్, ఆయా మండలాల అధ్యక్షులు, మండల స్థాయి నాయకులు, యూత్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి




**మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా, మెట్ పల్లి ఏఐటీయూసీ,ఐఎఫ్టియు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దేశవ్యాప్త సమ్మె వాయిదా పడినందుకు అన్ని కార్మిక సంఘాల పిలుపుమేరకు నిరసన కార్య క్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులు, హమాలీ కార్మికులు, బీడీ కార్మి కులు, రైతు కూలీలతో కలిసి ఆర్డీవో కార్యాల యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటియుసి, ఐఎఫ్టీయు జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్, చింత భూమేశ్వర్ మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకున్న 44 కార్మికుల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా చేసి, 8 గంటల పని దినాలను కాకుండా రోజుకు 12 గంటలు పని చేయాలని కేంద్ర ప్రభుత్వం యాజమాన్యాలకు వత్తాసు పలుకుతుంది దీనివలన కార్మికులకు నష్టం జరుగుతుందన్నారు. దేశంలో ఒక పక్కా నిరుద్యోగం పెరుగుతుంటే ఉపాధి పెరుగుదల 1.5 శాతం మాత్రమే అంటే దేశంలో నిరుద్యోగ భూతం ఎంత దారుణంగా నృత్యం చేస్తుందో ఊహించుకోవచ్చు, పురుష కార్మికులు రోజుకు 242 రూపాయల వరకే సంపాదిస్తున్నారు. మహిళా కార్మికులు 159 రూపాయల వరకే సంపాదిస్తు న్నారు అని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మంగళవారం మెట్ పల్లి ఏఐటియుసి, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



**రాప్తాడు :** రాప్తాడు మండలం నందు పంగల్ రోడ్డు దగ్గర సిఐటియు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి. రామాంజనేయులు మాట్లాడుతూ కార్మికులకు భంగం కలిగించే విధంగా బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేక కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న చట్టాలన్నీ బ్రిటిష్ కాలం నుంచి కార్మికుల పోరాడి సాధించుకున్నవే ఇది సమరశీల కార్మిక వర్గ చరిత్ర, ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ అతి తక్కువ జీతాలతో పని చేయడం, పనికి భద్రత లేకపోవడం, ఇలాంటి అనేక సమస్యలతో కార్మికు వర్గం నేటికీ సతమతమవుతుందన్నారు. ఇప్పుడున్న కార్మిక హక్కులకు రక్షణ కూడా లేకుండా కార్మిక వర్గాన్ని అనచడానికి తమ దోపిడీ తీవ్ర చేయడానికి కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ ల ను తెచ్చిందన్నారు. కార్మికులకు గుదిబండలా తయారవుతున్న లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రాప్తాడు మండలం వంగల్ రోడ్డు దగ్గర నిరసన తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పోతులయ్య, సిఐటియు మండల కార్యదర్శి బ్రహ్మయ్య, లక్ష్మీనారాయణ, సుబ్బారావు, ప్రతాప్, ప్రకాష్, నారాయణస్వామి, మధు, రైతు సుబ్బిరెడ్డి, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రినాక పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**ఛత్రినాక :** తల సేమియాతో బాధపడు తున్న పిల్లలకు బుధ వారం ఆర్.డి. ఫంక్షన్ హాల్ నందు ఛత్రినాక పోలీస్ సిబ్బంది కార్య క్రమాన్ని నిర్వహిస్తు న్నారు. కావున ఈ కార్యక్రమానికి యువ కులు పాల్గొని రక్తదాన కార్య క్రమాన్ని విజయ వంతం చేయాలని ఛత్రినాక సీఐ నాగేంద్ర ప్రసాద్ వర్మ కోరారు.

# ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీ అచ్చంపేట నియోజకవర్గం



**అచ్చంపేట :** ఆపరేషన్ సిందూర్‌తో భారత సైన్యం చూపెట్టిన పరాక్రమాన్ని, ధైర్య సాహసాలను కీర్తిస్తూ.. భారత త్రివిధ దళాల సైనిక చర్య విజయానికి మద్దతుగా అచ్చంపేట పట్టణంలో ఈ నెల 23 వ తేదీన సాయంత్రం 4 గంటలకు 'తిరంగా యాత్ర' నిర్వహించడం జరుగుతుందని నాయకులు తెలిపారు. ఈ ర్యాలీలో పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల, మత సంస్థల నాయకులు పెద్దలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, పార్లమెంటు కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ముక్తాల రేనయ్య, నాగర్ కర్నూల్ జిల్లా కార్య దర్శి శీను నాయక్, సైదులు యాదవ్, మహిళా మోర్చా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బల్మూర్ జానకి, పద్య నాయక్, ఆంజనేయులు, మండలాధ్యక్షులు, ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న ఎంఎస్ రాజు కుటుంబ సభ్యులు




**మడకశిర :** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని మడకశిర శాసనసభ్యులు టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎంఎస్ రాజు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు సన్నిహి తులతో కలిసి దర్శించు కున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందించారు. స్వామి వారిని ఉమ్మడి అనంతపురంజిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్, ద్విసభ్యకమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టం వెంకటేష్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి దర్శించుకున్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంబించిన కుడా చైర్మన్



**హనుమకొండ :** ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నడికుడ మండలంలోని కౌకొండ గ్రామంలో కౌకొండ క్రికెట్ టోర్న మెంట్ పోటీలను మంగళవారం ముఖ్య అతిది ; గా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని ప్రారంబించారు.ఈ సందర్భంగా క్రీడా కారులతో కలిసి క్రికెట్ ఆడి ఉత్సా హపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీల్లో మొదటి బహుమతి రూ. 20,016/-, రెండవ బహుమతి రూ. 10,016 నగదు బహుమతిని ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు క్రీడల్లో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని, క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు ఆరోగ్యం కూడా కలుగుతుం దన్నారు. కావున ప్రతి ఒక్కరూ క్రీడలపై మక్కువతో ఉండాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# నరేంద్ర మోడీ స్టేడియంలో ఫైనల్

## ఐపీఎల్ 2025 ఫైనల్ వేదిక ఖరారు

ఐపీఎల్ 2025 లీగ్ స్టేజ్ దాదాపు ముగియవచ్చింది. మూడు జట్లు ప్లే ఆఫ్స్ చేరగా, మరో స్థానం కోసం ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్పోటీ పడుతున్నాయి. ఈ సమయంలో ఐపీఎల్ ఫైనల్ కు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌కు వేదికగా మారింది. జూన్ 3న జరగనున్న ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్‌ను అహ్మదాబాద్ మోదీ మోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.బీసీసీఐ మంగళవారం సుదీర్ఘంగా సమావేశం అయిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. చండీగఢ్ ముల్లాన్‌పూర్ స్టేడియంలో ఈ ఐపీఎల్ మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్, ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతాయి. ఐపీఎల్ 2025 మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్ మే 29న జరగనుంది. అయితే బెంగళూరులో భారీ వర్షాల కారణంగా వేదికను మార్చారు. మే 29న క్వాలిఫయర్ 1, మే 30న ఎలిమినేటర్ మ్యాచ్‌లకు ముల్లాన్‌పూర్ స్టేడియం వేదికగా మారింది. జూన్ 1న క్వాలిఫయర్ 2, జూన్ 3న జరగనున్న ఫైనల్ మ్యాచ్‌లకు అహ్మదాబాద్ లోని మోదీ స్టేడియం వేదికగా మారింది.. ఇటీవల ఐపీఎల్ తిరిగి ప్రారంభించిన తర్వాత మొత్తం 17 మ్యాచ్‌లు జరుగుతాయి.వర్షం కారణంగా మే 23న సన్‌రైజర్స్, ఆర్సీబీల మధ్య బెంగళూరులో జరగాల్సిన మ్యాచ్‌ను లక్నోకు మార్చారు. మే 27న ఆర్సీబీ, లక్నో సూపర్ జెయింట్లు జట్లు లక్నో వేదికగా తలపడనున్నాయి. దాంతో SRH మ్యాచ్‌ను లక్నో వేదికకు తరలించారు.మే 8వ తేదీన భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల కారణంగా ధర్మశాలలో మధ్యలోనే నిలిపివేసిన మ్యాచ్‌ను మే 24న నిర్వహించనున్నారు. జైపూర్ వేదికగా పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయని బీసీసీఐ ఇటీవల ప్రకటించింది. దేశంలో వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున, మ్యాచ్ నిర్వహణకు అనుకూల వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఐపీఎల్ వేదికలను ఎంపిక చేస్తోంది. అందువల్ల ఫైనల్ మ్యాచ్ నిర్వహణకు అహ్మదాబాద్ లోని మోదీ స్టేడియాన్ని వేదికగా ఎంపిక చేసినట్లు సమాచారం. దక్షిణాదిన హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలలో ఐపీఎల్ ఫైనల్ నిర్వహించే అవకాశం లేదు. నైరుతి రుతుపవనాలు ఒకట్రెండు రోజుల్లో కేరళను తాకనున్నాయి. అనంతరం నాలుగైదు రోజులలో ఆంధ్రప్రదేశ్‌ను తాకనున్నాయి. ఆపై తెలంగాణలో సైతం రుతుపవనాలు వ్యాపించనున్నాయి.

# ఆందోళనలో ఆర్సీబీ ఫ్యాన్స్!

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) ప్లే ఆఫ్స్ చేరింది. 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు, ఒక మ్యాచ్ రద్దవ్వడంతో 17 పాయింట్స్‌తో టేబుల్‌లో రెండో స్థానంలో కొనసాగుతోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌ల్లో విజయం సాధిస్తే.. పాయింట్స్ టేబుల్‌లో టాప్-2లో నిలవనుంది. అయితే ఆదివారం(మే18) గుజరాత్ టైటాన్స్ చేతిలో ఢిల్లీ క్యాపిటల్స్ ఓడిపోవడంతో ఆర్సీబీ ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు అయ్యింది. ఇప్పుడు ఈ మే18 ఆ జట్టు అభిమానులను కలవరపెడుతుంది. గతేడాది కూడా ఆర్సీబీ మే18నే చెన్నై సూపర్ కింగ్స్‌పై విజయం సాధించి ప్లే ఆఫ్స్ చేరింది. కోహ్లీ జెర్సీ నెంబర్ అయిన 18న ఆర్సీబీ క్వాలిఫై అయ్యిందని, టైటిల్ పక్కా అని ఫ్యాన్స్ కామెంట్ చేశారు. కానీ ఆ సీజన్‌లో ఆర్సీబీ ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఐపీఎల్ ప్లే ఆఫ్స్ రూల్ ప్రకారం టాప్-2లో నిలిచిన జట్లు క్వాలిఫయర్-1 ఆడుతాయి. మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ ఆడుతాయి. ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు.. క్వాలిఫయర్-1లో ఓడిన జట్టుతో క్వాలిఫయర్-2 ఆడుతోంది. క్వాలిఫయర్-1లో గెలిచిన జట్టు.. క్వాలిఫయర్-2లో గెలిచిన జట్టు మధ్య ఫైనల్ జరుగుతుంది. టాప్-2లో నిలిచేందుకు జట్లు ప్రాధాన్యత ఇస్తాయి. క్వాలిఫయర్-1లో ఓడినా.. క్వాలిఫయర్-2 రూపంలో మరో అవకాశం ఉంటుంది.ఆర్సీబీ ప్రధాన బౌలర్లు అయిన జోష్ హాజెల్ వుడ్, లుంగి ఎంగిడి అందుబాటులో లేకపోవడం ఆ జట్టుకు నష్టం చేయనుంది. లుంగి ఎంగిడి స్థానాన్ని జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజర్బానీతో ఆర్సీబీ భర్తీ చేసింది. బ్లెస్సింగ్ ముజ ర్బానీ ఇప్పటివరకు మొత్తం 70 టీ20 మ్యాచ్‌లు ఆడి 7.02 ఎకానమీతో 78 వికెట్లు పడగొట్టాడు.

# వేలంలో కొనుగోలు చేయాల్సిన ఆటగాళ్లపై ఫోకస్ పెట్టాం

- తాము బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలనుకుంటున్నాం
- చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ





ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో ఢిల్లీ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లోరాజస్థాన్ రాయల్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఇక్కడే జరిగిన ఢిల్లీ, గుజరాత్ మ్యాచ్‌లో ఛేజింగ్ టీమ్‌కు కలిసొచ్చిందని, దాంతోనే తాను బౌలింగ్ ఎంచుకున్నానని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ అన్నాడు.'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఢిల్లీతో ఇక్కడ జరిగిన గత మ్యాచ్‌లో ఛేజింగ్ టీమ్‌కు కలిసొచ్చింది. ఈ గేమ్‌లో దాచేది ఏం లేదు. మేం కూడా ఈ రోజు గుజరాత్‌లానే విజయం సాధించాలనుకుంటున్నాం.ప్రతీ ఒక్కరు మ్యాచ్ విన్నరే. వారు అలానే ఆలోచిస్తున్నారు. అయితే మేం పరిస్థితులకు తగ్గట్లు కాస్త తెలివిగా బ్యాటింగ్ చేయాలి. తుది జట్టులో కొన్ని మార్పులు చేశాం. యుధ్‌వీర్ తుది జట్టులోకి వచ్చాడు.'అని సంజూ శాంసన్ తెలిపాడు. తాము బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలనుకుంటున్నామని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తెలిపాడు. 'మేం స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయాలనుకుంటున్నాం. ముఖ్యంగా వచ్చే సీజన్ కోసం ఏ స్లాట్‌లో ఏ ఆటగాడు రాణిస్తున్నాడో తెలుసుకోవాలి. మా బౌలింగ్‌పై కూడా ఫోకస్ పెట్టాలి. ఈ టోర్నీ ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకోగానే వచ్చే సీజన్‌పై ఫోకస్ పెట్టాం. సరైన కాంబినేషన్‌తో వేలంలో కొనుగోలు చేయాల్సిన ఆటగాళ్లపై ఫోకస్ పెట్టాం.మా బ్యాటింగ్ విభాగం దూకుడుగా ఆడుతుంది. అదే జోరును కొనసాగించాలనుకుంటున్నాం. సీజన్ ఆరంభంలో మేం తడబడ్డాం. ఒత్తిడిలో ఉన్నప్పుడు ఏం చేసినా ఫలితం దక్కదు. అన్ని రకాల షాట్లు ఆడాల్సిన అవసరం లేదు. తెలివిగా షాట్లను ఎంచుకోవాలి.'అని ధోనీ చెప్పుకొచ్చాడు.

# దిగ్వేష్ రాఠీకి జరిమానా.. నిషేధం!

ఇకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన IPL 2025 61వ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ, దిగ్వేశ్ సింగ్ రాఠీ మధ్య వివాదం నెలకొంది. ఇద్దరు ఆటగాళ్లు నోటికి పని చెప్పారు. అంపైర్లు, జట్ల తోటి ఆటగాళ్ళు వారిని ఆపకపోతే పరిస్థితి ఇంకా దిగజారేది. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ 8వ ఓవర్ మూడవ బంతికి సన్‌రైజర్స్ ఓపెనర్ అభిషేక్ శర్మను ఔట్ చేశాడు. తర్వాత తన నోట్‌బుక్ సెలబ్రేషన్ చేయడంతో గొడవ మొదలైంది. పేపర్లో రాసిపెట్టాను, ఇక నువ్వు వెళ్లిపో అన్నట్లు బౌలర్ దిగ్వేష్ చేసిన చర్యతో అభిషేక్ శర్మకు కోపం వచ్చింది. దాంతో ఇరువురి మధ్య హీటింగ్ వాగ్వాదం జరిగింది. అయితే ఇద్దరు ఆటగాళ్లు ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించడంతో బీసీసీఐ చర్యలు చేపట్టింది. దిగ్వేశ్‌కు ఇంతకు ముందు ఎవరికీ ఇవ్వని విధంగా శిక్ష విధించి షాకిచ్చింది. లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఇకానా క్రికెట్ స్టేడియంలో సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ నియమావళిని ఉల్లంఘించాడు. అందుకుగానూ అతడి మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించాం" అని తెలిపింది. ఓ మ్యాచ్ సైతం నిషేధం విధించింది. 2025లో 2.5వ చాప్టర్ కింద బౌలర్ దిగ్వేశ్ రాఠీ చేసిన మూడవ లెవెల్ 1 నేరం. అతను 2 డెమెరిట్ పాయింట్లు కోల్పోయాడు. ఇంతకు ముందు 3 డెమెరిట్ పాయింట్లు కోల్పోయాడు. 01 ఏప్రిల్, 2025న పంజాబ్




కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒక డిమెరిట్ పాయింట్, 04 ఏప్రిల్, 2025న ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 2 డిమెరిట్ పాయింట్లు అతడి ఖాతాలో ఉన్నాయి. ఒకే సీజన్‌లో స్పిన్నర్ దిగ్వేశ్ రాఠీ ఖాతాలో 5 డిమెరిట్ పాయింట్లు ఉన్నాయి. దాంతో లక్నో స్పిన్నర్ దిగ్వేశ్‌పై ఒక మ్యాచ్ నిషేధం విధించారు. దిగ్వేశ్ రాఠీ లక్నో సూపర్ జెయింట్స్ అడనున్న నెక్ట్స్ మ్యాచ్‌లో అందుబాటులో ఉండడు. తరువాతి మ్యాచ్ మే 22, 2025న అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో ఆడనుంది. ఓ మ్యాచ్ నిషేధం కారణంగా దిగ్వేష్ ఆ మ్యాచ్ ఆడటం కుదరదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మపై కూడా చర్యలు తీసుకున్నారు. నియమావళిని ఉల్లంఘించినందుకు అభిషేక్‌కు మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. ఈ సీజన్‌లో 2.6వ చాప్టర్ కింద ఇది అభిషేక్ శర్మకు మొదటి లెవెల్ 1 తప్పిదం. దాంతో అతడి ఖాతాలో ఒక డిమెరిట్ పాయింట్ పడింది. లక్నోతో జరిగిన మ్యాచులో సన్‌రై జర్స్ ఘన విజయం సాధించింది. మరోవైపు విజయ ంతో లక్నో ప్లే ఆఫ్ అవకాశాలకు గండి కొట్టింది. దాంతో తాను ఇంటిదారి పడుతూ, అటు పంత్ సారథ్య ంలోని లక్నోను సైతం లీగ్ స్టేజీకే పరిమితం చేసింది.




# లక్నోను ఎలిమినేట్ చేసిన సన్ రైజర్స్

సన్ రైజర్స్ హైదరాబాద్.. లక్నో సూపర్ జెయింట్స్ కొంపముంచింది. తప్పక గెలవాల్సిన మ్యాచ్ లో బరిలోకి దిగిన లక్నోను అదును చూసి దెబ్బ కొటింది. లక్నోలోని ఏకనా స్టేడియంలో సోమవారం జరిగిన మ్యాచ్ లో అన్ని రంగాల్లో రాణించిన ఆరెంజ్ ఆర్మీ.. 6 వికెట్లతో గెలుపొందింది. దీంతో లక్నో ప్లే ఆఫ్ రేసు నుంచి ఎలిమినేట్ అయింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 205 పరుగులు చేసింది. ఓపెనర్ మిషెల్ మార్ష్ స్టన్నింగ్ ఫిఫ్టీ (39 బంతుల్లో 65, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ఇషాన్ మలింగాకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ లో సన్ రైజర్స్ 18.2 ఓవర్లలో 4 వికెట్లకు 206 పరుగులు చేసి విజయం సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసకర ఫిఫ్టీ (20 బంతుల్లో 59, 4 ఫోర్లు, 6 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో దిగ్వేశ్ రాఠీకి రెండు వికెట్లు దక్కాయి. ఈ మ్యాచ్ లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ కు ఓపెనర్లు మార్ష్, ఐడెన్ మార్క్రమ్ (38 బంతుల్లో 61, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) దూకుడుగా ఆడారు. ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగడంతో పవర్ ప్లేలోనే 69 పరుగులు సాధించారు. ముఖ్యంగా ఓపెనర్లు ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 115 రన్స్ తర్వాత మార్ష్ ఔటైనా, మార్క్రమ్ మాత్రం దూకుడు కొనసాగించాడు. అంతకుముందు 28 బంతుల్లోనే మార్ష్ ఫిఫ్టీ సాధించాడు. ఇక వన్ డౌన్ లో వచ్చిన రిషభ్ పంత్ (7) షరామాములుగానే మరోసారి విఫలమయ్యాడు. ఆ తర్వాత నికోలస్ పూరన్ (26 బంతుల్లో 45, 6 ఫోర్లు, 1 సిక్సర్) జోరు చూపించి, వేగంగా ఆడాడు. ఆ తర్వాత మిడిలార్డర్ విఫలం కావడంతో లక్నో అనుకున్నదానికంటే తక్కువ స్కోరుకే పరిమితమైంది. కరోనా కారణంగా ఈ మ్యాచ్ కు దూరమైన విధ్వంసక ఓపెనర్ ట్రావిస్ హెడ్ స్థానంలో అథర్వ తైడే (13) అంతగా ఆకట్టుకోలేదు. అయితే మరో ఓపెనర్ అభిషేక్ శర్మ ఫ్యాబ్యులస్ ఫిఫ్టీతో జోరు కొనసాగించాడు. అతనికి ఇషాన్ కిషన్ (35) చక్కని సహకారం అందించాడు. వీరిద్దరూ రెండో వికెట్ కు 82 పరుగులను కేవలం 35 బంతుల్లోనే సాధించారు. ఈక్రమంలో కేవలం 18 బంతుల్లోనే అభిషేక్ శర్మ ఫిఫ్టీ సాధించాడు. ఆ తర్వాత తను వెనుదిరిగనప్పటికీ, హెన్రిచ్ క్లాసెన్ (28 బంతుల్లో 47, 4 ఫోర్లు, 1 సిక్సర్), కమిందు మెండిస్ (32 రిటైర్డ్ ఔట్) , కిషన్ సమష్టిగా ఆడి జట్టుకు విజయాన్ని ఖాయం చేశారు. తాజా ఫలితంలో లక్నో ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. దీంతో చెన్నై, రాజస్థాన్, సన్ రైజర్స్, కేకేఆర్ తర్వాత ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్ర మించిన ఐదో జట్టుగా లక్నో నిలిచింది.

# తప్పుడు వార్తలను ఎలా ప్రచారం చేస్తున్నారు

## - వైరల్ ఫొటోపై ప్రీతి జింటా ఆగ్రహం

వైభవ్ సూర్య వంశీ.. ప్రస్తుతం భారత క్రికెట్‌లో ఈ 14 ఏళ్ల యంగ్ క్రికెటర్ పేరు బాగా వినిపిస్తోంది. ఈ ప్లేయర్ దూకుడు చూస్తుంటే త్వరలోనే భారత జట్టులోకి రావచ్చునని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే ఇంతలోనే వైభవ్ గురించి ఒక తప్పుడు వార్త సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఇదే విషయంలో బాలీవుడ్ నటి, పంజాబ్ కింగ్స్ కో ఓనర్ ప్రీతి జింటా పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ తర్వాత, వైభవ్ సూర్యవంశీ ఫోటో ఒకటి సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. ఈ ఫొటోల్లో వైభవ్ ను ప్రీతి జింటా హగ్ చేసుకున్నట్లు చూపించారు. దీంతో కొందరు నెటిజన్లు ప్రీతి జింటాపై విమర్శల వర్షం కురిపించారు. సోషల్ మీడియా వేదికగా ట్రోల్స్ చేశారు. అంతేకాకుండా 14 ఏళ్ల ఆటగాడికి అలా హాగ్ ఇవ్వడం ఏంటని కొన్ని వెబ్ సైట్లు కూడా నెగెటివ్ కథనాలు ప్రచరించాయి. తాజాగా ఇదే విషయంపై ప్రీతి జింటా స్పందించారు. ఈ ఫోటోలు పూర్తిగా ఫేక్ అని, వార్తా ఛానెళ్లు కూడా ఇలాంటి తప్పుడు చిత్రాలను ప్రసారం చేయడమేంటని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది.'ఇది మార్ఫింగ్ చేసిన ఫోటో. తప్పుడు వార్తలను ఎలా ప్రచారం చేస్తున్నారు. ఆఖరి న్యూస్ ఛానెల్స్ కూడా మార్ఫింగ్ చేసిన చిత్రాలను ఉపయోగించి వాటిని వార్తలుగా చూపిస్తున్నాయి. వీటిని చూసి నేను ఆశ్చర్యపోయాను' అని ఎక్స్ (ట్విట్టర్) లో రాసుకొచ్చింది ప్రీతి జింటా. దీంతో ఈ వైరల్ ఫొటోపై ప్రీతి జింటా స్వయంగా స్పందించింది.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily




# వార్-2 గ్లింప్స్ విడుదల

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్ మూవీ 'వార్ 2'లో నటిస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఎన్టీఆర్ మొదటిసారి బాలీవుడ్ సినిమాలో నటించనుండటంతో ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వచ్చిన వార్ సినిమాలో హృతిక్ రోషన్, -టైగర్ ష్రాఫ్ కలిసి నటించారు. ఈ రెండో భాగంగా తారక్ హృతిక్ తలపడనున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ చాలా వరకు పూర్తయ్యిందని తెలుస్తుంది. తాజాగా ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా వార్ 2 గ్లింప్స్ ను విడుదల చేశారు. ఈ మూవీ అప్ డేట్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎప్పటినుంచో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఎన్టీఆర్ కు బర్త్ డే విషెస్ తెలుపుతూ.. అదిరిపోయే వీడియోను విడుదల చేశారు. మొత్తనికి ఆగస్ట్ 14 న ప్రేక్షకుల ముందుకు రానుంది.


# కీరవాణిని సన్మానించిన పవన్ కళ్యాణ్

మన మూలాల నుంచి పుట్టిన వ్యక్తి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం అదృష్టంగా భావిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం, అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ అన్నారు. ఆయన కీలక పాత్రలో నటించిన హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు' క్రిష్ జాగర్లమూడి, ఏఎం జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం.కీరవాణి స్వరాలు సమకూర్చారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు కీరవాణి స్టూడియోను సందర్శించిన పవన్ కల్యాణ్ ఆయనను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. 'హరిహర వీరమల్లు' కోసం కీరవాణి చేసిన 'సలసల' పాటను 50 సార్లు విన్నా. పౌరుషం తగ్గితే సలసల పాట వింటే పౌరుషం వస్తుందని అన్నారు. తన జీవితాన్ని ప్రభావితం చేసిన అంశాలను కథలుగా మలిచి రాసిన పుస్తకాన్ని ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌కు కీరవాణి బహుమతిగా అందించారు. 'మీరు అందుకున్న ఆస్కార్ ఎక్కడ ఉంది' అంటూ ఆప్యాయంగా పవన్ అడగటంతో కీరవాణి తన గదిలోకి వెళ్లి తీసుకొచ్చి మరీ చూపించారు. ఆ అవార్డును పవన్ కల్యాణ్ తన చేతుల మీదుగా



మరోసారి కీరవాణికి అందించారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణసంస్థ విడుదల చేసింది. ఏఎం రత్నం నిర్మాతగా వ్యవహరించిన 'హరి హర వీరమల్లు' జూన్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. నిధి అగర్వాల్ కథానాయిక. బాబీ డియోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.

# పట్టాలకెక్కిన తేజా సజ్జా మిరాయ్ మూవీ




హనుమాన్ సినిమాతో హీరోగా తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. దెబ్బకు మూడు వందల కోట్ల క్లబ్ లో జాయిన్ అయిపోయాడు. అయితే హనుమాన్ వచ్చి ఏడాది దాటిపోయింది. కానీ ఇంకో కొత్త మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకు రాలేకపోతున్నాడు. గత ఏడాది తేజ సజ్జా 'మిరాయ్' అనే ప్రాజెక్టుని ప్రకటించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ యాక్షన్-అడ్వెంచర్ లో, తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నాడు.ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రస్టింగ్ అప్ డేట్ ఒకటి బయటకు వచ్చింది. నిర్మాత ముంబైలోని చారిత్రాత్మక గుహలలో సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ను ప్రారంభించాడు. తేజ సజ్జా తో పాటు-, కొంతమంది ప్రధాన పాత్రలు కూడా ఈ షెడ్యూల్ లో పాల్గొనబోతున్నారు. ఆగస్టులో విడుదల డేట్ అనుకోగా ఆ గడువుకు చేరుకోవడానికి సినిమాకు సంబంధించిన పనులు.. షెడ్యూల్ ప్రకారం స్పీడ్ గానే జరుగుతున్నాయి. ఇక రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ప్రతినాయకుడిగా, రితికా నాయక్ కథానాయికగా నటించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 8 వేర్వేరు భాషలలో 2డి మరియు 3డి ఫార్మాట్లలో గ్రాండ్ గా విడుదల అవుతుంది.


# ఎల్లమ్మ కోసం వేణు అష్టకష్టాలు



ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన 'బలగం' సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో చెప్పక్కర్లేదు. చిన్న పెద్ద తేడా లేకుండా పలేటూరు నుంచి బస్సులు కట్టుకొని వచ్చి మరీ ఈ మూవీని చూశారు ప్రేక్షకులు. మొత్తానికి ఇప్పటివరకు కమెడియన్‌గా ఉన్న వేణు.. మొదటి సినిమాతోనే ఒక ప్రత్యేక స్థానం నమ్మకం సంపాదించుకున్నాడు. దీంతో వేణు దర్శకుడిగా బిజీ అవుతాడని, బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తాడని అంతా అనుకున్నారు. కానీ..ఆయన 'ఎల్లమ్మ' అనే సినిమాను చేయాలనే సంకల్పంతో గత ఏడాది కాలంగా అదే స్క్రిప్ట్‌తో హీరోల చుట్టూ తిరుగుతున్నట్లు- తెలుస్తోంది. ముందుగా ఈ కథను నానికి వినిపించాడని, ఆయన ఆసక్తి చూపించినప్పటికి ఫైనల్ వర్షన్ నచ్చక పోవడంతో సున్నితంగా తిరస్కరించారట. దాంతో ఈ కథ తో శర్వానంద్ వద్దకు వేణు వేళ్లారట. ఆయన సైతం తిరస్కరించారని తెలుస్తోంది. హనుమాన్ హీరో తేజ సజ్జా ఆసక్తి చూపించినా, ఇతర కమిట్‌మెంట్స్ వల్ల ఇప్పట్లో చేయలేను అన్నారట. దీంతో ఫైనల్‌గా నితిన్ వద్దకు చేరుకుంది. ఆయన పూర్తి కథ విన్న తర్వాత ఓకే అన్నారు, త్వరలోనే ఒప్పందాలు సైతం పూర్తి అవ్వబోతున్నాయట. ఇందులో భాగంగా తాజాగా వేణు ఈ మూవీకి సంబంధించిన అప్ డేట్ ఇచ్చారు.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 'ఎల్లమ్మ' అంటూ స్క్రిప్ట్ బుక్ పట్టుకుని పిక్ షేర్ చేశాడు వేణు. మొత్తానికి గట్టిగా ప్లాన్ చేశాడు. రెండో సినిమా కూడా భారీ విజయం సాధించేలా ఉంది.


# రొమాంటిక్ థ్రిల్లర్ నేపథ్యంలో రీతూవర్మ దేవిక అండ్ డానీ వెబ్ సీరిస్

యంగ్ హీరోయిన్ మన తెలుగు అమ్మాయి రీతూ వర్మ తన అందం, అభినయంతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. స్కిన్ షో కి దూరంగా కథకు ప్రాధాన్యమున్న పాత్రలే చేస్తూ దూసుకెళ్తున్నారు రీతూ. రీసెంట్‌గా త్రినాథరావు నక్కిన దర్శకత్వంతో సందీప్ కిషన్ హీరోగా తెరకెక్కిన 'మజాకా' మూవీ తో విజయం సాధించింది. ఇక ఇదే హిట్ జోష్‌లో రీతూ ప్రజంట్ 'దేవిక అండ్ డానీ' అనే రొమాంటిక్ అండ్ థ్రిలింగ్ వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఈ మధ్యకాలంలో థ్రిలింగ్ వెబ్ సిరీస్‌ను చూడాటానికి ప్రేక్షకులు బాగా ఆసక్తి చూపిస్తున్నారు. అందుకే రెటింగ్‌లో కూడా థ్రిలింగ్ చిత్రాలు ముందు స్థానంలో ఉంటున్నాయి. ఇందులో భాగంగా రీతు వర్మ నటిస్తున్న ఈ 'దేవిక అండ్ డానీ' అనే థ్రిలింగ్ వెబ్ సిరీస్‌ను జాయ్ ఫిల్మ్ ఈ సిరీస్ నిర్మించగా.. రీతు తో పాటుగా శివ కందుకూరి, సూర్య వశిష్ట, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ ఎంతో ఆకట్టుకోగా తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిప ట్రైలర్ విడుదల చేశారు.ఇందులో రీతు వర్మ టీచర్ రోల్ లో డిఫరెంట్‌గా ఉండబోతున్నట్లు- తెలుస్తోంది. మొదట్లో కామెడీ నడిచి ఒక్కసారిగా వైలెన్స్ మొదలైంది.కానీ ఎక్కడ కూడా స్టోరీ లీక్ అవ్వకుండా ట్రైలర్ ను బాగా కట్ చేశారు. మొత్తానికి రొమాంటిక్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈట్రైలర్ ప్రేక్షకు లను ఆకట్టుకుంటోంది. కాగా ఈ చిత్రం జూన్ 6 నుంచి డిస్నీ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది.



# గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుకు ఊరట..!

గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుతో పాటు తరుణ్ రాజ్ కొండూరు కు బెంగళూరు కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టు ఇద్దరికి షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ.2లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్, ఇద్దరి పూచీకత్తుతో బెయిల్‌ని ఇచ్చింది. అధికారులు పిలిచిన సమయంలో తప్పనిసరిగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించొద్దని.. దర్యాప్తు అధికారులకు సహకరించాలని, కోర్టు నుంచి ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని.. భవిష్యత్‌లో ఇదే తరహాలో నేరాల్లో పాల్గొనొద్దని ఆదేశించింది.ఆదేశాలను ఉల్లంఘిస్తే బెయిల్ రద్దవుతుందని హెచ్చరించింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ 60 రోజుల్లోగా చార్జిషీట్‌ని దాఖలు చేయలేకపోయారు.ఈ క్రమంలో రన్యారావు, తరుణ్ రాజ్ ఇద్దరు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు.. షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. కన్నడ నటి అయిన రన్యారావును మార్చి 3న బంగారం స్మగ్లింగ్ కేసులో డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. విమానాశ్రయంలో ఆమెను అదుపులోకి తీసుకొని.. రూ.12.56 కోట్ల




విలువైన 14.2 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.14.2 కిలోల విదేశీ బంగారు కడ్డీలను తీసుకెళ్తున్నట్లు ఆమె గుర్తించింది. ఇదే కేసులో తరుణ్ రాజ్, సాహిల్ సకారియా జైన్‌లను అరెస్టు చేశారు. ప్రస్తుతం ముగ్గురు బెంగళూరులోని పరప్పన అగ్రహార కేంద్ర జైలులో ఉన్నారు. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 22న కేంద్రం ముగ్గురిపై కొఫిపోసా చట్టాన్ని ప్రయోగించింది. బెయిల్ లేకుండా దాదాపు సంవత్సరం పాటు నిందితులను నిర్బంధించడానికి చట్టం వీలు కల్పిస్తుం ది. రాన్యా తల్లి చట్టం కింద ఆమెను నిర్బంధించడాన్ని సవాల్ చేస్తూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది.

# విడుదల తేదీ ప్రకటించిన 'రానా నాయుడు' సీజన్ 2

టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి వెంకటేశ్ కాంబోలో వచ్చిన నెట్‌ఫ్లిక్స్ వెబ్ సిరీస్ రానా నాయుడు . అమెరికన్ హిట్ సిరీస్ రే డోనోవ్యాన్‌కు అడాప్షన్‌గా తెరకెక్కిన ఈ సిరీస్ తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో విడుదలయ్యి మంచి రికార్డు వ్యూస్ సాధించిన విషయం తెలిసిందే.ఈ సిరీస్‌లో తండ్రీ కొడుకులుగా నాగానాయుడు (వెంకటేశ్), రానా నాయుడు (రానా) మధ్య నడిచే ట్రాక్‌లో కొన్ని అభ్యంతరకర సన్నివేశాలు పక్కన పెడితే.. మిగిలిన ట్రాక్ ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. అయితే ఈ సిరీస్‌కు సీజన్ 2 రాబోతున్నట్లు చిత్రబృందం




ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే రానా నాయుడు సీజన్ 2 టీజర్‌ను కూడా విడుదల చేసింది నెట్‌ఫ్లిక్స్.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861